ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 6 పేజీలు: 10+4 వెల: 6.50

లక్నో జైలులో 63 మంది ఖైదీలకు హెచ్ఐవి

హెచ్-4 వీసాదారులకు ఊరటనిచ్చే బిల్లు

5లో




# హ్యాట్రిక్ ఖాయం!



## ఎన్డీయేకు 400, బిజెపికి 370 సీట్లు పక్కా

వెయ్యేళ్ల అభివృద్ధి ప్రణాళిక మూడో టెర్మ్‌లో అందిస్తాం

ప్రజలు పదికాలాలు గుర్తుంచుకొనే పాలన చూస్తారు

ఆర్థిక శక్తిలో భారత్‌ను మూడో స్థానానికి తెస్తాం: లోక్‌సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారతీయులు వెయ్యేళ్లు గుర్తుంచుకునేవిధంగా మూడో విడత ఎన్డీయే పాలన కొనసాగిస్తామని ప్రధానిమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొన్న ప్రధాని లోక్‌సభలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో 400 సీట్లు ఎన్డీయేకు ఖాయం అని అన్నారు. ఒక్క భారతీయ జనతాపార్టీకే 370కిపైగా స్థానాలు లభిస్తాయని, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగిపోతామని మోడీ అన్నారు. 2014 మధ్యంతర బడ్జెట్‌నాటికి యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశం ప్రపంచంలోనే 11వ ర్యాంకులో ఉందని, ఆర్థికవ్యవస్థపరంగారెండో విడత తాము అధికారంలోకి వచ్చేసరికి ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మార్చామన్నారు. మూడో విడత తమ పాలనలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద >>2

## విపక్షంలోనే కాంగ్రెస్ మరోపదేళ్లు

భారతీయులను అవమానించిన నెహ్రూ, ఇందిర

కుటుంబపాలన దేశానికి ప్రమాదకరం: ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశంలో విపక్షాలు మరికొంత సుదీర్ఘకాలం ప్రతిపక్షంలోనే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నట్లు >>2

# తెలంగాణకే రండి

లోక్‌సభకు పోటీ చేయాలని సోనియా గాంధీని కోరిన ముఖ్యమంత్రి రేవంత్

రెండు గ్యారంటీలు అమలు చేశాం, మరో రెండు చేస్తాం

సిఎం వెంట డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొంగులేటి

రాహుల్, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌తో కూడా సిఎం భేటీ



సోమవారం న్యూఢిల్లీలో సోనియాతో భేటీ అయిన సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి, మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి5:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీకి టిపిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని కోరుతూ ఇప్పటికే పిసిసి తీర్మానించిన విషయాన్ని ఆయన సోనియాగాంధీ దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా రాష్ట్ర ప్రజలు గుర్తిస్తున్నందున రాష్ట్రం నుంచి పోటీ చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. స్పందించిన సోనియాగాంధీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీలోని సోనియాగాంధీ అధికారిక నివాసం 10,జన్‌పథ్‌లో ఆమెను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం కలిశారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ,సమాచార,ప్రసార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోనియాగాంధీకి తెలియజేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచడాన్ని అమలు చేస్తున్నామని వివరించారు.బస్సుల్లో ఇప్పటికే 14 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ఆయన తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలెండర్ అందజేత, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచిత సరఫరా అమలుకు నిర్ణయం తీసుకున్నామని సోనియాగాంధీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలియజేశారు. బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించామని,ఇందుకు సంబంధించిన సన్నాహాలు చేస్తున్నామని సోనియాగాంధీకి సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో >>7



'గడ్డ' కుంగుబాటుకు

## బాధ్యత ఎల్ &టిదే

విజిలెన్స్ నిర్ధారణ

నాసిరకం నిర్మాణాలపై కళ్లుమూసుకున్న సర్కార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుకు ఎల్ అండ్ టి సంస్థ బాధ్యత వహించాలని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రాథమిక విచారణలో అభిప్రాయంకు వచ్చినట్లు తెలిసింది.ఎల్ అండ్‌టి సంస్థ 2019లో నీటిపారుదల శాఖకు నాసిరకం నిర్మాణం >>2



## జార్ఖండ్‌లో గెలిచిన చంపై సోరెన్

జెఎంఎంకు 47 మంది మద్దతు

**రాంచి, ఫిబ్రవరి 5:** జార్ఖండ్ సీఎంగా హేమంత్‌సోరెన్ రాజీనామా అనంతరం ముఖ్యమంత్రిగా ఎంపికయిన చంపైసోరెన్ అసెంబ్లీలో తన మెజార్టీనినిరూపించుకున్నారు. మొత్తం 81 మంది సభ్యులున్న అసెంబ్లీలో చంపై సోరెన్‌కు 47 మంది ఓట్లు లభించాయి. మెజార్టీ మార్కు 41 కాగా చంపైసోరెన్‌కు 47 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా 29 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో విశ్వాసపరీక్షలో సోరెన్ నెగ్గినట్లు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ప్రకటించారు. అనంతరం చంపైసోరెన్‌కు శుభాకాంక్షలు >>2

# కెసిఆర్, హరీష్‌దే కుట్ర



కృష్ణా ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించింది వారే

జగన్‌తో కుమ్మక్కై రాష్ట్రానికి అన్యాయం చేశారు

ఒక్క ఎకరాకు నీరు రాని ప్రాజెక్టుకు రూ.95వేల కోట్లు ఎలా ఖర్చు పెట్టారు?: మీడియాతో మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలు కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు కృష్ణానది ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించి కుట్రలు చేసి కాంగ్రెస్‌పై నిందలు వేస్తూ అసత్యాలను ప్రచారం చేసి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నదని తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం సాయంత్రం తెలంగాణసెక్రటేరియట్‌లోని మీడియా పాయింట్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కన్నా తెలంగాణ ఏర్పడ్డాకే కృష్ణా నీటిలో తెలంగాణకు ఎక్కు వ అన్యాయం జరిగింది.బిఆర్ఎస్ అసమర్థత పరిపాలన వల్లనే కృష్ణా నది నీటిని మహబూబ్‌నగర్, జిల్లాలకు అన్యాయం జరిగిందని కృష్ణాజిల్లా రైతులకు న్యాయం జరిగిందని ఆరోపించారు. 2015లో తెలంగాణకు 299 టిఎంసిలు ఆంధ్రప్రదేశ్ 512టిఎంసిలు కేటాయించడంతో ఘోరమైన అన్యాయం జరిగిందని అన్నారు. ఏప్రాతిపదికన తీసుకున్న వీళ్ళు చేసింది తప్పు అని ఆయన అన్నారు. గత సంవత్సరం బడ్జెట్‌లోనే కెఆర్ఎంబి ప్రాజెక్ట అప్పగిస్తూ నిర్ణయం తీసుకొందని 200 కోట్లరూపాయలు కేటాయించారని ఆధారాలతో ఆయన ఎత్తి చూపారు. 56రోజుల పాలనలో మేం ఎక్కడ కూడా కృష్ణా నదిని కెఆర్ఎంబికి అప్పగించడానికి ఒప్పుకోలేదని ఆయన తెలిపారు. 2020 మే 5న జీవో 203 జారీచేసి ఎనిమిది టిఎంసిలు రాయసీమ ఎత్తిపోతల పథకం ద్వారా తీసుకెళ్ళడానికి జగన్ కసరత్తు చేస్తే దానికి పూర్తిగా సహకరించింది కెసిఆర్. అపెక్స్ మీటింగ్ ఆగస్టులో జరుగగా కెసిఆర్ దానికి వెళ్ళకుండా కమీషన్లు తీసుకొని >>2

## సిఎం రెచ్చగొట్టినా.. రెచ్చిపోం

అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడిపించడం సరికాదు: మాజీ మంత్రి హరీశ్‌రావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి5:** ముఖ్యమంత్రి రేవంత్ నోరుజారినా.. రెచ్చగొట్టినా.. మేం రెచ్చిపోం.. తెలంగాణహక్కుల కోసం పోరాడేందుకు సిద్ధంగాఉన్నాం. మేం అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. మేం ప్రజలపక్షమే అని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్ మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. సిఎం రేవంత్‌రెడ్డి కెసిఆర్‌పై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మంత్రులుగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు జీవో వచ్చిందని రేవంత్ అన్నారని, మేం రాజీనామా చేసి బయటకు వచ్చిన 3 నెలలకు జీవో వచ్చిందని వివరించారు. తెలంగాణకు అన్యాయం చేస్తే పదవులను గడ్డిపోచల్లా వదిలేశామని పేర్కొన్నారు. పోతిరెడ్డి పాడుకోసం వైఎస్ 2005, సెప్టెంబర్ 13న జీవో తెచ్చారు. 2005,డిసెంబర్ 19వ తేదీన వైఎస్ మరోసారి జీవో తెచ్చారు. మేం 2005,జూలై 4న వైఎస్ సర్కార్ నుంచి బయటకు వచ్చాం. మేం పదవుల కోసం పెదవులు మూసుకోలేదు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్, అయన మంత్రులే అని పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు జీవోకు వ్యతిరేకంగా అసెంబ్లీని స్తంభింపజేశాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. రేవంత్ సర్కార్ డ్రామాలు ప్రజలకు తెలిసిపోయాయి. అందుకే కెసిఆర్‌పై బురద జల్లేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వంతో కలిసి వస్తామని, అఖిలపక్షం ఏర్పాటు చేయండి. ఢిల్లీకి వెళ్దామని సూచించారు.

# జారిపోతున్న 'భూదాన్'!

అక్రమాలన్నీ 'ధరణి'లో సక్రమాలు?

వట్టినాగులపల్లిలో 'పెద్దల' భూదాహం

ఒక్క ఎకరా రూ. 100 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** నిషేధిత జాబితాలో అక్రమాలను గత ప్రభుత్వం ధరణిద్వారా సక్రమం చేసుకుందనే విమర్శలు తీవ్రమవుతున్నాయి. పేదలకు అడ్డుగా నిల్చే అధికారుల నిబంధనలు పెద్దలకు అండగా మారిన వైనాన్ని ధరణి లావాదేవీలు, 22ఏ నిషేధిత జాబితాలో చేతులు మారిన భూములు ధృవీకరిస్తున్నాయి. హైదరాబాద్ నడిబొడ్డున గండిపేట మండలం వట్టినాగులపల్లి రెవెన్యూ గ్రామంలో భూదాన్ భూమిగా పేర్కొంటూ రిజిస్ట్రేషన్ల శాఖ గెజిట్ జారీతో నిషేధిత జాబితా(22ఏ)లో నమోదు చేసిన భూములు కొందరు పెద్దల చేతుల్లోకి చేరడం, నిషేధిత జాబితానుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు పూర్తికావడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వంలో కీలక నేతలుగా, ఆర్థికఅండదండలు అందించిన పెద్దలు ఈ భూముల్లో ఉన్నారని భూ హక్కుల వేదిక ఆరోపిస్తోంది. అందుకు సాక్ష్యాలుగా పలు పత్రాలను వెలుగులోకి తెచ్చింది. వట్టినాగులపల్లి సర్వే నెంబర్ 189లో మొత్తం భూమిని భూదాన్ భూమిగా పేర్కొంటూ రిజిస్ట్రేషన్ల శాఖ గెజిట్ ద్వారా నిషేధిత జాబితాలో చేర్చింది. సర్వేనెంబర్ 186, 187, 188, 189లలో 29.27ఎకరాల భూదాన్ భూమి ఉందని రికార్డుల్లో ఉంది. అయితే ఈ ప్రాంతంలో గత ప్రభుత్వం జీవో 111 ఎత్తివేయడంతో భూములకు అమాంతం రెక్కలొచ్చాయి. విలువ ఎకరాకు రూ. 100 కోట్లకు చేరింది. దీంతో విలువైన ఖాళీ భూముల్లో అక్రమాలు చోటుచేసున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 189 సర్వేనెంబర్‌లో మొత్తం 14.28ఎకరాల విస్తీర్ణం వివిధ సబ్ నెంబర్లలో విస్తరించి ఉంది. అయితే ఇదంతా భూదాన్ భూమిగా రికార్డులలో ఉండగా, ఎన్వోసీలు తెచ్చుకున్నారా లేక ధరణిలో రికార్డులు మార్చి రిజిస్ట్రేషన్లు చేశారా అనేది తేలాల్సి ఉందని అంటున్నారు. పలు సందర్భాల్లో నిషేధిత భూములపై రెవెన్యూశాఖ మార్పులు చేర్పులకు >>2



2లో

పరీక్షల్లో అవకతవకలకు పాల్పడితే

## జరిమానా రూ.కోటి

లోక్‌సభలో బిల్లు



# జేబు చేరని ఫీజులు!

పెండింగ్‌లో రూ.7,200 కోట్ల రీయింబర్స్‌మెంట్

నాలుగేళ్లుగా విడుదల కాని నిధులు

సంక్షేమ విద్యార్థులపై కళాశాలలో ఒత్తిడులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణలో సంక్షేమ విద్యార్థులకు ఫీ రీయింబర్స్‌మెంట్ పెద్ద సమస్యగా తయారైంది. తెలంగాణలో సంక్షేమ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయి. గత నాలుగేళ్లుగా ఫీ రియంబర్స్‌మెంట్‌కు సంబంధించి నిధులు విడుదల చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి మైనార్టీ విద్యార్థుల చదువులు ముందుకు సాగడం లేదు. బకాయిలు లేకుండా పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లించేందుకు అవసరమైన నిధులను వార్షిక అంచనా బడ్జెట్‌లో కేటాయించకపోవడంతో ప్రతీ ఏటా విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. బడ్జెట్లలో కోత పెడుతుండడంతో ఏటా ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెరిగిపోతున్నాయి. దీంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిళ్ల తెస్తున్నాయి. సంక్షేమ విద్యార్థులకు సంబంధించి గత రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిమిత్తం 2019-20 నుండి ఇప్పటి వరకూ దాదాపు 7,200 కోట్ల రూపాయల మేర బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు సంక్షేమ శాఖలకు చెందిన అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల్లో ప్రత్యేక అభివృద్ధి నిధులు అందుబాటులో ఉండడంతో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు పెద్దగా ఇబ్బంది ఉండడం లేదు. అయినా ఈ శాఖల్లో కూడా కోట్లాది రూపాయల మేర బకాయిలు ఉంటున్నాయి. కానీ వెనుకబడిన తరగతులు, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మాత్రం మరిన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15 లక్షల మంది విద్యార్థులకు ఈ బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో వాటి వసూలు కోసం సంబంధిత కళశాల యజామాన్యలు వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా పెండింగ్ పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదేవిధంగా ఫీజు చెల్లించకపోతే >>2



పార్లమెంటు వద్ద సోమవారం వివిధ మతాధిపతులతో ప్రధాని మోడీ

## నేడు తెలంగాణ భవన్‌కు కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి5:** బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా కెసిఆర్ తెలంగాణ భవన్‌కు రానున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి జిల్లాల నేతలతో బిఆర్ఎస్ అధినేత సమావేశం అవ్వనున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్,ఖమ్మం,నల్లగొండ,హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. కృష్ణా బేసిన్‌లో ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను కెఆర్ఎంబీకి అప్పగించడంపై భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాల తర్వాత నల్లగొండ జిల్లాలో బిఆర్ఎస్ అధ్వర్యంలో భారీ బహిరంగ సభకు సంబంధించి మంగళవారం నాటి సమావేశంలో గులాబీ నేతలు చర్చించనున్నారు.

# హ్యాట్రిక్ ఖాయం!

>> ఆర్థికవ్యవస్థగా అభివృద్ధిచేస్తామని ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని పేర్కొన్నారు. దేశప్రజల తలసరి ఆదాయం కూడాపెరిగిందని, జిడిపి వృద్ధికి అనుగుణంగానే మా కార్యాచరణ అమలుచేసామని ప్రధాని పేర్కొన్నారు. మూడో విడత మాదే సర్కార్ అని, హ్యాట్రిక్‌ప్రభుత్వం ఖాయమని మోడీ ఘంటాపథంగా చెప్పారు. మూడో విడతలో వికసిత్‌భారత్ లక్ష్యాలకోసమే పనిచేస్తామని ఆయన అన్నారు. మూడో విడత పాలనలో పెద్దపెద్దనిర్ణయాలుప్రకటిస్తామని, సంచలన నిర్ణయాలు ఉంటాయన్నారు. వెయ్యేళ్ల అభివృద్ధికి అనువైన పునాదులు వేస్తామని, దేశప్రజలు మా పాలనను వెయ్యేళ్లపాటు గుర్తుంచుకునేలా ఉంటుందనిప్రధానిమోడీ అన్నారు. బ్రిటిష్‌కాలం నాటి బూజుపట్టిన చట్టాలను రద్దుచేసామని, పన్నుల్లో పారదర్శకతను పెంచామని, చంద్రాయన్-3తో విజయం సాధించామని, ఒలింపిక్స్ లో భారత్ సత్తా చాటిచెప్పామన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు మొదటిప్రాధాన్యత ఇచ్చామని, మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టంగా మార్చామని బడ్జెట్‌లో రైతులకు ఎక్కువ నిధులిచ్చామన్నారు. 11కోట్లమంది రైతులకు పిఎంకిసాన్‌నిధి అమలుచేసామని, 80 కోట్లమందికి ఉచితంగా రేషన్ ఇచ్చామన్నారు. భగవాన్ రాముడు తమ హయాంలోనే తన సొంత ఇంటికి వచ్చాడని, అన్నిప్రాంతాలను సమానంగాచూసి అభివృద్ధిచేసామనిప్రధాని ఏకరువుపెట్టారు. ఖాదీనిచేనేతను కాంగ్రెస్ దూరంచేస్తే మేం చేరువచేసామని గుర్తుచేసారు. కేసులపై తీర్పులు కోర్టులు ఇస్తాయని, దర్యాప్తు సంస్థలపై విపక్షాలు ఆరోపణలు అర్థరహితమని పేర్కొన్నారు. ఈడీ దాడులతో విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, అవినీతి నేతలకు విపక్షాలు మద్దతిస్తున్నాయని, కాంగ్రెస్ హాంలో దర్యాప్తుసంస్థలను రాజకీయావసరాలకోసం వాడుకున్నారని, యుపిఎ హయాంలో ఈడీ కేవలం ఐదు వేల కోట్లు స్వాధీనంచేసుకుంటే తమ హయాంలో లక్షకోట్ల అవినీతిసొమ్మును వెలికి తీసామన్నారు. విచారణ జరపడం దర్యాప్తుసంస్థల పని అని దర్యాప్తు ఏజెన్సీలు తమపని తాము చేసుకుంటూ పోతున్నాయని, అవి స్వతంత్రంగా ఉంటాయని,అవినీతిని అంతంచేసేంతవరకూ విశ్రమించేదిలేదని ప్రధాని ప్రకటించారు. పార్లమెంటు ఔన్నత్యానికిప్రతీకగానే రాజదండాన్ని జోడించామని గుర్తుచేసారు.

# విపక్షంలోనే కాంగ్రెస్ మరోపదేళ్లు

>> ప్రధానిమోడీ ఛలోక్తులు వేసారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నట్లు ఎద్దేవాచేసారు. రాష్ట్రపతిప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేతీర్మానంపై చర్చల సందర్భంగా మోడీ లోక్‌సభలో మాట్లాడారు. దేశప్రగతి ప్రస్థానాన్ని రాష్ట్రపతి వివరిస్తే దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుపడుతున్నాయన్నారు.ఎన్నికల తర్వాత వారంతా ప్రేక్షకుల సీట్లకే పరిమితం అవుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి కోసమే వారు తీవ్రంగాకష్టపడుతున్నారని చురకలువేసారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధానిమోడీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు,యువత పేదలు రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని, మైనార్టీలపేరిట ఎంతకాలం రాజకీయాలుచేస్తారని ఎన్నికలను ఎలా ఎదుర్కొనాలో తెలియని స్థితిలో విపక్షాలున్నాయని, వారి తీరుపై దేశప్రజలు నిరాశతో ఉన్నారన్నారు. ఒక మంచి ప్రతిపక్షంగా కొనసాగడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని, వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతున్నదని మోడీ ఛలోక్తులు విసిరారు. దానికి మల్లి ఖార్జున్‌ఖర్గే, ఆజాద్‌లు బాధితులయ్యారని అన్నారు. కాంగ్రెస్ దుకాణం మూసివేస్తున్నామని, త్వరలోనే ఆ దుకాణానికి తాళాలు వేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబానికి మించి ఆలోచించలేకపోయిందని అందువల్లనే ప్రతిపక్ష బాధ్యతలు కూడా నెరవేర్చలేకపోయిందని మోడీ దుయ్యబట్టారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు, హోంమంత్రి అమిత్‌షాకు సొంత పార్టీలేమీ లేవని అన్నారు. మేంచేసిన అభివృద్ధిచేయాలంటే కాంగ్రెస్‌కు మరో వందేళ్లకాలం పడుతుందని, ఎవరేమనుకున్నా హ్యాట్రిక్ ఖాయమని, అబ్‌కీ బార్ మోడీకి సర్కార్ అని పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థలను రాజకీ యాలకు వాడుకున్నది కాంగ్రెస్‌ప్రభుత్వమేనని మోడీ ధ్వజమెత్తారు. లోక్‌సభ సాక్షిగా కాంగ్రెస్ పార్టీని, రాహుల్‌గాంధీని టార్గెట్‌చేసి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇపుడు బిజెపితో ఎన్నికల్లో పోటీచేయాలంటేప్రతిపక్షాలకు వణుకుపుడుతోందన్నారు. కొందరు సీట్లు మార్చుకుంటున్నారని, మరికొందరు రాజ్యసభకు రావాలని కోరుకుంటున్నట్లు మోడీ అన్నారు. పదేళ్ల విపక్షంలో కొనసాగినా కాంగ్రెస్ తీరు మారలేదని, తోటి విపక్షాలను కూడా కాంగ్రెస్ పార్టీ ఎదగనీయడంలేదన్నారు. కాంగ్రెస్‌ఒకే ప్రొడక్టును మాటిమాటికీ ప్రారంభిస్తోందని, వారసత్వ రాజకీయాలతో దేశానికి చాలా నష్టం అని అన్ని నిర్ణయాలు ఒకే కుటుంబం తీసుకోవడమే కుటుంబ పాలన అని అన్నారు. నేతల పిల్లలురాజకీయాల్లోకి రావడం తప్పుకాదని, కానీ వాళ్లే పార్టీని చేతుల్లోకి తీసుకోవడం మంచిది కాదని, ఎవరనుకున్నా హ్యాట్రిక్ మాదేనని అన్నారు. దేశాన్ని విభజించడమే విపక్షాలపని అని ఇలా ఇంకెంతకాలంచేస్తారని ప్రశ్నించారు. మేం అభివృద్ధి నినాదంచేస్తే కాంగ్రెస్ రద్దుల నినాదం తెస్తోందన్నారు. మేం ఎలాంటి అభివృద్ధిచేసినా క్యాన్సిల్ అని అంటున్నారని ఇంకా ఎంతకాలం ఈ విద్వేషం ఇలా దాచుకుంటారనిప్రశ్నించారు. కుటుంబపాలన దేశానికి ఎంతో నష్టమని, ఆపాలనతో కాంగ్రెస్ నేతలు కూడా నష్టపోయారని ఆపార్టీలోని యువనాయకులను కూడా దెబ్బతీస్తున్నారని కాంగ్రెస్ నేతలు కొత్త దుకాణాలు తెరుస్తున్నారని, నేతలు పార్టీని వీడుతున్నా కాంగ్రెస్ పార్టీ తీరుమారలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ దేశప్రజలను అవమానించిందని, దేశ సామర్థ్యం మీద కాంగ్రెస్‌కు నమ్మకంలేదని ఆపార్టీనినడిపించే కుటుంబం భారతీయుల్ని చిన్నచూపు చూసిందన్నారు. నెహ్రూ ఇందిరలు దేశప్రజలను అవమానించారని, భారతీయులు కష్టపడరని ఎర్రకోట సాక్షిగా నెహ్రూ అన్నారని, భారతీయులకు ఆత్మన్యూనతా భావం ఎక్కువని ఇందిరాగాంధీ స్వయంగాప్రకటించి అవమానించారన్నారు. యూరప్‌చైనాలతోపోలిస్తే భారతీయులు అంత కష్టపడరని నెహ్రూ అన్నారు. అమెరికా,జపాన్, చైనా పౌరులతోపోలిస్తే భారతీయుల నైపుణ్యం తక్కువని నెహ్రూ అన్నారనిగుర్తుచేసారు. 2014 ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌నున ప్రస్తావించినమోడీ పదేళ్లకింద భారత్ ప్రపంచంలోనే 11వ స్థానంలో ఉందని, ఇపుడు ఐదోస్థానంలో ఉందన్నారు. ఖాదీని, చేనేతను కాంగ్రెస్ పార్టీప్రజలకు దూరంచేసిందని, ఓబిసినేతలు లేరని కాంగ్రెస్ చెపుతోందని, కాంగ్రెస్ ఓబీసీలకు తీరని అన్యాయంచేసిందన్నారు. కర్పూరీఠాకూర్‌లాంటి వెనకబడిన వర్గాల వారికి మేం భారత రత్న ఇచ్చామని, కానీ కర్పూరీని కాంగ్రెస్ అవమానించిందని, ఆయన్ని గద్దెదించడానికి కుట్రలుచేసిందని,మాకు ఓట్లుముఖ్యంకాదని, ప్రజల హృదయాల్లో చోటు దక్కించుకోవడం ముఖ్యమని మోడీ పేర్కొన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:05/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 269965
2nd Prize Rs.7000/- 32489
3rd Prize Rs.3500/-
05685 23776 23946 29295 47250
53630 55309 58888 67954 77971
4th Prize Rs.200/-
0280 0748 0979 1238 2251 2266 2618
5427 7503 9159
5th Prize Rs.100/-
1938 3008 3551 3950 4178 4334 6772
9215 9426 9567
6th Prize Rs.50/-
0025 1992 3304 4759 6670 7658 8720
0050 2056 3317 5213 6711 7679 8887
0398 2064 3494 5342 6776 7781 8960
0476 2278 3719 5421 6919 7990 9066
0492 2358 3824 5514 6987 8056 9083
0746 2508 3917 5530 7011 8063 9800
0767 2530 3996 5631 7044 8076 9808
0847 2603 4041 5689 7099 8197 9809
1013 2749 4186 5870 7107 8226 9911
1358 2793 4223 5897 7137 8230 9982
1409 2820 4470 5971 7176 8273
1576 2998 4474 6042 7293 8381
1629 3057 4504 6275 7370 8629
1745 3118 4580 6316 7494 8644
1965 3252 4668 6377 7509 8681

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 494866
2nd Prize Rs.7000/- 34998
3rd Prize Rs.3500/-
02843 21619 35287 42950 44793
46811 62352 63420 84238 94990
4th Prize Rs.200/-
0097 1115 2005 2610 4250 5509 6162
6332 9495 9502
5th Prize Rs.100/-
1976 2340 3495 3530 3734 6703 6715
6899 7946 9759
6th Prize Rs.50/-
0092 0795 2382 3822 5531 7694 9006
0115 1102 2434 3979 6112 7703 9103
0207 1161 2597 4131 6211 7756 9109
0241 1250 2659 4276 6328 7839 9435
0257 1410 2723 4606 6387 7852 9483
0319 1535 2788 4664 6680 7930 9492
0478 1616 2808 4715 6733 7981 9586
0537 1690 2834 4802 6771 8152 9770
0570 1811 2861 4810 6836 8162 9854
0603 1992 2981 4835 6902 8381 9884
0626 2097 2982 5075 7022 8541
0694 2115 3031 5278 7220 8776
0745 2159 3075 5317 7264 8804
0775 2162 3207 5455 7334 8837
0783 2305 3761 5519 7550 8899

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:05/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 788502
2nd Prize Rs.7000/- 40662
3rd Prize Rs.3500/-
05556 11304 14440 29585 36796
41101 54546 71892 95047 96307
4th Prize Rs.200/-
0148 0681 1116 1863 3996 4642 7659
7667 8613 9043
5th Prize Rs.100/-
0146 1825 2620 3438 3748 4224 4412
5302 7528 9563
6th Prize Rs.50/-
0014 1644 3486 4933 6318 7697 9170
0297 1691 3559 5002 6691 7711 9295
0485 1724 3580 5098 6739 7726 9326
0530 1850 3823 5240 6740 7826 9376
0558 1853 3879 5388 6936 7853 9438
0614 1865 3965 5392 6947 7993 9459
0669 1876 4286 5393 7103 8125 9612
0783 1939 4352 5503 7108 8417 9646
0956 2427 4381 5602 7148 8486 9737
1206 2505 4602 5626 7382 8605 9986
1362 2643 4655 5746 7407 8609
1393 2689 4709 5844 7408 8684
1433 2789 4818 6077 7427 8710
1436 3286 4890 6112 7437 8743
1584 3332 4911 6204 7550 9158

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 821498
2nd Prize Rs.7000/- 00195
3rd Prize Rs.3500/-
03795 17198 32005 35317 46517
47525 59457 61247 68600 92935
4th Prize Rs.200/-
0124 0877 1142 1731 3291 7908 8365
8632 9203 9772
5th Prize Rs.100/-
0180 0224 0470 0740 2038 4118 5903
6171 7556 9274
6th Prize Rs.50/-
0159 1846 2754 3932 5293 7363 9295
0292 1984 2793 3966 5345 7415 9435
0319 1990 2863 3997 5446 7431 9458
0401 2033 3068 4009 5859 7712 9514
0508 2039 3132 4035 5902 7767 9548
0576 2080 3287 4252 6272 7782 9627
1101 2120 3347 4363 6501 7876 9639
1204 2167 3373 4658 6520 8093 9685
1333 2172 3415 4672 6673 8098 9872
1401 2212 3443 4743 6777 8172 9981
1451 2217 3685 4795 6791 8631
1458 2458 3691 4882 6830 8684
1576 2502 3760 4908 6887 8834
1622 2590 3853 5058 7166 8870
1742 2596 3914 5275 7202 8958

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:05/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 546384
2nd Prize Rs.7000/- 07941
3rd Prize Rs.3500/-
27988 35838 36493 43807 54432
55940 56404 63056 76061 94232
4th Prize Rs.200/-
0522 0920 3407 3438 7303 7983 8616
8673 9224 9385
5th Prize Rs.100/-
0588 3040 4336 5970 8203 8219 8394
8606 9655 9823
6th Prize Rs.50/-
0105 2325 3296 4470 6185 7613 9059
0289 2411 3367 4578 6189 7746 9272
0812 2438 3427 4679 6251 7930 9344
0845 2445 3479 4746 6298 8085 9520
0850 2586 3571 4823 6321 8187 9583
1101 2646 3580 4909 6354 8414 9643
1111 2659 3722 5104 6482 8439 9690
1501 2678 3943 5124 6526 8458 9711
1607 2804 3959 5532 6557 8550 9835
1703 2851 3962 5559 6765 8689 9965
1708 2897 4016 5584 6849 8690
1780 2937 4030 5678 6949 8717
1831 3050 4240 5743 7084 8831
2237 3095 4376 5893 7555 8857
2308 3213 4415 5948 7587 8860

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 139647
2nd Prize Rs.7000/- 97813
3rd Prize Rs.3500/-
06334 14468 34180 64991 69631
85530 95105 96247 96329 98183
4th Prize Rs.200/-
0280 0579 0846 1736 3532 4149 4476
5053 6432 9956
5th Prize Rs.100/-
0420 1902 2840 3132 5045 5731 7525
7691 8106 8665
6th Prize Rs.50/-
0073 1217 2945 4444 5492 7560 9032
0189 1281 2982 4493 5621 7573 9079
0271 1523 3072 4512 5920 7586 9353
0381 1588 3108 4663 6017 7692 9387
0394 1606 3203 4698 6218 7715 9406
0507 1921 3270 4870 6273 7809 9423
0549 1930 3282 4973 6649 7903 9498
0624 2455 3351 5067 6775 8136 9603
0710 2494 3375 5147 6790 8370 9638
0788 2660 3418 5255 7017 8429 9883
0852 2682 3515 5298 7037 8430
0892 2835 3729 5363 7049 8591
0912 2884 3764 5465 7197 8645
0962 2888 4201 5479 7241 8743
1027 2939 4320 5480 7409 8850

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:05/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 321622
2nd Prize Rs.7000/- 88719
3rd Prize Rs.3500/-
03783 27858 39942 41797 51499
53418 58982 69900 81704 89305
4th Prize Rs.200/-
2207 2208 5031 5871 5943 6384 6912
8896 9114 9996
5th Prize Rs.100/-
0531 1977 2120 5062 5930 7238 8012
8418 8522 9745
6th Prize Rs.50/-
0158 1650 2847 4713 5950 7559 8709
0168 1688 2995 4754 5973 7580 8767
0213 2121 3181 4818 6143 7583 8880
0408 2150 3193 4966 6155 7610 9205
0467 2220 3377 5029 6228 7840 9259
0593 2236 3389 5109 6277 7866 9537
0645 2272 3434 5187 6412 7982 9604
0843 2302 3523 5208 6478 8094 9650
0982 2319 3546 5314 6542 8131 9711
1161 2396 3685 5417 6551 8353 9980
1167 2555 3838 5522 6609 8365
1251 2559 3948 5645 6895 8370
1306 2614 4473 5703 6907 8486
1312 2744 4530 5739 7004 8550
1551 2775 4613 5851 7243 8552

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 952573
2nd Prize Rs.7000/- 05595
3rd Prize Rs.3500/-
06489 20142 21801 25147 48658
50408 50590 52597 55300 58073
4th Prize Rs.200/-
1892 2320 2427 5061 6585 6727 7404
7883 8559 8994
5th Prize Rs.100/-
0703 1713 2242 2471 4612 5313 7769
8305 8337 8401
6th Prize Rs.50/-
0026 1353 2889 4356 5815 6836 8633
0099 1369 2905 4417 5874 7230 8813
0109 1375 3204 4537 5918 7349 8874
0132 1633 3362 4608 5952 7496 8948
0138 1648 3390 4804 6034 7598 8975
0426 1752 3401 4956 6041 7686 9018
0491 1842 3781 4988 6074 7823 9087
0536 2310 3787 5103 6246 8106 9241
0540 2430 3930 5175 6281 8253 9758
0871 2441 3987 5228 6312 8365 9935
0922 2781 3991 5399 6338 8379
1010 2813 4032 5405 6359 8480
1075 2860 4205 5477 6538 8482
1096 2866 4219 5512 6541 8490
1110 2871 4347 5762 6610 8537

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:05/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 645912
2nd Prize Rs.7000/- 32885
3rd Prize Rs.3500/-
10512 13916 27486 29827 30000
31637 37362 39702 59589 96294
4th Prize Rs.200/-
1147 1850 2074 5329 5742 6400 7116
7260 8957 9359
5th Prize Rs.100/-
1319 1393 2349 3226 5356 6031 6828
6942 9477 9986
6th Prize Rs.50/-
0152 2455 3748 4791 6495 7806 9022
0168 2600 3850 4911 6502 7903 9041
0333 2631 3879 4997 6550 8107 9094
0462 2782 3945 5062 6638 8151 9109
0568 2846 3991 5134 6639 8279 9204
0888 2850 4172 5212 6840 8300 9372
0894 2879 4226 5382 6914 8370 9437
1191 2912 4239 5397 6985 8371 9463
1284 3013 4540 5456 7014 8546 9828
1353 3066 4545 5636 7259 8629 9949
1355 3166 4546 5724 7511 8653
1629 3208 4592 5869 7536 8669
1789 3314 4611 6039 7540 8698
1952 3321 4631 6233 7609 8713
2176 3450 4659 6414 7679 8735

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 764307
2nd Prize Rs.7000/- 53468
3rd Prize Rs.3500/-
12866 15650 25911 28375 33778
62468 74864 81643 98407 99464
4th Prize Rs.200/-
0978 2520 3665 4557 5267 7110 7157
7808 9481 9668
5th Prize Rs.100/-
0175 2298 3066 5673 7422 7995 8321
8499 8946 9103
6th Prize Rs.50/-
0057 1206 2647 4763 7119 8308 9214
0214 1250 2696 4855 7137 8332 9298
0421 1382 2732 4943 7148 8346 9372
0470 1408 2815 5247 7220 8450 9386
0770 1588 2817 5265 7321 8474 9465
0868 1618 2845 5340 7349 8495 9587
0898 1819 2937 5386 7364 8522 9629
0961 1881 3340 5805 7493 8606 9654
1002 2230 3989 6111 7565 8609 9671
1041 2302 4116 6272 7574 8616 9799
1042 2307 4227 6369 7741 8618
1063 2318 4283 6623 7806 9076
1132 2545 4369 6904 7903 9138
1176 2597 4635 7002 8115 9169
1195 2643 4676 7097 8157 9211

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:05/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 831544
2nd Prize Rs.7000/- 53851
3rd Prize Rs.3500/-
18234 29434 29848 42177 42690
53399 64608 75292 86758 97501
4th Prize Rs.200/-
4628 4696 6240 6765 7980 8024 8421
9185 9463 9766
5th Prize Rs.100/-
0839 1385 3324 4654 4760 6371 6882
7184 8561 9368
6th Prize Rs.50/-
0007 1591 3097 4348 5754 7118 8941
0045 1602 3099 4693 5822 7164 8968
0117 1629 3168 4877 5948 7246 9048
0362 1689 3415 4915 5991 7304 9079
0429 1732 3572 4989 6006 7627 9272
0448 1963 3662 5027 6187 7962 9420
0479 2155 3802 5121 6191 8017 9717
0641 2360 3983 5203 6276 8156 9775
0829 2456 4006 5286 6306 8266 9931
1034 2539 4062 5340 6404 8495 9977
1311 2614 4090 5364 6573 8636
1369 2777 4221 5423 6582 8671
1463 2920 4222 5532 6645 8779
1487 2969 4260 5724 6785 8782
1558 2978 4331 5749 6993 8938

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 863973
2nd Prize Rs.7000/- 96852
3rd Prize Rs.3500/-
17168 17814 28182 39773 41869
52414 52885 63387 74128 85546
4th Prize Rs.200/-
0531 1431 3722 4060 4124 4835 6005
6081 6785 9222
5th Prize Rs.100/-
1939 2552 4064 5900 6901 7970 8075
9341 9401 9860
6th Prize Rs.50/-
0186 1638 2467 3718 5385 7805 9053
0284 1673 2539 3753 5513 7926 9291
0301 1713 2630 3935 5859 8046 9316
0367 1727 2685 3974 5957 8131 9340
0399 1766 2736 4176 5979 8209 9344
0458 1788 2874 4218 6353 8329 9345
0546 1815 3023 4254 6361 8379 9348
0739 1961 3163 4313 6496 8519 9519
1059 2200 3171 4487 6540 8543 9645
1131 2214 3184 4752 6887 8565 9722
1161 2227 3296 4767 7188 8593
1242 2310 3467 4976 7459 8594
1326 2326 3499 5049 7509 8671
1531 2357 3695 5223 7788 8732
1629 2391 3696 5246 7800 8948

# జార్ఖండ్‌లో గెలిచిన చంపై సోరెన్

>> తెలిపారు. విశ్వాసపరీక్షముగిసిన తర్వాత అసెంబ్లీ మంగళవారానికి వాయిదాపడింది. 81 స్థానాలున్న అసెంబ్లీలో జార్ఖండ్‌ముక్తిమోర్చాకు 29 మంది ఎమ్మెల్యేలున్నారు. కాంగ్రెస్ సీపీఎంతో కలిసి జెఎంఎం ప్రభుత్వం ఏర్పాటుచేసింది. జెఎంఎం మిత్రపక్షాలైన కాంగ్రెస్‌కు 17 స్థానాలు, సీపీఎంకు ఒక ఎ మ్మెల్యే ఉన్నారు. విపక్షబిజెపికి 26 మంది ఎమ్మెల్యేలతోపాటు ఆపార్టీ మిత్రపక్షాలకు ముగ్గురు ఎమ్మెల్యేలున్నారు. విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో మాజీ సీఎం ఈడీ అధికారుల బందోబస్తుమధ్య ఓటింగ్‌కు వచ్చారు. కోర్టు అనుమతితోపటిష్టమైన భద్రత మధ్య సెరెన్‌ను పోలీసులు అసెంబ్లీకి తీసుకొచ్చారు. జనవరి 31వ తేదీ ఈడీ అధికారులు సోరెన్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. దాంతో హేమంత్ సీఎం పదవికి రాజీనామాచేసారు. అనంతరం చంపైసోరెన్ సీఎంగానప్రమాణంచేసి తన బలం నిరూపించుకున్నారు. జెఎంఎం వ్యవస్థాపకుడు శిబుసోరెన్‌కు దీర్ఘకాలిక విధేయుడయిన చంపైసోరెన్‌కు ముఖ్యమంత్రి అవకాశం వచ్చింది. విశ్వాసపరీక్ష తర్వాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ తన ప్రభుత్వాన్ని హేమంత్‌సోరెన్ పార్ట్2గేఅ నడిపిస్తానని చెప్పారు.

జార్ఖండ్ కేబినెట్‌ను మరో రెండుమూడురోజుల్లోవిస్తరించనున్నట్లు రాష్ట్రముఖ్యమంత్రి ప్రకటించారు. అసెంబ్లీలో బలపరీక్ష నెగ్గిన తర్వాత మీడియాతోమాట్లాడుతూ రెండుమూడురోజుల్లోనే కేబినెట్ విస్తరణ ఉంటుందన్నారు. మాజీ సీఎం హేమంత్‌సోరెన్ తయారుచేసిన సంక్షేమపథకాల బ్లూప్రింట్ వేగంగా పనిచేస్తోందని అన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందనిచెప్పారు. కొందరు జెఎంఎం ఎమ్మెల్యేలు పార్టీని వీడనున్నట్లు బిజెపి నేతలు చెపుతున్నారన్న ప్రశ్నలపై మాట్లాడుతూ అది వారికి అలవాటని అన్నారు. మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో వారు ఆవిధంగానే ప్రభుత్వాలను కూల్చారని చంపై ఎద్దేవాచేసారు. అలాంటిసంస్కృతి సంప్రదాయాలకు తాము చాలాదూరమని చెప్పారు. జెంఎంఎంనుంచి ఏ ఒక్క ఎమ్మెల్యేనయ బయటికిపోరని స్పష్టంచేసారు.

# జేబు చేరని ఫీజులు!

>> పరీక్షలకు హాజరు కానీయమని, సర్టిఫికెట్లు ఇవ్వబోమని బెదిరింపు దోరణులకు పలు కళాశాల యాజమాన్యాలు పాల్పడుతుండడంతో విద్యార్థులు చదువులపై దృష్టి కేంద్రీకరించ లేకపోతున్నారు. మరోపక్క చదువులు పూర్తి అయి ఏళ్లతరబడి అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము విడుదల కాకపోవడంతో, వారికి కళాశాల యాజమాన్యాలు వార్షిక పరీక్షలకు కూర్చోనీయమని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. అంతేకాకుండా ఇప్పటికే చదువులు పూర్తి చేసుకున్న వారి ఫీ బకాయిలు ఉన్నాయనే నెంపంతో వారికి సర్టిఫికెట్లు ఇవ్వక, పై చదువులకు వెళ్లలేక పలువురు సంక్షేమ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు గిన్నెలు, చెంబులు తాకట్టు పెట్టి బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఫీజులు కడుతున్నారు. ఈ విధంగా తెచ్చిన అప్పులకు వడ్డీ పెరుగుతుండడంతో అది మరింత భారంగా తయారైంది. మరోపక్క విద్యార్థుల ఖాతాల్లోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము జమ చేయాలని కేంద్రం షరతు విధించింది. అయితే రాష్ట్రం నుండి నిధులు విడుదల కాకపోవడంతో కేంద్రం నుండి రావాల్సిన సుమారు 500 కోట్ల రూపాయల రూపాయలు సైతం విడుదల కాలేదని సంక్షేమ శాఖల అధికారులు పేర్కొంటున్నారు

## 'గడ్డ' కుంగుబాటుకు బాధ్యత ఎల్ &టిదే

>>అప్పగించిందనే నిర్ణయానికి విజిలెన్స్ అధికారుల వచ్చారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజి పై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రిమోట్‌సెన్సింగ్ విధానంతో విచారణ జరిపి కాంట్రాక్టు పొందిన ఎల్‌అండ్ టి సంస్థ, ఇరిగేషన్ శాఖ అధికారులు బాధ్యతారాహిత్యం కారణంగానే లోపభూయిష్టమైన నిర్మాణంజరిగిందని పేర్కొంది. దెబ్బతిన్న నిర్మాణలా ప్రాంతాల నుంచి కోర్ కటింగ్ నమూనాలను సేకరించి ల్యాబ్‌లలో వాటి నాణ్యతను పరీక్షచేసింది. వివిధ ప్రాంతాలో 9నుంచి 15 అంగులాలో పొడువులో నమూలనాలు సేకరించారు.వాటిని సేకరించిన తరువాత వాటిని ల్యాబ్‌కు పంపేపుడు కూడా ఎల్ అండ్ టి నుంచి వాటిపై సంతాకాలు కూడా విజిలెన్స్ అధికారుల సెకరించారు. విజిలెన్స్‌అధికారులు మెయింటెన్స్‌బుక్ రికార్డులు కావాలని ఎన్నిసార్లు ఇరిగేషన్ అధికారులను అడిగినా ఇవ్వలేదని వారు తెలిపారు. ఎల్ అండ్ టి వద్ద కానీ ఇరిగేషన్ అధికారుల వద్ద ఎలాంటి మేంటనెన్స్ రికార్డులుకానీ, ఉమ్మడి తనిఖీలు చేసిన రికార్డులు కానీలేవని విజిలెన్స్‌అధికారులు గుర్తించారు. రూల్ బుక్ ఉల్లంఘన జరగడంతో ఇక నాగార్జున సాగర్ శ్రీశైలం కాంట్రాక్టు ఒప్పొందాలతో మేడగడ్డ ఒప్పొందాలను తనిఖీ చేస్తున్నారు. నిర్మాణం కాలంలో ప్రతి రూల్‌బుక్ ఉల్లంఘన చేశారు. బ్యారేజి కోసం ప్రతిసంవత్సరం ఆల్ట్రాసౌండన సబ్‌స్ట్రా ప్రీమాన్‌సూన్ పరీక్షలు చేయలేదు. మేడిగడ్డ ప్రాజెక్టులోని అన్ని లోపాలకు ఎల్ అండ్ టి సంస్థకారణం అని ప్రైమాఫీసీలో విజిలెన్స్ పేర్కొంది..

# కెసిఆర్, హరీష్‌దే కుట్ర

>> టెండర్ ప్రక్రియ సజావుగా సాగేందుకు బాటలు వేశాడని ఆరోపించారు. రోజుకు 8టిఎంసిలు గ్రావిటీద్వారా పొందే వీలు వున్న ఎస్‌ఎల్‌బిసి టన్నెలన పూర్తి చేయకుండా అది రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు వదిలిపెట్టి కెసిఆర్ 95వేల కోట్లు పెట్టి రోజుకు రెండు టిఎంసిల నీటిని ఎత్తిపోస్తా అని ప్రజల ధనం దుర్వినియోగం చేశారు. మేడిగడ్డతో పాటు మరో రెండు బ్యారేజిలు శిథిలాస్థ చేరాయని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డికి 27500కోట్లు ఖర్చుచేసినా ఒక్క ఎకరం కూడా సాగు కిందికి రాలేదు. కల్వకుర్తి, బీమసాగర్,కోయల్‌సాగర్ వంటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు.బిఆర్ఎస్ నాయకులు బ్లాక్‌మెయిలర్లు అని కేవలం చిదంబరం ప్రకటనతోనే తెలంగాణ సాకరమైందని ఆయన అన్నారు.

# జారిపోతున్న 'భూదాన్'!

>> ప్రయత్నించింది. ఒకే సర్వే నెంబర్‌లో కొంత నిషేధిత, మరికొంత ప్రైవేటు పట్టా భూములు ఉండటంతో సవరణకు పలు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో 22ఏను పలుమార్లు ప్రభుత్వం సవరిసూనత వచ్చింది. ఎప్పటికప్పుడు రికార్డుల్లో మార్పులు చేర్పులు చేశారు.

ఇందులో 22ఏ, 1(ఏ) కింద పేదలకు ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూములు, 1(బీ) కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న భూములు, 1(సీ)కింద దేవాదాయ, వక్ఫ్ భూములు, 1(డీ)కింద వ్యవసాయ సీలింగ్, అర్బన్ సీలింగ్, 1(ఈ)కింద రెవెన్యూ, సివిల్ కోర్టులు అటాచ్ చేసిన భూములు, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రెవెన్యూ, ఆదాయపు పన్ను, సెంట్రల్ ఎక్సైజ్ శాఖలు బకాయిల కింద ఆధీనంలోకి తీసుకున్నవి ఉన్నాయి. వీటిని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ వాఖలనుంచి సేకరించి ధరణిలో చేర్చారు.

ఈ రికార్డులనుంచి క్లియర్ కావాలంటే ఎన్వోసీ లేదంటే తప్పుగా చేర్చినట్లు ధృవీకరించే ఆధారాలతో కలెక్టర్‌కు దరఖాస్తు చేయాలి. కలెక్టర్ లాగిన్‌లో క్లియర్ చేస్తే రిజిస్ట్రేషన్ అవుతుంది.

అయితే సర్వర్‌లో రాష్ట్రవ్యాప్తంగా పలు భూముల నిషేధిత జాబితాలో ఎప్పుడు కావలిస్తే అప్పుడు మార్పులు చేసి రిజిస్ట్రేషన్లకు వీలుగా తొలగించి ఆ తర్వాత మళ్లీ నమోదు చేశారని అనుమానాలున్నాయి. వీటిపై ధరణి కమిటీ అధ్యయనం చేస్తోంది. త్వరలో వీటిపై స్పష్టత రానుంది.



జార్ఖండ్‌లోని రామ్‌ఘర్ జిల్లాలో సోమవారం బొగ్గును తరలిస్తున్న కార్మికుని సైకిల్‌ను తోస్తున్న రాహుల్ గాంధీ

## వారం - వర్జ్యం

తేది:06-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
ఏకాదశి సా.4.08, జ్యేష్ఠ ఉ.7.34
మూల తె.6.27, వ.మ.3.12-4.43
దు.ఉ.9.04-9.50,
2) రా.10.06-11.32, ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.7.00-8.00
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక విషయాలకు సంబంధించిన అంశాలు ఆలోచింపచేస్తాయి. వాహనయోగం

**వృషభం :** ఆర్థిక వనరులు పెంచుకునే విషయంపైనే దృష్టిని కేంద్రీకరిస్తారు. శుభకార్యాల చర్చలు ఫలిస్తాయి.

**మిథునం :** గౌరవ మర్యాదలకు లోటు లేకపోయినప్పటికీ ఏదో సాధించాలన్న తపన కలిగి ఉంటారు.

**కర్కాటకం :** ప్రతి విషయాన్ని కీడెంచి, మేలెంచమన్న విధంగా ఆలోచిస్తారు. వస్తు లాభాలు.

**సింహం :** ఋణాల మీద వడ్డీలు తగ్గించుకునే యత్నాలు ఫలిస్తాయి. నూతన వస్త్రాల కొనుగోలు.

**కన్య :** చాలా విషయాలలో మీ అంచనాలు, మీ అభిప్రాయాలు ఊహలకే పరిమితమవుతాయి.

**తుల :** కీలక సమయంలో సహోదరీ వర్గం యొక్క సహకారం లభిస్తుంది. సభలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** బహుమతులు, కానుకలు ఇచ్చి కొన్ని వ్యవహారాలను చక్కబెట్టుకుంటారు. దైవదర్శనం.

**ధనుస్సు :** ఉమ్మడిగా చేసే కార్యక్రమాలలో భాగస్వాములను ఓ కంట కనిపెట్టి ఉండడం చెప్పదగినది.

**మకరం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలు క్రమవృద్ధిలో ఉంటాయి. ఋణాలు ఫలిస్తాయి.

**కుంభం :** రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలోని వారికి అనుకూలం. రాజకీయాలలో రాణిస్తారు.

**మీనం :** ఎవరినీ నమ్మకుండా కేవలం మీ శక్తి సామర్థ్యాలపైనే ఆధారపడి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో్ం, హైదరాబాద్

పరీక్షల్లో అవకతవకలకు పాల్పడితే

# జరిమానా రూ.కోటి

## లోక్‌సభలో బిల్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** పోటీ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడేవారిపై కేంద్రం కొరడా ఝుళిపించనుంది. అక్రమార్కులను అడ్డుకునేందుకు వీలుగా పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీని కింద నేరం నిరూపణ అయితే గరిష్టంగా పదేళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధించనుంది. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు వ్యవస్థీకృత ముఠాలు, మాఫియాపై ఉక్కుపాదం మోపనుంది. వారితో చేతులు కలిపిన ప్రభుత్వ అధికారలను కూడా శిక్షించనున్నారు. రాజాస్థాన్, హర్యానా, గురజాత్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదా పడిన నేపథ్యంలో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. కంప్యూటరైజ్డ్ పరీక్షల ప్రక్రియను మరింత సురక్షితంగా మార్చే దిశగా సిఫార్సుల నిమిత్తం ఉన్నతస్థాయి జాతీయ సాంకేతిక కమిటీని ఇందులో ప్రతిపాదించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్ సిస్టమ్‌లో పారదర్శకత, విశ్వసనీయతను తీసుకువచ్చే లక్ష్యంతో కేంద్రం ఈబిల్లును తీసుకువచ్చింది.అలాగే నిజాయతీతో చేసేప్రయత్నాలకు తగిన ప్రతిఫలం లభిస్తుందని, తమ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని యువతకు భరోసా ఇవ్వడమే దీని ఉద్దేశం.ఈబిల్లు లక్ష్యం విద్యార్థులు కాదని స్పష్టం చేసింది. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంలో ఈ బిల్లు గురించి ప్రస్తావించారు.

# కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ

## 16వ తేదీ వాదనలకు సిద్ధంగా ఉండండి

## తుది వాదనలు వింటాం: సుప్రీంకోర్టు

**హైదారబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తనకు జారీ చేసిన సమన్లను రద్దు చేయాలని, తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ఇడి నోటీసులకు కవిత హాజరుకావడం లేదని అదనపు సొలిసిటర్ జనరల్ కోర్టు దృష్టికి తెచ్చారు. తదుపరి కవిత తరపు న్యాయవాది కపిల్‌సిబల్ వాదించారు. లిక్కర్ కేసుతో సంబంధంలేని కవితకు నోటీసులు జారీ చేయడాన్ని సవాల్ చేశామని, అందుకే ఇడి నోటీసులకు హాజరుకాలేదని కోర్టుకు నివేదించారు. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ నెల 16న నళిని చిదంబరం, అభిషేక్ బెనర్జీతోపాటు కవిత కేసును కూడా కలిపి విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. అందుకు సిద్ధంగా ఉం డాలని, అదేరోజు తుది వాదనలు వింటామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16 కి వాయిదావేసింది. లిక్కర్ కేసుకు సంబం ధించి ఇడి విచారణకు కవిత పలుమార్లు విచారణకు హాజరైన విషయం తెలిసిందే.



జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, రాపోలు ఆనందభాస్కర్ తదితరులు

# కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు తీవ్రమైన అన్యాయం

## బిసిలకు 50శాతం ఎంపి సీట్లు కేటాయించాలి

## జంతర్‌మంతర్ ధర్నాలో ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదారబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని 60శాతం ఉన్న బిసిలకు మొత్తం బడ్జెట్‌లో కేవలం 2150 కోట్లు కేటాయించి బిక్షం లాగా వేశారని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య విమర్శించారు. ఈమేరకు సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ బిసి సంక్షేమసంఘం కన్వీనర్ గుజ్జకృష్ణ, గవ్వల భరత్‌కుమార్, ఆళ్ల రామకృష్ణల ఆధ్వర్యంలో కేంద్రబడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై మహాధర్నా నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్యతోపాటు, రాపోలు ఆనందభాస్కర్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు కేటాయించిన డబ్బులతో దేశంలోని 75కోట్ల మంది బిసిలకు ఛాక్లెట్లు బిస్కెట్లు కూడా రావన్నారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, ఆర్థికాబివృద్ధికి ఎలాంటి స్కీంలను కేంద్రం ప్రకటించకుండా అన్యాయం చేసిందని మండిపడ్డారు.

అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలు బిసి జపం చేసి మరీ బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చాయని గెలుపు గుర్రాలు, ఆర్థిక బలం అంటూ బిసి అభ్యర్థులకు అన్యాయం చేశారరని మండిపడ్డారు. ఇప్పుడు అలా చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిసిఅభ్యర్థులకు అన్యాయం చేసేపార్టీకి తగిన బుద్దిచెబుతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో నాయకులు మురళి, వెంకన్నగౌడ్, కిరణ్, బ్రహ్మేందర్, సునీత, యుగేందర్, కృష్ణమాచారి, లక్ష్మీ నారాయణ, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎస్ఎస్ లివ్ ఇన్ ఎ హెల్దీస్పేస్ కాంపిటీషన్‌లో

# శ్రీచైతన్య స్కూల్ ప్రపంచ ఛాంపియన్

**హైదారబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** అమెరికా నాసా వారి నేషనల్ స్పేస్ సొసైటీ(ఎన్ఎస్ఎస్) వారు ప్రపంచవ్యాప్తంగా 12 నుంచి 18 ఏళ్ల విద్యార్థులకు స్పేస్ సెటిల్‌మెంట్‌లో అగ్రికల్చరల్ మాడ్యుల్ డిజైన్ మీద మొట్ట మొదటిసారిగా నిర్వహించిన లివ్‌ఇన్ ఎ హెల్తీ స్పేస్ డిజైన్ కాంపిటీషన్‌లో శ్రీచైతన్య వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. దీనికి సంబంధించి ఎన్ఎస్ఎస్ వారు సోమవారం ఫలితాలను ప్రకటించారు. ఫలితాల్లో ప్రపంచవ్యాప్తంగా 47 ప్రాజెక్టులు ఎంపికవ్వగా.. అందులో 28 ప్రాజెక్టులు ఒక్క శ్రీచైతన్య నుండే ఎంపికయ్యాయి. అదేవిధంగా 47 ప్రాజెక్టుల్లో 31 ప్రాజెక్టులు ఒక్క భారత దేశం నుంచి ఎంపికవ్వగా .. అందులో 28 ప్రాజెక్టులు శ్రీచైతన్య నుండే ఎంపికయ్యాయని, ఫలితాల పరంగా దేశవ్యాప్తంగా క్లీన్ స్వీప్ రిజల్ట్ సాధించామని శ్రీచైనత్య విద్యా సంస్థల డైరక్టర్ సీమ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 47 ప్రాజెక్టుల్లో 66 శాతం ప్రాజెక్టులు భారత దేశం నుంచి ఎంపికవ్వగా.. వాటిలో 90 శాతం ప్రాజెక్టులు శ్రీచైతన్యవేనని తెలిపారు. శ్రీచైతన్య గెలుపొందిన ప్రాజెక్టుల్లో 5 వరల్డ్ ఫస్ట్, 8 సెకండ్, 9 థర్డ్, మరో ఖరు హానరబుల్ మెన్షన్స్ ఉన్నాయని మొత్తం 28 ప్రాజెక్టులని తెలిపారు. వరల్డ్ ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజ్‌లలోగానీ లేక విన్నింగ్ ప్రాజెక్టుల సంఖ్యలోగానీ ప్రపంచంలోనే భారతదేశంతో సహా మరే ఇతర దేశాల్లో ఏ విద్యాసంస్థ శ్రీచైతన్య సాధించిన ఫలితాల్లో 10 శాతం ఫలితాలను కూడా సాధించలేదని సీమ తెలిపారు. శ్రీచైతన్య బట్టీపట్టే విధానానికి స్వస్తి పలుకుతూ కాన్సెప్ట్యువలన టీచింగ్ మెథడాలజీ, యాక్టివిటీస్, ప్రాక్టికల్ ఓరియంటెడ్ టీచింగ్ ద్వారా మాత్రమే తాము ఇంతటి ఫలితాలు సాధిస్తున్నామని శ్రీచైతన్య డైరక్టర్ సీమ తెలిపారు.

# ఐ అండ్ బి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా సంజయ్‌జాజు బాధ్యతల స్వీకరణ



**హైదారబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ కార్యదర్శిగా సంజయ్‌జాజు బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ కేడర్‌కు చెందిన సంజయ్‌జాజు 1992కు బ్యాచ్ ఐఎఎస్ అధికారి. సంజయ్‌జాజు బాధ్యతలు స్వీకరించిన తరువాత మాజీ కార్యదర్శి అపూర్వచంద్రతో పాటు వివిధ మీడియా విభాగాల అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. 2018 నుంచి 2023 వరకు భారత ప్రభుత్వానికి అదనపు కార్యదర్శిగా, అక్టోబరు 2014 నుంచి 2018 వరకు నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2011 నుంచి అక్టోబరు 2014 వరకు ఏపి ప్రభుత్వంలో ఎలక్ట్రానిక్, ఐటి, కమ్యునికేషన్ శాఖలో కార్యదర్శిగా పనిచేశారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళదాం

## బాధ్యతలు స్వీకరించిన సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు



**హైదారబాద్, ఫిబ్రవరి 5 , ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకుపోవడంలో సమాచార, పౌరసంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ ఎం హనుమంతరావు అన్నారు.సోమవారం సమాచార భవన్‌తో పాటు సచివాలయంలో కూడా ప్రత్యేక కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పని చేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ నాగయ్య కాంబ్లే, జేడీలు జగన్, వెంకటరమణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, సిఐఇ రధాకృష్ణ, డిప్యూటి డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయం అధికారులు,సిబ్బంది పూల బోకేలు, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

# ఆదిలాబాద్ జిల్లాకు నర్సారెడ్డి పేరు ప్రతిపాదిస్తా

## సిద్ధాంతాలు విలువల కోసం కట్టబడిన వ్యక్తి

## నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదారబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాకు నర్సారెడ్డి పేరు పెట్టడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రతిపాదన చేస్తానని రాష్ట్రనీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో పి.నర్సారెడ్డి సంతాపసభ జరిగింది. ఈసభలో పి.నర్సారెడ్డికి నివాళులు అర్పించిన అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నర్సారెడ్డి సిద్ధాంతాలు విలువల కోసం పాటుపడేవారని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పదవులు చేపట్టిన ఏకైక వ్యక్తి నర్సారెడ్డి అని ఆయన అన్నారు. నర్సారెడ్డితో నాకు మంచి అనుబంధం ఉండేదని ఆయన పార్టీ కార్యక్రమాలకు తరుచు హాజరయ్యేవారని అన్నారు. మాజీ పిసిసి హనుమంతరావు మాట్లాడుతూ ఆయన సామాజిక న్యాయం కోసం పోరాటం చేసేవాడని 1970లో వెంగళరావు మంత్రి మండలిలో రెవెన్యూ మంత్రిగా ఆయన పనిచేశారని గుర్తుచేసుకున్నారు. నర్సారెడ్డి విగ్రహం ఏర్పాటుకు కృషిచేస్తానని ఆయన అన్నారు. మజీమంత్రి జానారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు అన్యాయం జరిగితే శాసనసభ ఐక్యఫోరం పెట్టారని నిస్వార్థ రాజకీయాలకు ఆయన నిలువెత్తు నిదర్శనం అని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు ఆయన ఎంతో సేవ చేశారు. తెలంగాణకు న్యాయం జరుగాలని పోరాటం చేశారు. నిర్మల్ జిల్లాకు నర్సారెడ్డిపేరు పెట్టాలని జానారెడ్డి కోరారు. కోండరెడ్డి మాట్లాడుతూ కృష్ణాజలాలు తెలంగాణలో ప్రవహించడానికి నర్సారెడ్డి పోరాటఫలితమే అని ఆయన అన్నారు. ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన భూసంస్కరణలో రెవెన్యూ మంత్రిగా ఉండి తన భూమిని పేదలకు పంచిన ఆదర్శవంతుడు నర్సారెడ్డి అని ఆయన అన్నారు.టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీతో నర్సారెడ్డ చాలసన్నితహితంగా ఉండేవారని ఆమె పిలుపు అందుకొని భూములు పేదలకు పంచాడని అన్నారు. పార్టీకి ఆయన మరణం తీరని లోటు అని అన్నారు.




సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన పి.నర్సారెడ్డి సంతాపసభలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# ప్రాచీన శిలాశాసనాల రక్షణ ఎంతో అవసరం

## సాలార్‌జంగ్ మ్యూజియంలో శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదారబాద్ (చార్మినార్), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** దేశ చరిత్రను,అస్థిత్వాన్ని,ప్రాచీన సంప్రదాయాన్ని శిలా శాసనాలు తెలియజేస్తాయని,శిలా శాసనాలను మనం పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర పర్యాటక,సాంస్కృతిక శాఖల మంత్రి జి.కిషన్‌రెడి అన్నారు.సాలార్‌జంగ్ మ్యూజియంలో సోమవారం ఆయన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కొత్త శిలా శాసనాల మ్యూజియం ఏర్పాటుకు శంకు స్థాపన చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో ఎన్నో. మ్యూజియంలు ఏర్పాటు చేసిందని, సాలార్‌జంగ్ మ్యూజియంలో కొత _గా ఏర్పాటు చేయనున్న శిలా శాసనాల మూ ్యజియంను ప్రపంచంలోనే గొప్పగా తీర్చిదిద్దనున్నామని తెలిపారు.

త ్వరలో హైదరాబాద్‌లో నాలుగున్నర కోట్ల రూపాయలతో సైన్సు సెంటర్‌కు శంకు స్థాపన చేయనున్నామని, మ్యూజియం,సైన్సు సెంటర్‌కు స్థలం కేటాయించాలని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పలు మార్లు లేఖలు రాసినప్పటికి స్పందించ లేదని ఆయన తెలియజేశారు.మన దేశంపై దాడి చేసిన మొఘలులు, మహమ ్మ దీయులు పెద్ద ఎత్తున మనకు తెలియకుండానే వాటిన్నింటిని డిస్ట్రాయ్ చేశారని, మిగిలిన శాసనాలను పరిరక్షిం చుకోవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మన పూర్వీకులు కట్టడాలు మీద, ఇనుప రేకులు, బంగారం,కర్రలు మీద రాసిన విషయాలను శిలా శాసనాలలో మనం చూస్తునా ్నమని ఆయన తెలియజేశారు. ప్రాచీన కాలం నాటి శిలా శాస నాలను పరిశోధన చేసి ఆ వివరాలను పుస్తకాల రూపంలో భావి తరానికి అందించే ప్రయత్నం శిలా శాసనాల మ్యూజియం చేయబోతుందని, జ్ఞానవాపి కట్టడంలో అనేక శిలా శాసనాలు ఉన్నాయని, ఎఎస్ఐ అధికారులు అక్కడ కూడ సర్వే చేశారని ఆయన తెలిపారు. విదేశాలలో ఉన్న మన దేశానికి చెందిన 314 కళాకృతులను తిరిగి భారత దేశానికి తీసుకు రావటం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎపీగ్రఫిస్టులు డాక్టర్ ఎన్.ఎస్.రామచంద్రమూర్తి, డాక్టర్ టి.ఎస్. రవిశాస్త్రి, ఎఎస్ఐ న్యూఢిల్లీ అడిషనల్ జనరల్ గురుమీత్ సింగ్, ఎఎస్ఐ శిలా శాసనాలు మ్యూజియంల డైరెక్టర్ వసంత్ కుమార్, సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్ ఘనశ్యాం కుసుం, మైసూర్ శిలా శాసనాల మ్యూజియం డైరెక్టర్ ముని రత్నం రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్రజీ,బిజెపి నాయకులు సురేందర్‌రెడ్డి, ఉమామహేంద్ర,మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,పాశం సురేందర్, మెఘారాణి అగర్వాల్,ఎఎస్ఐ హైదరాబాద్ సర్కిల్ సూపరిండెంట్ స్మిత,కన్జర్‌వేట్ రోహిణితో పాటు పలువురు ఎఎస్ఐ అధికారులు పాల్గొన్నారు.



శిలాశాసనాల మ్యూజియానికి శంకుస్థాపన చేస్తున్న కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి

# వ్యూహం చిత్ర యూనిట్‌కు షాక్

## 9లోగా సెన్సార్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి: హైకోర్టు

## విచారణ వాయిదా

**హైదారబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** వ్యూహం చిత్ర యూనిట్‌కు హైకోర్టులో షాక్ తగిలింది. చిత్రం విడుదలపై ఇంకా అయోమయం కొనసా గుతోంది. ఈ చిత్రం విడుదల అవుతుందా ? లేదా ? అనే విషయం మరో ఐదు రోజుల్లో తేలే అవకాశం ఉంది. చిత్రానికి సంబంధించిన సెన్సార్ సర్టిఫికెట్‌ను ఈ నెల 9 లోగా సమర్పించాలని కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డును రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది. తదుపరి విచారణ వాయిదా వేసింది. వ్యూహం సినిమాకు ఇచ్చిన సెన్సార్ సర్టిఫికెట్ రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేగాక సినిమాను సమీక్షించి నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. వూహం చిత్రం తెలుగుదేశం అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు ప్రతిష్టను దిగజార్చేవిధంగా ఉందని, ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రయో జనం కల్పించే విధంగా నిర్మించారని, అందుకే చిత్రం విడుదలను నిలుపుదల చేయాలని అభ్య ర్థిస్తూ టిడిపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

## రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ

# డైరెక్టర్‌గా కాంతివెస్లీ బాధ్యతల స్వీకారం



**హైదారబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా ఐఎఎస్ అధికారి ఎ నిర్మలా కాంతి వెస్లీ బాధ్యతలు స్వీకరించారు. సోమ వారం యూసుఫ్‌గూడలోని కార్యాలయంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం అధికారులు,సిబ్బంది కాంతి వెస్లీకి పుష్పగుచ్ఛాలు,బోకేలు అందించి స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత వివిధ విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు.

## బిసి సంక్షేమ కమిషనర్‌గా

# మాయాదేవి బాధ్యతల స్వీకరణ

**హైదారబాద్ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కమిషనర్‌గా బాల మాయాదేవి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ మాసాబ్‌టాంక్‌లోని సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బిసి సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ డైరక్టర్ సంధ్య, ఫైనాన్స్ మేనేజర్ ఝాన్సీ, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి మల్లయ్య తదితరులు కమిషనర్ మాయాదేవికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాస్వామ్యం గెలుస్తుందని జార్ఖండ్ నిరూపించింది

## ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదారబాద్ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్యంకు గెలుపు తథ్యమని నియంతలను కుట్రదారులను ప్రజలు సహించరని జార్ఖండ్ నిరూపించిందని ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం విపక్షాలు పాలించే రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చి అనైతికంగా గద్దెనెక్కాలని చూస్తున్నారని ఆయన అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే అన్ని వర్గాలకు రక్షణ ఉందని ఆయన అన్నారు. అందుకే జార్ఖండ్ ఎమ్మెల్యేలకు హైదరాబాద్‌లో రక్షణ కల్పించారని ఆయన భాష్యం చెప్పారు.12న బీహార్‌లో కూడా ప్రజాస్వామ్యం గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. బీహార్ ఎమ్మెల్యేలకు ఈనెల 11 వరకు హైదరాబాద్‌లో రక్షణ కల్పిస్తామని తెలిపారు. కెసిఆర్ కొద్దిరోజుల్లోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలి పోతుందని అనడం అప్రజాస్వామికమని ఆయన విమర్శించారు. కెటిఆర్ కుట్రలకు ఈ రెండు రాష్ట్రాల పరిమాణాలు గొడ్డలి పెట్టుగా మారుతాయని అన్నారు. హరీష్‌రావు,కెటిఆర్ రేవంత్‌రెడ్డిని పరుష పదజాలలతో తిడుతున్నారని ఇది సరికాదని ఆవేదన వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి వాళ్ళ వలే దిగజారిమాట్లాడటంలేదని సంస్కారంతో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడాలని ఆయన హితవుచెప్పారు.

**బాల్క సుమన్‌కు చెప్పుదెబ్బలు తప్పవు :**

**వెంకటేష్ కైలాష్ హెచ్చరిక**

బాల్కసుమన్ నీకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతికత లేదు నీవు ఇలాగే విమర్శిస్తే నీకు చెప్పుదెబ్బలు తప్పవని గాంధీభవన్‌లో టిపిసిసి ప్రధాన కార్యదర్శులు చారగొండ వెంకటేష్ పున్న కైలాష్ హెచ్చరించారు. బిఆర్ఎస్ దోచుకున్న దాచుకున్న సొమ్మును కక్కిస్తామని వారు హెచ్చరించారు.

ప్రాజెక్టులపై సైంటిఫిక్‌గా రేవంత్‌రెడ్డి సమాచారం తీసుకొని మాట్లాడినారని అన్నారు. బాల్కసుమన్ అనేకమంది విద్యార్థినుల జీవితాలతో ఆడుకొన్న నీచుడు అని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతచారి, వేణుగోపాల్‌రెడ్డి చావుకు సుమన్ కారణం అని వారు ఆరోపించారు.

**పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది శూన్యం : టిపిసిసి ప్రధాన కార్యదర్శి నేరెళ్ల శారద**

పదేళ్లలో తెలంగాణకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నేరెళ్ళశారద అన్నారు. కల్వకుంట్ల కవిత ఒకప్పుడు ధర్నా చౌక్ వద్దని ఇప్పుడు ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తా అనడం హస్యాస్పదం అని ఆమె ఎద్దేవా చేశారు. కెసిఆర్ తెలంగాణ ఆత్మగౌరం పదేళ్ళలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ తాకట్టు పెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు నియామక పత్రపాలు ఇచ్చారు. కాంట్రాక్టులు పక్కరాష్ట్ర ప్రజలకు కట్టబెట్టి కమీషన్లు దోచుకున్న నీచుడు కెసిఆర్ అని ఆమె అన్నారు.

# భారత్ బ్రాండ్‌పై దాల్ విక్రయం

## తెలంగాణ సర్కార్‌కు కేంద్రం వివరణ

**హైదారబాద్ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** భారత్ దాల్ బ్రాండ్ పేరిట రాష్ట్రంలో సాధారణ పప్పును విక్రయించారనే ఫిర్యాదుల రావడంతో తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రం వివరణ కోరింది. సబ్సిడీపై విక్రయించాలని శనగపప్పును తెలంగాణకు పంపితే దాని బదులు సాధారణ పప్పును విక్రయించినట్లు వచ్చిన ఫిర్యాదుపై వివరాణ ఇవ్వాలని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వం తరపున నోడల్ ఏజెన్సీగా ఉన్న హైదరాబాద్ అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ (హాకా)ను ఆదేశించింది. భారత్ దాల్ పథకం కింద కేంద్ర సర్కార్ తెలంగాణలో 50 వేల టన్నుల శనగపప్పును విక్రయించేందకు హాకాను నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేసింది. సబ్సిడీ ధరపై కిలో రూ.60 చొప్పున విక్రయించేందుకు నిల్వలు పంపిం చింది. కేంద్రం పంపిన పప్పు కాకుండా వ్యవసాయ సహకార సంఘం తన వద్ద ఉన్న నిల్వలన భారత్ దాల్ బ్రాండ్ కింద విక్రయిం చారని కొందరు వ్యాపారులు కేంద్రానికి ఫిర్యాదు చేసినట్లు తెలియ వచ్చింది. దీంతో ఈ ఫిర్యాదలను ఆధారంగా చేసుకుని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరక్టర్ రాజీవ్ కుమార్ దీనిపై వివరణ ఇవ్వా లని వ్యవసాయ సహకార సంఘానికి లేఖ రాశారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B)
డివిజన్ కార్యాలయం : సిద్దిపేట

నిట్ నం. PA/DB/T1/09/2023-24, తేది : 03.02.2024, పనుల సంఖ్య (05) 16.70 లక్షలు. అంచనా విలువ: రూ.3.00, 0.80, 6.50, 1.40, 5.00 మొత్తం. బిడ్ దాఖలు ముగింపు తేది : 08.02.2024 సా.4.00 గం. ఫోన్ : 9440818096. తదుపరి వివరాలు : @www.eprocurement.gov.in.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

DIPR.No.2623-DP/CL/Advt/1/2023-24, తేది: 05.02.2024

# నంబర్ ప్లేట్ల మార్పుపై రెండు, మూడు రోజుల్లో మార్గదర్శకాలు

## సిద్ధం చేస్తున్న రవాణా శాఖ

**హైదారబాద్ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణలో వాహనాల నంబర్ ప్లేట్ల మార్పుపై రవాణా శాఖ మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నది. ఆదివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో వాహనాల నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. ఈమేరకు రవాణా శాఖ మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్నది. ఈ మేరకు ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులు మరో రెండు మూడు రోజుల్లో తుది మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు. మరోవైపు, వాహనదారులపై భారం పడకుండా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ద్విచక్ర వాహనాలు, కార్లు ఇతర వాహనాలు కలిపి మొత్తంగా 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రంలో కొత్తగా రోజుకు 10 వేలకు పైగా నూతన వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. అయితే, ప్రస్తుతం ఉన్న టీఎస్‌ను టీజీగా మారుస్తూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినందున కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్‌గా ఉన్న వాహనాల నెంబర్ ప్లేట్లు అలాగే కొనసాగనున్నాయి. అలాగే, విభజన అనంతరం ఇంకా ఏపీ రిజిస్ట్రేషన్ ప్లేట్లతో రాష్ట్రంలో దాదాపు 30 లక్షలకు పైగా వాహనాలు కొనసాగుతున్నాయి. వీటికి కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ, ఆ వాహనాలకు టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలని తెలంగాణ రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు.

रक्षा सम्पदा कार्यालय
तेलंगाना एवं आंध्र प्रदेश अंचल
सिटी सिविल कोर्ट परिसर
सरदार पटेल मार्ग
सिकंदराबाद – 500 003

డిఫెన్స్ ఎస్టేట్స్ కార్యాలయం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ సర్కిల్
సిటీ సివిల్ కోర్ట్స్ కాంపౌండు
సర్దార్ పటేల్ రోడ్
సికిందరాబాద్ 500 003

(ఫోన్: 040-27801250/27800503,ఫాక్స్ : 040-27800601
ఇ-మెయిల్: deosecu-stats@nic.in)

ఫైల్ నం.21/66/LIX/ **బహిరంగ వేలం యొక్క సవరణ** తేదీ: 05 ఫిబ్రవరి, 2024

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి సమాచారం నిమిత్తం ప్రకటించునది ఏమనగా 22.01.2024 తేదీ గల వార్తా పత్రికలో ప్రచురింపబడిన వేలం ప్రకటన నం.21/66/LVII/ తేది 17.01.2024కు సంబంధించి క్రిటికల్ తేదీలు మారటం మరియు బహిరంగ ఇ-వేలం ఇప్పుడు 19.02.2024న షెడ్యూల్డ్ అయింది. 05.02.2024 నుండి ఇ-వేలం డాక్యుమెంట్లు వెబ్‌సైట్‌లో అప్‌లోడెడ్ చేయబడతాయి. ప్రభుత్వ ఇ-వేలం విధానం యొక్క వెబ్: https://eauction.gov.in/eAuction/app ఆన్‌లైన్ పోర్టల్‌పై ఇ-వేలం డాక్యుమెంట్లు అప్‌లోడెడ్ చేయబడతాయి.

సం/- (భూపతి రోహిత్, IDES)
డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్
T & AP సర్కిల్, సికింద్రాబాద్

బ్రహ్మాండమైన తప్పులు ఎన్నో చేసిన తరువాత గాని ఎప్పుడూ, ఎవరూ గొప్పవారు కాలేరు.

-మోలియర్

# ప్రకృతితో చెలగాటాలొద్దు

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణనష్టం, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సాలకు, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతున్నా పట్టించుకునే వారే లేకుండాపోతున్నారు. పర్యావరణాన్ని కాపాడడాన్ని అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో దశాబ్దంలో భారత జనాభా దాదాపు 150 కోట్లకు చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని, ముఖ్యంగా అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతి రోజూ మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూములు అదృశ్యమైపోతున్నాయని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలో ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలెన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ కాగితాలు మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలుపడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ఇక పెట్రోల్ డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యనియంత్రణ మాటలకే పరిమితమవుతుంది. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానా విధించినా పెరుగుతున్న వాహనాల సంఖ్య రెట్టింపుస్థాయిలో వాహన కాలుష్యాన్ని పెంచుతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లాంటి ప్రదేశంలో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నీటి కాలుష్యం పరిస్థితి అదుపు తప్పుతున్నదేమో. పెరుగుతున్న మురికివాడల నుండి వెలువడుతున్న కలుషిత నీరు అంచలంచెలుగా నదుల్లోకి చేరుకొని పెద్దపెద్ద నదులనే మురికి కూపాలుగా మారుస్తున్నాయి. ఇలాంటి కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతో సహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదు. కురిస్తే అదే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల పెరిగిపోతున్నది. వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటుచేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతీ, న్యూజిలాండ్, నేపాల్ లాంటి ఎన్నో దేశాల్లో గత యేడాది వచ్చిన భూకంపాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. సిరియాలో భూకంపం కారణంగా దాదాపు తొమ్మిదివేల మందికిపైగా అసువులు బాశారు. ఆ తర్వాత మొరోకోలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవమయ్యాయి. పశ్చిమ అఫ్ఘానిస్థాన్‌లో వచ్చిన భూప్రకంపనాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూప్రకంపనాల వార్తలు వింటూనే ఉన్నాం. చెన్నై, ముంబయి, కోల్‌కోత, పూణె, ఢిల్లీ లాంటి దాదాపు 70 నగరాలకు భూకంపాలు పొంచి ఉన్నట్లు శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇక వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. తుఫాన్ బారి నుంచి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివి సీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతాన్ని శవాల సీమగా మార్చివేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి మరిచిపోలేకపోతున్నారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో వలయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.



వినోబాభావే

మీ గౌరవ మర్యాదలు పెరగాలంటే మంచి గుణాలున్న వారి సాంగత్యాన్ని పెంచుకోండి. చెడు సహవాసం చేయడం కంటే ఒంటరిగా ఉండటం మంచిది.



వివేకానంద

# ప్రజావాక్కు



### తెరపైకి అప్రెంటిస్ విధానం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 6000 టీచర్ పోస్టులు భర్తీచేస్తూ, చేసిన ప్రకటనలో అప్రెంటిస్ విధానాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు. 2012 వరకు అప్రెంటిస్ విధానంలోని టీచర్ పోస్టులు భర్తీఅయ్యేవి. ఆ విధానం ప్రకారం టీచర్ ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ మొదటి రెండు సంవత్సరాలు జీతం తీసుకోకుండా కేవలం గౌరవభృతితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని అన్ని ఉపాధ్యాయసంఘాలు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు సంవత్సరాల తరబడి చేసి చివరికి 'అప్రెంటీస్ రద్దు'నుసాధించుకున్నారు. అలాంటిది మరలా ఇప్పుడు అప్రెంటిస్ విధానాన్ని తెరపైకి తీసుకురావటాన్ని అన్ని ఉపాధ్యాయ సంఘాలు, నిరుద్యోగులు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. ఈ ప్రకటనను వెనక్కి తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

-పారేపల్లి సత్యనారాయణ, జంగారెడ్డి గూడెం

### తగ్గుతున్న ఉపాధి అవకాశాలు

**దేశంలో** జిడిపి పెరుగుతున్నా ఉపాధి అవకాశాలు పెరగడం లేదు. ఈ రకమైన వృద్ధిని ఉపాధి రహిత వృద్ధిగా పేర్కొంటున్నా ఇది దేశ ఆర్థికానికి ఎంత మాత్రం మంచిది కాదు. దేశంలో రీసెర్చ్, అభివృద్ధికి నిధుల కేటాయింపు తగ్గుతున్న నేపథ్యంలో యువతకు నైపుణ్యం కొరత కూడా ఏర్పడుతున్నది. దేశంలో నిరుద్యోగం పెరగడం చాలా ఆందోళనకరం.

-భారత అవినాష్, జనగామ

### అసూయపరులు

**దుర్యోధనుడు** పాండవులను అనేక విధాలుగా బాధిస్తాడు. వాళ్లనెప్పుడూ సుఖంగా ఉండనివ్వడు. తెల్లారితే పట్టాభిషేకం జరిగే రాముడ్ని మందర అడవులకు పోయేలాచేస్తుంది. మునీశ్వరుడికి అందమైన భార్య ఉండటమేంటని అహల్యపై కన్నేసి ఆమెను లోబర్చుకోవాలని చూస్తాడు ఇంద్రుడు. అసూయతోనే వీరిలా ప్రవర్తించారు. అయితేఅసూయలో వీరినిమించిపోయారు గత నాయకులు. పేదలకు మంచి చేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుంటే చూడలేకపోతున్నారు. తమపదవులు పోయాయని, కాంగ్రెస్‌కి అధికారం దక్కిందనే అసూయతో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిత్యం ఏదో ఒక విమర్శ చేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### భారతరత్న ఎల్‌కే అద్వానీ

సీనియర్ రాజనీతిజ్ఞుడు లాల్‌కృష్ణ అద్వానీకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించడం హర్షణీయం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా సుదీర్ఘకాలం పనిచేసిన అద్వానీ 2019నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. పాతతరం రాజకీయ నాయకులలో గొప్ప రాజనీతిజ్ఞుడుగా పేరుపొందారు. మంచి వాగ్దాటి అయిన అద్వానీ పార్లమెంటులోఇతరపార్టీ నాయకుల మన్ననలు పొందేవారు. విద్యార్థిదశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగిన అద్వానీ క్షేత్రస్థాయిలో చిన్నపార్టీ పదవుల నుంచి అంచెలంచెలుగా ఎదిగి దేశ ఉపప్రధాని స్థాయికి ఎదిగారు. జాతిఐక్యత, సాంస్కృతిక పరిరక్షణకు పరితపించేవారు. రథయాత్ర పేరుతో దేశమంతా పర్యటించి భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి అమోఘం. అద్వానీ భారతరత్నకు అన్ని విధాలా అర్హులు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

**కులవృత్తులు** చితికిపోవడం, కుటీర పరిశ్రమలు క్షీణించడం వల్ల అనేక మంది నిరుద్యోగులు ఆటోలు నడుపుకొంటూ పొట్ట నింపుకుంటున్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం సదుద్దేశంతో ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం మహాలక్ష్మి పథకం, మహిళలకు ఆర్థిక సాధికారిత కల్పించేదే అయినప్పటికీ దీనివల్ల ఆటోలకు గిరాకీలు తగ్గి అనేక మంది ఆటోడ్రైవర్ల పనికి ముప్పు ఏర్పడింది. పల్లెటూళ్లలో అత్యవసర పరిస్థితుల్లో ఏ అర్ధరాత్రి అపరాత్రి అయినా ఆటో డ్రైవర్లు అందించే సేవలు వెలకట్టలేనివి. కరోనా కాలంలో కూడా వీరు అందించిన సేవలు నిరుపమానం. కావున ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు సుస్థిర భవిష్యత్ కల్పించేందుకు వీలుగా వీరికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

### గద్దర్ పేరిట అవార్డులు

**నూతన** ప్రభుత్వం ప్రకటించిన ప్రజాగాయకుడు గద్దర్ పేరిట నందిస్థానంలో అవార్డులు ఏర్పాటు చేయడం అందరూ మెచ్చదగిన అంశం. అయితే వీటిని అమాయకులైన పేదవారైన, పుస్తకం చేతపట్టకుండా డప్పుతో ఆలపించగల జానపద గాయకులకు గద్దర్ అవార్డు ప్రదానంచేస్తే సముచితం. వారు స్వయం ప్రతిభతో రాణించగలరు. ఉపాధికి తోడ్పడేలా, జనాపదులకు, ఆర్థిక సహకారం అందించేలా ప్రభుత్వ సహాయాలు ఉండాలి.

-ఆర్‌కె. హైదరాబాద్

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆర్థిక అంతరాలు అంతరిస్తేనే అభివృద్ధి సాధ్యం

భారతదేశం జనాభా దేశాభివృద్ధికివరంగా భావించవచ్చు. ఇదే సందర్భంలో యువతను వ్యసనాలకు దూరంగా ఉంచాలి. యువతకు నాణ్యమైన విద్యనందించాలి. వారిలో నైపుణ్యాలను పెంచాలి. వారికి తగిన ఉపాధిఅవకాశాలను కల్పించాలి. నైపుణ్యత గల యువత వలన దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధిబాటలో పయనిస్తాయి. జిడిపి వృద్ధిశాతం పెరుగుతుంది. పేదరిక నిర్మూలన, యువత నిర్మాణాత్మకమైన వైఖరిపై అభివృద్ధి ఆధారపడి ఉంది. భారతదేశంలో పేదరికం సమసి పోతున్నదని ఇటీవల ప్రధాని మోడీ వివరించారు. దేశంలోని ప్రజల జీవన ప్రమాణాలు, వారి వ్యక్తిగత సందప పెరగాలి. ఆర్థిక అంతరాలు అంతరించాలి. అదే నిజమైన అభివృద్ధి.



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచ ఆర్థిక గమనంలో అప్పుడప్పుడూ అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడతాయి. కరోనా మహమ్మారి నుండి తేరుకునేలోగా రష్యా, ఉక్రెయిన్ల మధ్య భీకరయుద్ధం సంభవించింది. కేవలం కొద్దిరోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధం క్యాలెండర్లు మారినా పరిసమాప్తి కావడం లేదు. గతంలో మాదిరిగా యుద్ధ ప్రభావం కేవలం ఒక ప్రాంతానికో, ఒక దేశానికో పరిమితమయ్యే పరిస్థితులులేవు. ఎక్కడ ఏచిన్న తప్పిదం జరిగినా, ఆ పరిణామ ఫలితం ప్రపంచవ్యాప్తంగా పెను ప్రభావం చూపే అవకాశం ఉందనడానికి వర్తమాన ప్రపంచంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభమే ప్రత్యక్ష నిదర్శనం. ప్రపంచదేశాలు ఆర్థికంగా బలపడాలంటే ఆయాదేశాల్లో ఉండే ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. సుస్థిరమైన, అవినీతి రహితమైన పాలనా వ్యవస్థలు ఏర్పడాలి. శాంతి భద్రతల పరిస్థితులు సజావుగా ఉండాలి. జనాభా పెరుగుదల అదుపులో ఉండాలి. నిరంతరమైన అభివృద్ధి ప్రణాళికలతో, పకడ్బందీగా కార్యాచరణ కొనసాగాలి. అప్పుడే పేదరికం అంతమవుతుంది. ప్రపంచంలో రెండువందల సంవత్సరాల క్రితం 100 కోట్ల జనాభా ఉండేది. అది 2024సంవత్సర ప్రారంభానికి 800 కోట్లకు దాటింది. భారతదేశం స్వాతంత్య్రం వచ్చే నాటికి కేవలం 34కోట్ల జనాభా ఉండేది. భారతదేశంలో జనగణన జరగని కారణంగా ప్రస్తుత జనసంఖ్యను కచ్చితంగా నిర్ధారించకపోయినా కొన్ని విశ్వసనీయ గణాంకాల ప్రకారం144 కోట్లుగా అంచనా వేయడం జరిగింది. చైనా 142కోట్లు, అమెరికా 34కోట్లు, రష్యా 14కోట్లు, జర్మనీ 83కోట్లు, ఫ్రాన్స్ 64 కోట్లు, యు.కె 67 కోట్ల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో భారతదేశం, చైనాలు సుమారు 35శాతం భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. అమెరికా నాలుగు శాతం, ఇండోనేషియా మూడున్నరశాతం, పాక్ సుమారు మూడు శాతం ప్రపంచ జనాభాలో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. నైజీరియా, బ్రెజిల్ దేశాలు మూడుశాతానికి దగ్గరగా, బంగ్లాదేశ్ రెండు శాతానికి కొంచెం ఎక్కువగా ప్రపంచంలో జనాభా భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. అయితే జనాభాను బట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధిని అంచనా వేయలేం. జనాభా ఎక్కువగా ఉన్నా యువజనం తక్కువగా ఉన్నా ఆర్థికంగా అభివృద్ధి చెందడంకష్టసాధ్యం. ఏదైనా ఒక దేశం ఆర్థిక పరిస్థితిని నిర్ణయించే ప్రాతిపదికన జిడిపి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్)అని ఆర్థిక శాస్త్రనిపుణుల భావన. ఒకదేశం అభివృద్ధి, ఆ దేశంలో ఉండే ఆర్థికఅనుకూల పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. సహజ వనరుల సక్రమ వినియోగం, ఎగుమతులు, దిగుమతులు, కొనుగోలు శక్తి ప్రజల జీవన ప్రమాణాలు, ప్రభుత్వం వివిధ రంగాలకు, ప్రజాప్రయోజనాలకు పెడుతున్న ఖర్చులు, ప్రభుత్వానికి వివిధ మార్గాల ద్వారా లభిస్తున్న ఆదాయం తదితర విషయాలన్నీ జిడిపి లెక్కింపులో ప్రధాన పాత్ర వహిస్తాయి. ఏ దేశమైనా ఆర్థికంగా బలంగా ఉంటేనే ఇతర దేశాలు ఆయా దేశాల్లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకువస్తాయి. రాజకీయ సుస్థిరత, అలజడులకు తావులేని ప్రశాంతమైన వాతావరణం, భద్రత, ఇతర దేశాలతో గల సౌహార్ద వాణిజ్యసంబంధాల వలన పెట్టుబడులకు అవకాశమేర్పడుతుంది. ఇతర దేశాల పెట్టుబడులను సద్వినియోగం చేసుకుని, విద్యాధిక యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పిస్తే వారి జీవన ప్రమాణాల స్థాయి పెరుగుతుంది. కొనుగోలు శక్తి పెరుగుతుంది. ప్రభుత్వాలకు వివిధరకాల పన్నులద్వారా ఆదాయం సమకూరుతుంది. నాణ్యమైన ఉత్పత్తుల వలన విదేశాల్లో గిరాకీ పెరుగుతుంది. తద్వారా ఆదాయం పెరిగి జిడిపిలో వృద్ధిరేటు కనిపిస్తుంది. జిడిపి ఆధారంగా 2024 ప్రారంభం నాటికి అమెరికా, చైనా, జపాన్, జర్మనీలు బలమైన ఆర్థికవ్యవస్థలుగా ఏర్పడ్డాయని గణాంకాలు సూచిస్తున్నాయి. ఇండియా 3730బిలియన్ల యు.ఎస్‌డాలర్ల జిడిపితో ప్రపంచంలో ఐదవ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏర్పడింది.



గత రెండు సంవత్సరాలుగా బ్రిటన్‌లో సంభవించిన ఆర్థిక మాంద్యం వలన జిడిపి తగ్గి ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోయింది. ప్రస్తుతం బ్రిటన్ కొంతవరకు పుంజుకుంటున్నప్పటికీ ఇంకాపూర్తిస్థాయిలో ఆర్థికంగా కోలుకోలేదని చెప్పాలి. ప్రపంచంలో అతి చిన్నదేశాలు కూడా ధనిక దేశాలుగా ఉన్నాయి. ఐర్లాండ్, సింగపూర్, ఖతార్, లక్సంబర్గ్ దేశాల జిడిపి అధికంగానే ఉంది. ఐర్లాండ్ నాలెడ్జ్ ఎకానమీలో, హైటెక్ విధానాల్లో, వ్యవసాయ ఉత్పత్తులు, వ్యాపారంలో ముందుకు దూసుకుపోతున్నది. ఫోర్బ్స్ నివేదికప్రకారం అమెరికా జిడిపి సుమారు 27 ట్రిలియన్ డాలర్లు, చైనా సుమారు 18ట్రిలియన్ల యు.ఎస్‌డితో, రష్యా 1.8ట్రిలియన్ల డార్లతో జర్మనీ, 4.4 ట్రిలియన్ డాలర్లతో యు.కె 3.3 ట్రిలియన్ డాలర్లతో ఫ్రాన్స్, మూడు ట్రిలియన్‌డాలర్ల జిడిపితో తమ ఆర్థికమను గడ కొనసాగిస్తున్నాయి. గతంలో జనాభా తక్కువ ఉండడం వలన రవాణా సౌకర్యాలు పరిమితం కావడంవలన, సాంకేతిక వ్యవస్థలు ఇప్పటిమాదిరిగా అభివృద్ధిచెందని కారణంగా ప్రపంచం ఆర్థికగమనం అంతగా వేగం పుంజుకోలేకపోయింది. ఏదేశ ఉత్పత్తులు ఆ దేశానికే పరిమితమై ప్రపంచం ఎక్కడో దూరతీరాల మధ్య ఉన్నట్టు అగుపించేది. అయితే ప్రస్తుత పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. అన్నిదేశాలు ఇతర దేశాలపై ఆధారపడక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ వలన వివిధదేశాల ప్రజల మధ్య రాకపోకలు విస్తృతమైనాయి. ఆధునిక రవాణా సౌకర్యాలు పెరిగాయి. సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు సంతరించుకున్నాయి. ఒకప్పుడు ఇతర దేశాలకు పోయి విద్యార్జన చేసినా, ఉద్యోగాలు చేసినా మేధాశక్తి తరలిపోయిందని, బ్రెయిన్ డ్రెయిన్ వలన నష్టం వాటిల్లుతుందనే వాదనలు వినిపించేవి. అయితే వర్తమానంలో ఈ అనుమానాలన్నీ పటాపంచలైపోయాయి. ప్రపంచమే కుగ్రామంగా మారిపోయింది. వివిధ దేశాలు వివిధ రూపాల్లో పరస్పరం మేధస్సును పంచుకునే మార్గాలు పెరిగాయి. ఇలాంటి నేపథ్యంలో ప్రతీ దేశం అనుకూల పరిస్థితులను అధిగమించి తమ దేశాల ప్రజల ఆర్థికస్థితిగతులను మెరుగుపరుచుకోవాలి. అందుబాటులో ఉన్న సహజ వనరులను, మానవ వనరులను తెలివిగా ఒడిసిపట్టుకుని ఆర్థికంగా బలోపేతం కావడానికి అనేక అవకాశాలున్నాయి. ఆధిపత్య ధోరణులు, అహంకార పూరిత వైఖరి వలన ప్రపంచంలో ఇప్పటికే అనేక యుద్ధాలు జరిగాయి. మనసుంటే మార్గముంటుందనే భావన అక్షరసత్యం. లోయలు, సముద్రాలు అరణ్యాలతో అభివృద్ధికి ఆవల ఉన్న దేశాలు కూడా టూరిజాన్నిపెంచి అభివృద్ధిని సాధించి ప్రజల అవసరాలను తీర్చవచ్చు. స్విట్జర్లాండ్‌లో ప్రజల తలసరి ఆదాయం అధికం. సర్వీసు రంగం స్విట్జర్లాండ్ జిడిపి పెరుగుదలలో ప్రధాన పాత్ర వహిస్తున్నది. ప్రపంచంలోని అత్యంత బలమైన పది ఆర్థిక వ్యవస్థల్లో సింగపూర్ ఒకటి. యునైటెడ్ స్టేట్స్ కంటే 200రెట్ల అధిక సాంద్రతగల సింగపూర్ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నది. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి 3730 బిలియన్ డాలర్లు, చైనా జిడిపి 17,786 బిలియన్ల డాలర్లు. ఇండియా చైనాల జనాభా కంటే నాలుగో వంతు జనాభా కూడా లేని అమెరికా సుమారు 27వేల బిలియన్ డాలర్ల జిడిపి కలిగి ఉంది. అధిక జనాభాతో, ఎక్కువ జనసాంద్రతతో, ఆర్థికంగా వెనుకబడి ఉన్నదేశాలు వివిధమార్గాల ద్వారా అభివృద్ధిని సాధించవచ్చు. జనాభా పెరుగుదలలో హేతబద్ధమైన వైఖరి అవలంబించాలి. యువ జనాభా తగ్గకుండా చూడాలి. యువ జనాభా తగ్గితే చాలా ప్రమాదకరం. సమీప భవిష్యత్తులో భారతదేశ జనాభాలో సగం మంది నగరాల్లోనే ఉండే అవకాశంఉంది. భారతదేశ అర్బన్ జనాభా 36 శాతం. దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఇతర వృత్తులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ ప్రో అర్బన్ విధానాలకు మాత్రమే కాకుండా ప్రో రూరల్ విధానాలకు కూడా పెద్దపీట వేయాలి. భారతదేశమంటే గ్రామీణ ప్రాంతాల సమాహారం. అలాంటి గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం అభివృద్ధికి విఘాతం. భారతదేశంలో ఉన్న యువశక్తి మరేదేశంలోను లేదు. భారతదేశం జనాభా దేశాభివృద్ధికివరంగా భావించవచ్చు. ఇదే సందర్భంలో యువతను వ్యసనాలకు దూరంగా ఉంచాలి. యువతకు నాణ్యమైన విద్యనందించాలి. వారిలో నైపుణ్యాలను పెంచాలి. వారికి తగిన ఉపాధిఅవకాశాలను కల్పించాలి. నైపుణ్యత గల యువత వలన దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయి. జిడిపి వృద్ధిశాతం పెరుగుతుంది. పేదరిక నిర్మూలన, యువత నిర్మాణాత్మకమైన వైఖరిపై అభివృద్ధి ఆధారపడి ఉంది. భారతదేశంలో పేదరికం సమసి పోతున్నదని ఇటీవల ప్రధాని మోడీవివరించారు. దేశంలోని ప్రజల జీవన ప్రమాణాలు, వారి వ్యక్తిగత సందప పెరగాలి. ఆర్థిక అంతరాలు అంతరించాలి. అదే నిజమైన అభివృద్ధి.

# పొంచి ఉన్న దుష్ప్రచార ప్రమాదం

మేకిరి దామోదర్

ప్రపంచంలో ఎంతటి ఘనకార్యాన్నైనా తప్పుడు మార్గంలోనో, దుష్ప్రచారంతోనో సాధించలేం. వాస్తవాలు, మంచితనంతో అన్నిపనులూ సాధించవచ్చు. విజయాలను సంతోషంతో అపజయాలను ధీరత్వంతో స్వీకరించడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. అహంకారం, గర్వం తలకెక్కితే ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది. పాలకులు ఎప్పుడూ సేవలకులుగా నిబద్ధతను, చిత్తశుద్ధిని అలవర్చుకుంటే నాయకులయ్యేయోగ్యతకు అర్హులు. తప్పుడు సమాచారంతో వాస్తవాలను దాచడం, ఉద్దేశపూర్వక దుష్ప్రచారం, ఆర్థిక అసమానతలు, యుద్ధభయం, ప్రకృతివైపరీత్యాలు, కాలుష్యం, అనారోగ్యం, అశాంతిలాంటి వాటి మూలంగా ప్రపంచఆర్థిక, సామాజిక, జీవ మనుగడే పెనుప్రమాదంలో పడుతుందన్న ఆందోళనలో నేడు ప్రపంచంఉంది. ఎలాగైనా అధికారాన్ని, ఆధిపత్యాన్ని చెలాయించాలన్న దురాశ, చెడు ఆలోచనలు, దుష్ప్రచారాలు తాత్కాలికమైన రాజసాన్ని ఇస్తాయేమో! కానీ వాస్తవాలు తెలిసిపోయిన తర్వాత ఎంత గొప్పవారినైనా సర్వనాశనం చేస్తుందనేది మరిచిపోకూడదు. నిజం చెప్పులేసుకోకముందే, అ(బద్ధం) వాస్తవం ప్రపంచాన్ని చుట్టేస్తోందన్న సామెతలా సామాజిక మాధ్యమాలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయి. వీటిని కట్టడి చేయాలనే చర్చ కూడా జరుగుతుంది. నిజాయితీయే నిలబడుతుంది. వాస్తవాలే ఉనికికి ఊపిరి పోస్తాయనేది కఠినసత్యం. ప్రపంచంలో భారత్, అమెరికా, బ్రిటన్‌తోసహా పలుదేశాలలో ఎన్నికల వేళ దుష్ప్రచారంతో సమాజం చీలికలు పీలికలయ్యే ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆర్థిక నివేదిక ఈ మధ్యనే తాజాగా వెల్లడించింది. త్వరలో జరగబోయే భారత్, అమెరికా, బ్రిటన్లతో సహా ప్రపంచంలోని పలు దేశాలు ఎన్నికలకువెళ్లబోతున్నాయి. ఈసందర్భంగా ఆన్‌లైన్‌లో, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం, తప్పుడు సమాచార వ్యాప్తి పెరిగిపోతున్నదని, అది కొత్తగా ఎన్నికైన ప్రభుత్వాల అర్హతను, చట్టబద్ధతను శంకించడానికి దారితీస్తుందని ప్రపంచ ఆర్థిక నివేదిక హెచ్చరిస్తుంది. ఇలా వచ్చేరెండేళ్లలో ఎన్నికల వేళ దుష్ప్రచారం ఫలితంగా సమాజం భిన్నవర్గాలుగా చీలిపోవడమే అతిపెద్ద ముప్పుగా నివేదిక తెలిపింది. దీంతోపాటు అంటువ్యాధులు, అక్రమ, ఆర్థిక కార్యకలాపాలు, ఆదాయ అసమానతలు, కార్మిక, కొరతను స్వల్పకాలిక ముప్పుగా వర్గీకరించింది. వచ్చే పదేళ్లలో వాతావరణ వైపరీత్యాలను తీవ్ర ముప్పుగా డబ్ల్యుఈఎఫ్ నివేదిక పరిగణించింది. మొత్తం మీద ఎన్నికలవేళ దుష్ప్రచారం, ప్రకృతి ప్రకోపాలు, సమాజం భిన్న వర్గాలుగా చీలిపోవడం, సైబర్‌అభద్రత, దేశాలమధ్య సంఘర్షణలను ప్రపంచానికి ఎదురవుతున్న ఐదుస్వల్పకాలిక, దీర్ఘకాలిక ముప్పులుగా డబ్ల్యుఈఎఫ్ పరిగణిస్తుంది. ఇలా భారత్‌తోసహా రెండేళ్లలో ఎన్నికలు జరుగుతున్న దేశాలలో తప్పుడు సమాచారం ప్రభుత్వాల చట్టబద్ధతకు ఆశనిపాతంగా మారనుంది. ఈ కృత్రిమ మేధస్సు సృష్టించే తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్ లాంటి ప్రసార, ప్రచారాలనుగుర్తించడం చాలాకష్టంగా మారిందని, మైనార్టీ కమ్యూనిటీ నిర్దిష్ట సమూహాలను లక్ష్యంగా చేసుకుంటుందని కూడా నివేదిక హెచ్చరించింది. ఇప్పటికే తప్పుడు ప్రచార పరిపాలన ప్రభావం ఎంతగా ఉంటుందో వరల్డ్ ఎకనామిక్ ఫోరం వచ్చే రెండేళ్ల ముందే హెచ్చరించింది. ఆధునిక టెక్నాలజీకాలంలో దేనికి ప్రచారంఉంటే అదే గొప్పదనే భావన ఈ సమాజంలో ఉంటుంది. ఇలాంటి వేళ 'నిజం' కూడా ప్రతి రోజు ప్రచారంలో ఉంచాలి. లేకుంటే అబద్ధం నిజంగా మారి రాష్ట్రాన్ని, దేశాన్నేకాదు ప్రపంచాన్నే నాశనం చేస్తుంది.

# అగ్రరాజ్య బరిలో యువతకు అవకాశం లేదా?

వి.వి. వెంకటేశ్వర రావు

అగ్రరాజ్యమైన అమెరికా ఎన్నికలను పరిశీలిస్తేఅక్కడ వయస్సు పైబడిన వారే తప్ప యువతరం అగ్రపీఠాన్ని అధిరోహించే అవకాశాలు దగ్గరలో ఉన్నట్లు ఎక్కడా కనిపించడం లేదు. ప్రపంచదేశాలను శాసించే స్థాయిలో యువతరం ఎప్పుడు ఎదుగుతుందా అని ప్రపంచవ్యాప్తంగా ఎదురు చూస్తుంటే అందుకు భిన్నంగా అగ్రరాజ్యం ఎన్నికలు జరుగుతుండడం ఇప్పుడు ప్రధానమైన చర్చకు దారితీసింది. ఇదిలా ఉంటే పలుఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పీఠాన్ని అధిరోహించేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఎప్పుడు జరిగినా యావత్ ప్రపంచం ఎంతోఆసక్తిగా పరిశీలిస్తూ ఉంటుంది. ముఖ్యంగా శతృదేశాలపై అమెరికా నూతన అధ్యక్షుడు వ్యూహం ఎలాఉంటుందో అన్నఆందోళనతో ఒకరైతే ద్వైపాక్షిక సత్సంబంధాలుకొనసాగించడానికి సరికొత్త మార్గాలను అన్వేషించడానికి అమెరికా మిత్ర దేశాలు ఉవ్విళ్లూరుతుంటాయి. ప్రపంచ దేశాలను శాసించేలా కీలక నిర్ణయాలు తీసుకోవడంలో అగ్రరాజ్యానిదే పెద్దపీట. ఆ తరువాతే ఇతర దేశాలు అభిప్రాయాలుంటాయి. ఇటువంటి నేపథ్యంలోఅధ్యక్ష ఎన్నికలు మరింత కీలకం కానున్నాయి. దశాబ్దాల కాలంగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎప్పుడైనా, ఎవరైనా యువ నాయకుడు పోటీ చేస్తారా?లేదా? అనే విషయంలో ప్రపంచ దేశాలు ఎదురుచూస్తూనే ఉంటున్నాయి. కానీ ఎప్పటికప్పుడు ఆ ఎదురుచూపులు అడియాశలైపోతున్నాయి. తాగాజా అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో అభ్యర్థులు శరవేగంతో తమ గెలుపు ఓటములపై కసరత్తు ముమ్మరం చేశారు. అయోవా రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో గెలిచిన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు న్యూహ్యాంప్‌షైర్ రాష్ట్ర ప్రైమరీలోనూ మెజారిటీతో గెలవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ట్రంప్ వరుసగా రెండు రాష్ట్రాల్లో గెలిస్తే దేశాధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ నామినేషన్ ఆయన్నే వరించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ (డెమోక్రటిక్ పార్టీ)తో డొనాల్డ్ ట్రంప్ తలపడటం ఖాయమవుతుంది. అధ్యక్ష పదవికి బైడెన్ (81), ట్రంప్ (77) వంటి వృద్ధ సింహాలు తప్ప మరో గతి మెజారిటీ అమెరికన్ ఓటర్లు ఇప్పుడు మధనపడుతున్నారు. అధ్యక్ష పదవికి నామినేషన్ కోసం పోటీపడిన అభ్యర్థుల్లో ముగ్గురు ఇప్పటికే తప్పుకోవడంతో రిపబ్లికన్ పార్టీలో పోటీ అంతా ట్రంప్, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ మధ్యనే కేంద్రీకృతమైంది. భారత సంతతికే చెందిన మరో అభ్యర్థి వివేక్ రామస్వామి, న్యూజెర్సీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ, ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్‌లు బరి నుంచి వైదొలగిన సంగతి



తెలిసిందే. రామస్వామి, డిశాంటిస్‌లు ట్రంప్‌కు తన మద్దతు ప్రకటించారు. క్రిస్టీ మాత్రం మొదటి నుంచి ట్రంప్‌ను వ్యతిరేకించడంతో ఆయన మద్దతుదారులు నిక్కీ హేలీ వైపు మొగ్గుచూపించే అవకాశాలున్నాయి. ఇది ఇలాఉండగా, న్యూహ్యాంప్‌షైర్ గవర్నర్ సునును మద్దతు ఉన్న హేలీ ఆ రాష్ట్ర ప్రైమరీలో ట్రంప్‌నకు గట్టిపోటీ ఇవ్వనున్నారు. ఇక్కడ కూడా అయోవాలో మాదిరిగా ట్రంప్‌గెలిస్తే, పోటీ నుంచి తప్పుకోవలసిందిగా హేలీపై ఒత్తిడి పెరగడం ఖాయమనిపిస్తోంది. న్యూహ్యాంప్‌షైర్‌లోని కుగ్రామం డిక్స్ విల్‌నాచ్‌లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో హేలీయే గెలుపొందారు. ఆ గ్రామంలోని మొత్తం ఆరుగురు ఓటర్లు హేలీకే ఓటు వేశారు. వీరిలో నలుగురు రిపబ్లికన్ పార్టీ ఓటర్లుగా నమోదు కాగా, మిగిలిన ఇద్దరు తటస్థ ఓటర్లు, ఆరుగురు ఓటర్ల పోలింగ్ ప్రక్రియ కవరేజికి 60 మందికిపైగా విలేకరులు హాజరయ్యారు. సాండర్స్ చాలా పాతవాడు. అలాగే బిడెన్ కూడా. ట్రంప్ కూడా. అమెరికా 2024 సార్వత్రిక అధ్యక్ష ఎన్నికలకు ఇద్దరు రిపబ్లికన్ అభ్యర్థులు తమ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ఉండేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అధ్యక్షుడు జోబిడెన్ డెమొక్రాటిక్ పార్టీ ఊహాత్మక నామినీగా ఉండగా, అనేకమంది మూడవ పార్టీ ఆశావహులు పోటీలో చేరారు. మాజీఅమెరికా అధ్యక్షుడిగా విధులు నిర్వర్తించిన డొనాల్డ్ ట్రంప్ నాలుగు వేర్వేరు క్రిమినల్ కేసుల్లో తన నేరారోపణలను ఎదుర్కొంటున్నారు. మాజీ అమెరికన్ అధ్యక్షుడికి రిపబ్లికన్‌లలో తన ప్రజాదరణను పెంచుకోవడానికి అలాగే అవసరమైన నిధులను సేకరించడానికి తన శక్తులను వాడుకుంటున్నారు. మళ్లీ ఎన్నికైతే ట్రంప్ తన శత్రువులపై ప్రతీకారం తీర్చుకుంటానని ప్రమాణం చేశారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రతాచర్యలతో ఇమ్మిగ్రేషన్ విధానాలను విధించడం వంటి ఇతర భారీ మార్పులను తీసుకువస్తానని ట్రంప్ వాగ్దానంచేశాడు. ఒబామా కేర్‌హెల్త్ ఇన్సూరెన్స్‌ను తొలగిస్తామని, చైనాతో వాణిజ్యంపై కఠిన ఆంక్షలు విధిస్తామని కూడా ట్రంప్ అమెరికా ప్రజలకు హామీ ఇస్తున్నారు. జో బిడైన్ ఇప్పటికే ఆయన అమెరికా అధ్యక్షపీఠంపై ఉన్నారు. ట్రంప్‌ను ఓడించగల ఏకైక డెమోక్రాటిక్ అభ్యర్థి అతనేనని బిడెన్ మిత్రపక్షాలు చెబుతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి పాశ్చాత్య ప్రభుత్వాలు ప్రతిస్పందనకు బిడెన్ నాయకత్వం వహించారు. మాస్కోను మంజూరు చేయడానికి కైవ్‌కు మద్దతు ఇవ్వడానికి మిత్రదేశాలను ఒప్పించగలిగారు. గాజాలోని హమాస్ మిలిటెంట్‌లతో తలెత్తిన వివాదంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలబడ్డారు. అయినప్పటికీ పాలస్తీనా భూభాగంలో కాల్పుల విరమణ కోసం పిలుపునిచ్చేందుకు విఫలమైనందుకు అతను తన పార్టీలోని కొంత మంది నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. అమెరికా పారిశ్రామిక ఉత్పత్తిని పెంచడానికి భారీ ఆర్థిక ఉద్దీపన కార్యక్రమాన్ని చేపట్టారు. అవస్థాపన ఖర్చు ప్యాకేజీల ద్వారా ముందుకు వచ్చారు. అయినప్పటికీ అతను ఓటర్ల నుండి ఆశించినంతగా గుర్తింపు పొందలేకపోయారు. బిడెన్ ఇమ్మిగ్రేషన్ పాలసీని నిర్వహించడం రిపబ్లికన్లతోపాటు డెమొక్రాట్‌ల నుండి పెద్ద ఎత్తున విమర్శలకు దారితీసింది. అతని పరిపాలనలో అమెరికా, మెక్సికో సరిహద్దు వద్ద వలసదారులు రికార్డుస్థాయికి చేరుకున్నారు.

# ప్రచార కార్యక్రమాల్లో పిల్లలను ఉపయోగించొద్దు




## పార్టీలకు ఇసి హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశంలో ఎన్నికల సందడి నెలకొంది. రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కోనాల్సి ఉంది. మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయి. మే చివరి వారం నాటికి కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మంగా తీసుకుంటోన్నాయి. అన్ని పార్టీలు, వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఎన్డీఎ, ఈ సారి గద్దెనెక్కడానికి ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. దీనికి అనుగుణంగా వ్యూహ, ప్రతివ్యూహాలను రూపొందించుకుంటోన్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ కొత్త మార్గదర్శకులను విడుదల చేసింది. ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలను వినియోగించుకునే రాజకీయ పార్టీలకు హెచ్చరికలను జారీచేసింది. మైనర్ బాలురు/బాలికలతో ఎన్నికల ప్రచారం చేసే రాజకీయ పార్టీలు గానీ, వాటి తరపున పోటీ చేసే అభ్యర్థులపై గానీ కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపింది. ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్‌షో, ఇంటింటికీ తిరగడం, తమకు అనుకూలంగా నినాదాలు చేయడం, పోస్టర్లు, పామ్ ప్లేట్లను పంచడం వంటి ప్రచారాలు లేదా దానికి సంబంధించిన కార్యక్రమాల్లో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని ఇసి అన్ని రాజకీయ పార్టీలు/అభ్యర్థులకు సూచించింది. తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థులు పిల్లలను ఎత్తుకోవడం, తమ వాహనాల్లో తిప్పడాన్ని కూడా నిషేధించినట్లు ఇసి తెలిపింది. అలా చేయడం మార్గదర్శకాల ఉల్లంఘన కిందికి వస్తుంది. ఒక రాజకీయ పార్టీ లేదా అభ్యర్థికి అనుకూలంగా పాటలు, పద్యాలు పాడడం, డాన్స్ చేయడం, అనుకూలంగా మాట్లాడడం వంటివీ ప్రచారం కిందకే వస్తాయి.

# వివాదంలో యుకె ప్రధాని రిషి సునాక్

## కాంట్రాక్టులన్నీ మామకు కట్టబెడుతున్నాడన్న ఆరోపణలు




**లండన్, ఫిబ్రవరి 5:** యుకె ప్రతిపక్ష లేబర్ పార్టీ పలు మీడియా సంస్థలు బాంబు పేల్చాయి. భారత్‌కు చెందిన రెండవ అతిపెద్ద ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ యుకెలో వృద్ధి సాధించేలా, అందుకు తాను సహాయం చేయడంపై సంతోషంగా ఉన్నట్లు ఆ దేశ వాణిజ్య శాఖ మంత్రి లార్డ్ డొమినిక్ జాన్సన్ అన్నారని, అందుకు ఊతం ఇచ్చేలా కొన్ని ఫొటోల్ని, పలు కీలక డాక్యుమెంట్లను బహిర్గతం చేశాయి. ఇంతకి ఆ ఫొటోలు ఎవరివి? ఆ డాక్యుమెంట్లలో ఏముంది? లేబర్ పార్టీ విడుదల చేసిన డాక్యుమెంట్లలో యుకెలో ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్ట్‌లు ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలంటే అందుకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు ఇవ్వడంతోపాటు బిడ్డింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. అవేం లేకుండా నేరుగా యుకె ప్రభుత్వం ఇన్ఫోసిస్‌కు ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్ట్‌లను అప్పనంగా కట్టబెడుతున్నాయని ప్రతిపక్ష పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. యుకెలో 750 మిలియన్ పౌండ్‌ల విలువైన కాంట్రాక్ట్‌ను రిషిసునాక్, ఆయన భార్య,ఇన్ఫోసిస్‌కో ఫౌండర్ నారాయణమూర్తి కుమార్తెకు వాటాలున్న ఇన్ఫోసిస్‌కు అప్పగించే ప్రయత్నం చేస్తున్నట్లు మీడియా సంస్థలు జరిపిన అంతర్గత విచారణలో తేలినట్లు పేర్కొన్నాయి. ఇటీవల 750 మిలియన్ పౌండ్‌ల కంటే ఎక్కువ విలువైన యుకె ప్రభుత్వ కాంట్రాక్టులను పేరున్న ఐటి కంపెనీలకు అందించేలా రిషిసునాక్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన జాబితాలో ఇన్ఫోసిస్ ఉన్నట్లు సమాచారం. అంతేకాదు ఇంటెలిజెంట్ ఆటోమేషన్ అని పిలవబడే కాంట్రాక్ట్‌ను ఎస్‌హెచ్‌ఎస్ షేర్డ్ బిజినెస్ సర్వీసెస్ అనే సంస్థ యుకెలో 250 మిలియన్ పౌండ్ల కాంట్రాక్ట్‌ను 25 ఐటి కంపెనీలకు అప్పగించినట్లు, వాటిల్లో భారత్ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ ఉన్నట్లు లేబర్ పార్టీ విడుదల చేసిన ఆ డాక్యుమెంట్లలో ఉంది.

రిషి సునాక్ ప్రభుత్వ ఫైనాన్షియల్ కండక్ట్ అథారిటీ విభాగానికి ఐటి సేవలు అత్యవసరం. ఇందుకోసం 562.5 మిలియన్ల విలువైన కాంట్రాక్ట్ కోసం 62 సంస్థలు పోటీ పడ్డాయి. వాటిల్లో ఇన్ఫోసిస్ ఉన్నట్లు సమాచారం. ఇవన్నీ ఫ్రేమవర్క్ అగ్రిమెంట్ కిందకి వస్తాయి. అంటే టెండరింగ్ లేకుండా ప్రభుత్వ సంస్థలు నేరుగా కాంట్రాక్టులను ప్రైవేటు సంస్థలకు ఇచ్చేందుకు అనుమతిస్తాయి.

ఇక యుకె ప్రభుత్వం నుంచి కాంట్రాక్ట్‌లు పొందినందుకు ఎలాంటి చెల్లింపులు జరపలేదని, ట్యాక్స్ చెల్లించే అవకాశం ఉందని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఎఫ్‌సిఎ ప్రతినిధులు మాత్రం తాజా డిజిటల్ సర్వీసెస్ ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ప్రకారం కుదుర్చుకున్నవే తప్ప మేం ఇంకా ఎవరికి ఎలాంటి కాంట్రాక్టులను ఇవ్వలేదని చెప్పారు. పైన పేర్కొన్నట్లుగా 750 మిలియన్ల పౌండ్ల ప్రభుత్వ కాంట్రాక్ట్‌ను ఇన్ఫోసిస్‌కు అప్పగించే సమయంలో యుకె వాణిజ్య శాఖ మంత్రి లార్డ్ డొమినిక్ జాన్సన్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు లేబర్ పార్టీ విడుదల చేసిన డాక్యుమెంట్లలో హైలైట్ చేసింది. తమ దేశంలో ఇన్ఫోసిస్ వృద్ధి సాధించేందుకు తన వంతు చేస్తున్న సహాయంపై జాన్సన్ సంతోషం వ్యక్తం చేసినట్లు విమర్శలు కురిపిస్తుంది. అంతేకాదు, యుకెలో ఇన్ఫోసిస్ బిజినెస్ పరంగా తన వల్ల ఎంత మేరకు లాభం చేకూరుతుందో అంత చేయాలని ఇన్ఫోసిస్ ప్రతినిధులు జాన్సన్‌తో చెప్పారని పేర్కొన్నాయి. యుకెలో వ్యాపార వ్యవహారాలకు సంబంధించిన అంశంలో భారత్‌లోని ఇన్ఫోసిస్ ప్రధాన కార్యాలయంలో బెంగళూరులో యుకె వాణిజ్య శాఖ మంత్రి డొమినిక్ జాన్సన్ ఆ సంస్థ ప్రతినిధులతో భేటీ అయిన ఫొటోల్ని విడుదల చేసింది. ఈ అంశంపై ఇన్ఫోసిస్, అటు రిషి సునాక్‌లు స్పందించాల్సి ఉంటుంది.

## మాజీ ప్రధాని అయినా..

# జైల్లో పనిచేయాల్సిందే!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5:** మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆయనకు పలు కేసులలో యేళ్లకొద్దీ శిక్షలు పడుతున్నాయి. మాజీ ప్రధాని కావడంతో హై ప్రొఫైల్ హోదా కల్పించారు. అయినా సరే, ఆయన జైల్లో పనులు చేయాల్సి ఉంటుందని అంతర్జాతీయ వార్తా కథనాల్లో వెల్లడయింది. అధికారిక రహస్యపత్రాలదుర్వినియోగం కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్, ఆయన సన్నిహితుడు, విదేశాంగ శాఖ మాజీ మంత్రి షా మహమ్మద్ ఖురేషికి పదేళ్ల జైలు శిక్ష పడింది. వారిద్దరూ ప్రస్తుతం రావల్పిండిలోని అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న అడియాలా జైల్లో ఉన్నారు. వారికి హైప్రొఫైల్ హోదా ఉండటంతో మిగతా ఖైదీల నుంచి విడిగా ఉంచుతారు. జైలు మాన్యువల్ ప్రకారం వారికి రెండు జతల యూనిఫాం కూడా ఇచ్చారు. అయితే మిగతా కేసుల్లో ఇమ్రాన్‌పై విచారణ జరుగుతుండటంతో ప్రస్తుతం ఆయన యూనిఫాం ధరించాల్సిన అవసరం లేదు. కానీ వీరిద్దరూ జైలు ప్రాంగణంలో పనిచేయాల్సి ఉంటుందని రాతపూర్వక ఆదేశాలు ఉన్నాయి. సంబంధిత వర్గాల ప్రకారం మిగతా వారిలా హైప్రొఫైల్ ఖైదీలను తోటపని, వంటపని, కర్మాగారాలు, ఆసుపత్రుల్లో పని చేయించరు. వారు మెయింటెనెన్స్ విభాగంలో లేక జైలు అధికారులు అప్పగించిన మిగిలిన పనులు చేస్తుంటారు. వారి హోదా ప్రకారం వారి ఆహారాన్ని వారే తయారుచేసుకునే వెసులుబాటు ఉంది. ఇమ్రాన్‌తోపాటు ఆయన భార్య బుష్రా బీబీ కూడా జైలు శిక్ష ఎదుర్కొంటున్నారు. తోషఖానా కేసులో వీరిద్దరికి 14 యేళ్ల శిక్ష పడగా నిబంధనలకు విరుద్ధంగా వివాహం చేసుకున్నారన్న ఆరోపణలకు సంబంధించి తాజాగా మరో యేడేళ్ల జైలు శిక్ష పడింది.

# హెచ్-4 వీసాదారులకు శుభవార్త

## 'వర్క్ ఆథరైజేషన్' బిల్లు ఆమోదానికి గ్రీన్ సిగ్నల్!




**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** అమెరికాలో హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరటనిచ్చే కీలక బిల్లును త్వరలో సెనెట్ ఆమోదించనుంది. దీంతో సుమారు లక్ష మందికి లబ్ధి చేకూరనుంది. ఆదివారం అమెరికన్ సెనెట్‌లో రిపబ్లికన్‌లు, డెమోక్రాట్‌ల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల్లో 'జాతీయ భద్రతా ఒప్పందానికి' ఆమోదం తెలిపేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. హెచ్-1బి వీసాదారులు జీవిత భాగస్వాములు, 21 యేళ్లలోపు వయసున్న వారి పిల్లలు ఉద్యోగం చేసుకోవడానికి వీలుగా హెచ్-4 వీసాలు జారీచేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్, ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి యేడాది సమయం పడుతుంది. దీనివల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి హెచ్-4 వీసాలు జారీ చేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్, ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి యేడాది సమయం పడుతుంది. దీని వల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి హెచ్-4 వీసాదారులకు 'ఆటోమేటిక్‌గా వర్క్ ఆథరైజేషన్' కల్పించేలా రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలపనున్నట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగా తీసుకొస్తున్న బిల్లు మన దేశాన్ని బలోపేతం చేయడంతో పాటు సరిహద్దులను సురక్షితం చేస్తుంది. చట్టబద్ధంగా వలసలకు అవకాశం కల్పిస్తుంది' అని బైడెన్ తెలిపారు. 'ఈ విధానం కింద యేటా 18 వేల మందికి ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డులను జారీచేస్తారు. ఐదేళ్లలో సుమారు 1,58,000 మందికి లబ్ధి కలుగుతుంది. అలాగే యేడాదికి 25వేల మంది కె-1, కె-2, కె-3 వలసేతర వీసా ఉన్నవారితో పాటు, లక్ష మంది హెచ్-4 వీసాదారులకు తమ జీవిత భాగస్వామి పనిచేసే ప్రాంతంలో ఉద్యోగం చేసే అవకాశం లభిస్తుంది' అని వైట్‌హౌస్ వెల్లడించింది. హెచ్-4 వీసా కలిగిన వారు ఉద్యోగాలు చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తూ 2015లో ఒబామా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందఇ. దీంతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగి ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన వారికి ఆర్థికంగా కొంత ఊరట లభించింది. ఈ వీసాలు పొందిన వారిలో ఎక్కువగా భారతీయ మహిళలే ఉన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిపై ఆంక్షలు విధించారు. దీంతో వివిధ రంగాల్లో నిపుణులైన భారతీయులు ఉద్యోగావకాశాలు కోల్పోయారు.

# యుపిలో ఘోర రోడ్డు ప్రమాదం

## జవాన్‌సహా ఆరుగురు మృతి

**లక్నో, ఫిబ్రవరి 5:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ దేహత్‌లో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బిఎస్‌ఎఫ్‌కు చెందిన జవాన్‌సహా ఆరుగురు మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడగా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సమాచారం మేరకు.. కాన్పూర్ దేహత్‌లోని సికింద్రాలోని సందల్‌పూర్ రహదారిపై జగన్నాథ్‌పూర్ గ్రామ సమీపంలో సోమవారం వేకువజామున స్విఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కారులో ఆరుగురు మృతిచెందగా.. ఇద్దరు చిన్నారులు సురక్షితంగా బయటపడ్డారు. ఔరయా జిల్లాకు చెందిన వీరంతా మధ్యప్రదేశ్‌లో భింద్‌లోని ఫుప్‌గావ్‌లో తిలక్ వేడుకలో పాల్గొని.. తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# లక్నో జైలులో 63 మందికి హెచ్‌ఐవి!

**లక్నో, ఫిబ్రవరి 5:** ఉత్తరప్రదేశ్‌లోని లక్నో జిల్లా జైలులో కలకలం రేగింది. శిక్ష అనుభవిసునతన్న 63 మంది ఖైదీలకు హెచ్‌ఐవి పాజిటివ్‌అని నిర్ధారణ అయింది. డిసెంబరులో నిర్వహించిన పరీక్షల్లో 36 మందికి ఈ వైరస్‌సోకినట్లు తేలగా తాజాగా ఆ సంఖ్య మరింతపెరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే వైరస్ వ్యాప్తికి గల కారణాలపై స్పష్టత కొరవడిందని వీరిలో చాలామందికిడ్రగ్స్ తీసుకునే అలవాటు ఉందని, వాటిని శరీరంలోకి ఎక్కించుకునే క్రమంలో ఒకరు ఉపయోగించిన సిరంజిని మరొకరు వాడటంవల్లే ఈవైరస్ వ్యాపించిందని ప్రాథమిక అంచనావేసారు. వీరందరికి ముందే హెచ్‌ఐవి ఉందని, ఈజైలులోకి వచ్చిన తర్వాత ఎవరికీ సంక్రమించలేదన్నారు. బాధితులందరికీ లక్నోలోని ఒక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఈజైలులో ఇంతపెద్ద మొత్తంలో హెచ్‌ఐవికేసులు బయటపడటం ఇదే తొలిసారి. దీనికి గల కారణాలనుగుర్తించేందుకు ప్రత్యేకంగా దర్యాప్తుచేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కసారిగా భారీ సంఖ్యలోకేసులు నమోదు కావడంతో ఇక్కడ మిగిలినఖైదీల ఆరోగ్యభద్రతపై ఆందోళన వ్యక్తం అవుతోంది. కేసుల సంఖ్య పెరగకుండా వైద్య ఆరోగ్యశాఖ సూచనమేరకు నియంత్రణ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# నా అరెస్టులో రాజ్‌భవన్ ప్రమేయం ఉంది

## హేమంత్ సోరెన్



**రాంచీ, ఫిబ్రవరి 5:** జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇడి తనను అరెస్టు చేయడంలో గవర్నర్ ప్రమేయం కూడా ఉందని ఆరోపించారు. చంపయ్ సోరెన్ నేతృత్వంలోని ప్రభుత్వ బలపరీక్షలో పాల్గొనడానికి హేమంత్ సోరెన్‌కు కోర్టు అనుమతించింది. ఈ క్రమంలో ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ, తన అరెస్టును భారత ప్రజాస్వామ్యంలో నల్లఅధ్యాయం అని అన్నారు. భూ కుంభకోణంతో తనకు సంబంధం ఉందని నిరూపించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హేమంత్ సోరెన్ సవాలు విసిరారు. చట్టాన్ని దుర్వినియోగం చేయడం ఎలాగో వారి నుంచి నేర్చుకోవాలని కేంద్రాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు. నేరం రుజువైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. తన అరెస్టుకు 2022 నుంచి కుట్ర చేస్తున్నారని చెప్పారు. 'మేము ఇంకా ఓటమిని అంగీకరించలేదు. నన్ను కటకటాల వెనక్కి నెట్టి విజయం సాధించగలమని భావిస్తే, జార్ఖండ్‌లో ప్రతి మూలలో గిరిజనులు, దళితులు తమ ప్రాణాలను అర్పించడానికి సిద్ధంగా ఉన్నారు' అని హేమంత్ సోరెన్ అన్నారు. కేంద్రం 2019 తర్వాత స్కామ్‌లను మాత్రమే చూస్తోంది.

2000లలో జరిగిన స్కామ్‌లను చూడలేరు. గిరిజనులు రాష్ట్రాలకు చీఫ్‌లుగా, ఐఎఎస్ లేదా ఐపిఎస్ కావాలని కేంద్రం కోరుకోవడం లేదు. గిరిజన నాయకుల ప్రభుత్వాల కాలవ్యవధిని శాంతియుతంగా పూర్తి చేయనివ్వరు. నాకు అలాంటి పరిస్థితే ఎదురవుతోంది' అని హేమంత్ సోరెన్ అన్నారు. భూ కుంభకోణం కేసులో జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టు చేసింది. దీంతో జెఎంఎం, కాంగ్రెస్ ఆర్జేడీ సంకీర్ణ కూటమి తరపున హేమంత్ సోరెన్ సన్నిహితుడు చంపయ్ సోరెన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేశారు.

# పాక్‌లో పోలీస్‌స్టేషన్‌పై టెర్రరిస్టుల దాడి

## 10 మంది పోలీసులు మృతి



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5:** పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. సార్వత్రిక ఎన్నికలకు మూడు రోజుల ముందు పోలీసులే లక్ష్యంగా దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో సుమారు 10 మంది పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. డేరా ఇస్మాయిల్‌ఖాన్‌లోని చోడ్వాన్ పోలీసు స్టేషన్‌పై ఉగ్రవాదులు సోమవారం దాడి చేశారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో పోలీసుస్టేషన్‌లోకి ప్రవేశించిన టెర్రరిస్టులు.. విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో దాదాపు 10 మంది పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉగ్రవాదులు పోలీసు స్టేషన్‌లోకి ప్రవేశించిన తర్వాత హ్యాండ్ గ్రెనేడ్లను ఉపయోగించినట్లు స్థానిక అధికారులను ఉటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. దీని వల్లనే ఎక్కువ నష్టం వాటిల్లినట్లు పేర్కొంది.

## 28 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు

# అవివాహిత పిటిషన్‌ను కొట్టేసిన ఢిల్లీ కోర్టు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** తన 28 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించాలని ఓ అవివాహిత వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం కొట్టేసింది. '28 వారాల పిండంలో ఎలాంటి అసాధారణ లోపాలు లేవు. ఇలాంటి భ్రూణహత్యలను అనుమతించలేము' అని ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ ఆదేశాలు వెలువరించారు. పిండాన్ని తొలగించేందుకు చట్టబద్ధంగా 24 వారాలలోపే అనుమతి ఉండడంతో ఆమె 28 వారాల పిండాన్ని తొలగించడానికి వైద్యులు నిరాకరించారు. దీంతో మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం తన 28 వారాల గర్భాన్ని అబార్షన్ చేసుకోవడానికి అనుమతించాలని ఆ యువతి హైకోర్టును ఆశ్రయించింది. ఆమెతరపు న్యాయవాది అమిత్ మిశ్రా మాట్లాడుతూ గర్భం దాల్చిన విషయం ఆమెకు తెలియదని, జనవరి 25న ఆమె 27 వారాల గర్భవతి అని తెలిసిందనిచెప్పారు. యువతి అవివాహితురాలని, ఆమె గర్భం దాల్చిన విషయం ఆమె కుటుంబంలో ఎవరికీ తెలియదని, పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. మహిళ మానసిక, శారీరక స్థితితో పాటు పిండం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ని వైద్య పరీక్షలకు ఆదేశించాలని ఆయన కోర్టును కోరారు. దీనిపై కోర్టు ఆదేశాలు వెలువడనున్నాయి.

# జిఎస్టీ బకాయిల చెల్లింపులపై లోక్‌సభలో రగడ

## కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్, కాంగ్రెస్ ఎంపి అధీర్‌రంజన్ మధ్య వాగ్వాదం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, కాంగ్రెస్ ఎంపి అధీర్‌రంజన్ చౌధరి మధ్య మాటల యుద్ధంచోటుచేసుకుంది. జిఎస్టీ వాటాను విడుదల చేయకుండా బిజెపియేతర పార్టీ పాలిత రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని అధీర్ విమర్శించారు. దక్షిణ భారతదేశంపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.దీనిపై సీతారామన్ స్పందిస్తూ.. ఆర్థిక సంఘం సిఫార్సు మేరకే నిధులు విడుదలవుతాయని, ఇష్టానుసారం కుదరదని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఎంపి ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక సామర్థ్యంపై లోకసభలో సోమవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధీర్ రంజన్ మాట్లాడుతూ.. బిజెపియేతర పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీనికి కర్ణాటకే ఉదాహరణ అని చెప్పారు.

అక్కడ బిజెపి అధికారంలో ఉన్నంతవరకు ఎప్పటికప్పుడు జిఎస్టీ చెల్లింపులు చేసేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయినప్పటి నుంచి ఆ ప్రస్తావనే లేదని విమర్శించారు. 2024 మధ్యంతర బడ్జెట్‌లోనూ కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. నిధుల విడుదల చేయకపోవడంతో 15వ ఆర్థిక సంఘం కింద ఆ రాష్ట్రానికి రూ.11 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సభకు వివరించారు. దీనిపై బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు ధర్నా కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.

దీనిపై సీతారామన్ స్పందిస్తూ.. తన ఇష్టప్రకారం కాకుండా ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే నిధుల కేటాయింపు జరుగుతుందని అధీర్ అర్థం చేసుకోవాలన్నారు. ఎస్‌జిఎస్‌టి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికే చెల్లుతుందని, సిజిఎస్టీ మాత్రం ఆర్థిక సంఘం సలహా మేరకు విభజిస్తామని చెప్పారు.

జిఎస్టీ వాటా విడుదలలోనూ దాని సిఫార్సులే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అంతేతప్ప ఎలాంటి రాజకీయాలకు తావుందని స్పష్టం చేశారు. 'ఆరు నెలల క్రితం వరకు కర్ణాటకలో అంతా సజావుగా సాగిందని అధీర్ చెబుతున్నారు. అందులో తప్పేముంది. చేయాల్సిన వాటిపై కాకుండా.. వేరే వాటిపై ఖర్చు చేసి.. బకాయిలు రాలేదంటే ఎలా? మీరే తప్పుచేసి.. దానిని కేంద్రంపై నెట్టివేయడం సరికాదు' అని ఘాటుగా సమాధానమిచ్చారు. మధ్యమధ్యలో అధీర్ రంజన్ కలగజేసుకుంటుండగా.. 'ఆర్థిక సంఘం చెప్పనిదే నేనేం చేయలేను. నాకు విచక్షణ లేదనుకోవద్దు.. ఇంకేమైనా కావాలనుకుంటే ఆర్థిక సంఘంతో మాట్లాడుకోండి' అంటూ కోపంగా తన సీట్లో కూర్చుండిపోయారు.

# బలపరీక్ష నెగ్గే వ్యూహాలతో ఢిల్లీకి బీహార్ సిఎం!



**పాట్నా, ఫిబ్రవరి 5:** తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టిన నితీష్‌కుమార్ ఈనెల 12వ తేదీ బలపరీక్షకు సిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగానే ఆయన ఏడో తేదీ ప్రధాని నరేంద్ర మోడీతోపాటు హోంమంత్రి అమిత్‌షా, పార్టీ అగ్రనేత జెపినడ్డాలను కలిసేందుకు ఢిల్లీకి వెళుతున్నారు. కొత్తగా వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం 12వతేదీ బీహార్ అసెంబ్లీలో బలపరీక్షలో నెగ్గాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లి అగ్రనేతలను కలుస్తారు. రెండు రోజులపాటు ఆయనదేశరాజధానిలోనే ఉంటారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినతర్వాత మొదటిసారిగా నితీష్ మోడీని కలిసేందుకు వెళుతున్నారు. 12వ తేదీ బలపరీక్షకోసమే ఆయన ప్రధానిమోడీ, ఇతర బిజెపి అగ్రనేతలను కలుస్తారని తెలుస్తోంది. ఇద్దరు డిప్యూటీ సిఎంలు సామ్రాట్‌చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు కూడా ఇప్పటికే ఢిల్లీలో మకాంవేసి ఉన్నారు. ప్రధానిని కలిసిన వెంటనే రాష్ట్ర బిజెపి చీఫ్‌కూడా అయన సామ్రాట్‌చౌదరి మాట్లాడుతూ ఆర్జేడి ఎమ్మెల్యేల కొనుగోలుకు ఉపక్రమిస్తోందని ఆరోపించారు. బలపరీక్షలో తమ కూటమి నెగ్గకుండా కుట్రలు చేస్తోందని విమర్శించారు. అయితే అలాంటివేమీ కుదరవని చెపుతూ మాజీ సీఎం జితన్‌రామ్ మాంజీ కూడా తమకే మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఎన్డీయే ఇప్పటికే తమకు 128 మంది ఎమ్మెల్యేల మద్దతున్నదని గవర్నర్‌కు లేఖ ఇచ్చామని, మ్యాజిక్ ఫిగర్ కేవలం 122 మాత్రమేనని సామ్రాట్‌గుర్తుచేసారు. మెజార్టీ ఉన్నపుడు మాకు కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు అవసరం లేదని అన్నారు.

# రాజ్యసభ ఎంపిగా ప్రమాణం చేయలేకపోయిన ఆప్ నేత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** జైలుఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ సోమవారం రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆయన ప్రమాణానికి నిరాకరించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రివిలెజ్ కమిటీ ఆయనపై విచారణ జరుపుతోందని ఈ సందర్భంగా ధన్‌ఖడ్ వెల్లడించారు. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో సంజయ్ సింగ్ అరెస్టయిన విషయం విదితమే. అయితే ఆయన్ను ఆప్ మరోసారి రాజ్యసభఎంపీగా నామినేట్ చేసింది. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసేందుకు, పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యేందుకు తనకు ఏడు రోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఫిబ్రవరి ఒకటిన సంజయ్, ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. తర్వాత తన పిటిషన్‌ను వెనక్కి తీసుకొని ప్రమాణ స్వీకారానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అందుకు కోర్టు అంగీకరించింది. జైలు అధికారులు పార్లమెంట్‌కు తీసుకువెళ్లాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రమాణ స్వీకారం కోసం వచ్చిన ఆయనకు నిరాకరణ ఎదురైంది. సంజయ్‌తో పాటు ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్, నారాయణ్ దాస్ గుప్తా ఆప్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయ్యారు.

# సెర్చ్ కమిటీలకు కసరత్తు చేస్తున్న సర్కార్

## మొదలైన యూనివర్శిటీ ఇసి కమిటీలు

## నేడు, రేపటితో ముగియనున్న ఇసి సమావేశాలు

## 12 వరకు విసిల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే యూనివర్సిటీల్లోని వీసీల నియామకం కోసం ప్రొఫెసర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 27న జారీ చేసింది. ఈ నెల 12 వరకు వీసీల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు. అయితే వీసీల నియామకానికి సంబంధించి సెర్చ్ కమిటీని ఏర్పాటు చేస్తారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్రూటీని నిర్వహించి వారిలో అర్హత ఉన్న వారి లిస్టును విద్య శాఖ ఉన్నతాధికారులు ఫైనల్ చేస్తారు. ఫైనల్ చేసిన లిస్టును పరిశీలించి ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ అర్హులైన వారిలో నుంచి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. సెర్చ్ కమిటీ సిఫారసు చేసిన పేర్లతో గవర్నర్‌కి ప్రతిపాదనలను పంపిస్తారు. ప్రభుత్వం గవర్నర్‌కి పంపిన లిస్టులోని ముగ్గురి పేర్లలో ఒకరిని వీసీగా నియమించే అవకాశం ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం జారీ చేసిన 10 యూనివర్సిటీలకు సంబంధించిన వీసీల నియామకం కోంస సెర్చ్ కమిటీలను ఎంపిక చేయనుంది. సెర్చ్ కమిటీలో యూనివర్సిటీకి చెందిన నామినీ ఒకరు, యూజీసీకి చెందిన నామినీ ఒకరు, ప్రభుత్వ నామినీ ఒకరు మొత్తం ముగ్గురు సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురిలో యూజీసీ నుంచి 10 యూనివర్సిటీలకు ఒక్కో నామినీని నియామించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం యూజీసీకి లేఖ రాయనుంది. ప్రభుత్వ నామనీని తామే నియమిస్తుంది. ఇక మిగిలింది యూనివర్సిటీ నామినీ. అందులో భాగంగా యూనివర్సిటీ నామినీని ఎంపిక చేయడం కోసం యూనివర్సిటీల ఈసీలను సమావేశ పరచడం ప్రారంభించింది. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో వర్సిటీల వీసీ మీటింగ్‌లు జరిగినట్టు తెలిసింది. మహాత్మాగాంధీ, కాకతీయ, పాలమూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీల ఈసీలు జరిగాయి. నేడు(మంగళవారం) ఓయూ, జేఎన్‌టీయూ ఈసీలు జరగనున్నాయి. ఎల్లుండి (బుధవారం) శాతవాహన, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జేఎన్ఏఎఫ్ఏయూలకు చెందిన ఈసీల మీటింగ్ జరగనుంది.

జనవరి 27న విసిల నియామక నోటిఫికేషన్ జారీ రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల ఉప కులపతుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది మే నెలలో ప్రస్తుతం కొనసాగుతున్న వీసీల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో యూనివర్సిటీల్లో వీసీల నియామకానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభించడం కోసం జనవరి 27న ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వీసీల నియామకం కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతావాహన, పాలమూరు, తెలంగాణ, పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్‌టీయూ హైదరాబాద్, జేఎన్ఏఎఫ్ఏయూలు. వీసీలుగా కావాలనుకునే వారు ఫిబ్రవరి 12వ తేది సాయంత్రం 5 గంటల వరకు తమ దరఖాస్తులను సచివాలయంలోని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కార్యాలయానికి రిజిస్టర్ పోస్టు చేయాలని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.



# ఖమ్మం మెడికల్ కళాశాల భవననిర్మాణాలకు రూ. 108 కోట్లు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## పనితీరును పరిశీలించిన మంత్రి

**ఖమ్మం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచి ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా మంత్రి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, కళాశాల స్థలం, వసతుల కల్పనలను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి, వైద్యాధి కారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆస్పత్రికి దగ్గరగా ఉందని, నూతన కలెక్టరేట్ నిర్మాణం జరిగి నందున, అప్పుడు పాత కలెక్టరేట్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం జరు గుతున్న దని ఆయన తెలిపారు. భవిష్యత్తులో 2వ సంవత్సరం మరో 100మంది విద్యార్థులు రానున్నట్లు వసతుల దృష్ట్యా భవిష్యత్తు అవసరాలకు అనుకూలంగా ఉందా...? లేదా...? అధికారులు పరిశీలన చేయలన్నారు. రూ. 108కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి వివిధ భవనాలు వస్తాయని, వాటన్నింటికి కావాల్సిన స్థలం స్థలాన్ని ఏలా సర్దుబాటు చేయాలో ఆలోచన చేయాలన్నారు. భవిష్యత్తులో మంచి కళాశాలకు కావాల్సిన వసతులన్ని ఉండాలి కాబట్టి కలెక్టర్ వైద్య కళాశాల అధికారులు మాట్లాడి రాబోయే తరాలకు అన్ని వసతులతో మంచి వైద్య కళాశాల అందిం చేందుకు కార్యాచరణ చేయాలన్నారు. ప్రస్తుతం పాత భవనంలో తరగతులు జరుగు చున్నాయని, మరొకసారి కొత్త భవనాలకు స్థలాన్ని పరిశీలివచి తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు సంబంధించి అన్ని విరాలు తెలుసుకోవడానికి క్షేత్ర పరిశీలన చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥ రాములునాయక్ ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ సి సరిత, ఆర్ అండ్ బి ఎస్‌ఇ శ్యామ్‌ప్రసాద్, వైద్య శాక ఇఇ ఉమామహేశ్వర రావు, కళాశాల వివిధ విభాగాల అధికారులు డా॥ ఎల్ కిరణ్‌కుమార్, డా॥ బి బాబు రత్నాకర్, డా॥ రాథోడ్, నాయక్, డా॥ ఎం రాధిక, డా॥ బి దివ్యదర్శిని, డా॥ డి చండిప్రియ, డా॥ జి కరిష్మ, ఆర్‌ఎంవోలు డా॥ బి అమర్‌సింగ్, డా॥ బి రాం బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జాతి అస్తిత్వానికి చిరునామా

# ఆ జాతి భాష

## సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** ఒక జాతి అస్తిత్వానికి చిరునామా ఆ జాతి భాష సంస్కృతిక వారసత్వమే అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్‌వేదికపై ట్వీట్ చేశారు. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముందుకు వెళ్ళుతున్నామని ఆయన పేర్కొన్నారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర అధికార గీతంగా ప్రకటించాం. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తాం రాచరికరపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారచిహ్నంగా రూపొందిస్తామని ఆయన తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్‌లో టిఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిని టిజి అక్షరాలు ఉండాదన్నది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష. ఆ ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు.

## పెండింగ్ కేసుల

## పరిష్కారంపై దృష్టి పెట్టండి

### కింది కోర్టులకు హైకోర్టు సర్క్యులర్ జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పదేళ్ల కిందటి పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కింది కోర్టులను రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ సోమవారం సర్క్యులర్ జారీ చేశారు. అందులో సివిల్, క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2015 కి ముందు నుంచి పెండింగ్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## కంపోస్ట్ ఎరువుల్లో ఇసుక కల్తీ!

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఎరువుల్లో ఇసుకను కల్తీ చేసి రైతులకు అంటగడుతున్నారు. వీటిని కొనుగోలు చేస్తున్న కొందరు రైతులు వాటిని పంటలకు వేసినా అవి పని చేయక మోసపోతున్నారు. కొన్ని చోట్ల అయితే గడ్డలు కట్టిన యూరియా, ఇంకొన్ని చోట్ల గుళికలు కలిపి కొందరు అమ్ముతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోక్క కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను కూడా విక్రయింస్తూ రైతులను మోసగిస్తున్నారు. ఈవిధంగానే కరీంనగర్ జిల్లాల్లో కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను అమ్ముతున్నట్లు పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫెర్టిలైజర్ షాప్‌లో కంపోస్ట్ ఎరువు అడిగిన రైతులకు గుళికలతో కూడిన కార్బర్ పేరు గల కంపోస్ట్ ఎరువును అంటగడుతున్నట్లు చెబుతున్నారు. అనుమానం వచ్చిన రైతులు తాము కొనుగోలు చేసిన ఎరువును నీళ్లలో కలిపి చూసేసరికి పైన లేయర్ పోయి ఇసుక మిగిల డంతో తాము మోసపోయినట్లు గ్రహించారు.

# ఇల్లెందులో వీగిన అవిశ్వాసం

## చక్రం తిప్పిన కోరం కనకయ్య

## 1/3 లేకపోవడంతో కౌన్సిల్ సమావేశం రద్దు

## సిపిఐ కౌన్సిలర్‌ను బలవంతంగా పట్టుకెళ్లిన ఆ పార్టీ నాయకులు.. కాంగ్రెస్ ఉనికిని చాటిన కోరం కనకయ్య



కౌన్సిలర్ రవిందర్‌ను తీసుకెళ్తున్న దృశ్యం

**ఇల్లెందు, ప్రభాతవార్త:** ఉత్కంఠకు తెరపడింది. ఇల్లెందులో అవిశ్వాసం వీగిపోయింది. అందరూ అనుకున్నట్టు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ గద్దెదిగుతడని అందరూ భావించారు. సీన్ రివర్స్ అయ్యింది. నిన్నటి వరకు క్యాంపులో 17 మంది కౌన్సిలర్‌లు మకాం వేశారు. ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంకు వచ్చేసరికి ఒక్క సీపీఐ, బీఆర్‌ఎస్ కౌన్సిలర్‌ను తప్పుకున్నారు. ఒక్కమాటలలో చెప్పాలంటే సీపీఐ కౌన్సిలర్‌ను ఆపార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో అడుగు పెట్టనివ్వలేదు. బీఆర్‌ఎస్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వర్‌రావును ఎమ్మెల్యే కోరం కనకయ్య తీసుకెళ్లారు. కోరం పూర్తి లేకపోవడంతో కలెక్టర్ ఆర్డీవో కౌన్సిల్‌ను వాయిదా వేశారు. మొదటి నుంచి ఇల్లెందు మన్సిపల్ ఛైర్మెన్‌పై తీవ్ర వ్యతిరేకత ఉంది. కౌన్సిలర్‌లు ఆయన తీరును ప్రతి కౌన్సిల్‌లో ఎండగట్టేవారు. ఇంకా చెప్పాలంటే ఎవ్వరిని లెక్కచేసేవారు కాదు. ఆయా వార్డుకెళ్లిన మున్సిపల్ ఛైర్మెన్ ఎవ్వరికి చెప్పకుండానే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేవారు. ఇది మొదటి నుంచి కౌన్సిలర్‌ల ఆరోపణ. నాలుగు సంవత్సరాలు పూర్తికావడంతో అవిశ్వాసానికి కౌన్సిల్ మొగ్గుచూపంది. మొత్తం 24 వార్డులలో 19 మంది మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుకు వ్యతిరేకంగా ఉన్నారు. 4 సంవత్సరాలు పూర్తి కావడంతో అవిశ్వాసానికి తెరలేపారు. అవిశ్వాసం నెగ్గుతారనే చర్చజరిగింది. దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుపై అనేక వ్యతిరేక ఆరోపణలు ఉండటంతో కౌన్సిలర్ లంతా ఏకతాటిపై తెలిసింది. వ్యతిరేకంగా ఉన్న 19 కౌన్సిలర్‌లలో 17 మంది క్యాంపుకు వెళ్లారు. 17 మంది కౌన్సిలర్‌లు ఉంటేనే అవిశ్వాసాన్ని ఏర్పాటు చేస్తారు. 15 మంది కౌన్సిలర్‌లు మాత్రమే ఉండటంతో కౌన్సిల్‌ను రద్దు చేశారు. సీపిఐ కౌన్సిలర్ రవిని బలవంతగా పట్టుకెళ్లడం, ఒకగాని ఒక సందర్భంలో ఆ పార్టీ కార్యకర్తలు కౌన్సిలర్‌పై దాడికి సిద్ధమయ్యారు. సిపిఐ నాయకుడు సాబీర్ పాషా ఆధ్వర్యంలో ఈ తతంగం చోటుచేసుకుంది. ఒక మరో బీఆర్‌ఎస్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వర్‌రావును ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య భుజాన చేయివేసుకుని పక్కకు తీసుకెళ్లారు. అప్పుడే బీఆర్‌ఎస్ కేల్‌ఖతం దుఖాణం బంద్ అయ్యింది.

**మాజీ ఎమ్మెల్యే బనోత్ హరిప్రియ సమక్షంలోనే..**

మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ సమక్షంలోనే ఈ నాటకీయ పరిణామాలు చేటుచేసుకున్నాయి. ఏకతాటిపై ఉన్న 17 మంది కౌన్సిలర్‌లను మున్సిపల్ కార్యాలయానికి పంపించడంలో విఫలమయ్యారు. నెల రోజుల నుంచి క్యాంపులో ఉన్న కౌన్సిలర్‌లంతా ఏకతాటిపై ఉన్నప్పటికీ వారి ఆశ ఫలించలేదు. నిజానికి చెప్పాలంటే ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావును దించేందుకు అందరూ కంకణం కట్టుకున్నారు. ఇటీవల పరిణామాలు మారాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలువురితో మాట్లాడినా ఫలించలేదు. మేమంతా గెలిచాక కాంగ్రెస్ కండువా కప్పుకుంటామని చెప్పినా ససేమీరా అన్నారు.

**ఫలించిన కోరం ఎత్తుగడ**

తనను నమ్మి కాంగ్రెస్‌లో చేరిన దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావును వెనుకేసుకొచ్చారు. ఛైర్మెన్‌గా ఆయన మీద తీవ్ర వ్యతిరేకత ఉన్నా కాంగ్రెస్ పార్టీని నమ్మెకొని వచ్చారని కండువా కప్పారు. ఫలితంగా తనను నమ్ముకున్న వాళ్లను వదిలి పెట్టేది లేదని నిశ్చయించుకున్నారు. అసమ్మతి వాదులు ఎంతమైందైన ఉన్నప్పటికీ మున్సిపల్ ఛైర్మెన్‌కు అండగా నిలిచారు. చివరకు మున్సిపల్ కార్యాలయంలో జరిగిని విశేషాలేంటంటే.. కొత్తగూడెం ఆర్డీవో శిరీష ఉత్కంఠం నేపథ్యంలో ఇల్లెందుకు చేరుకుని కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించారు. అవిశ్వాసానికి సరైన కోరం లేదని అర్థగంట సమా వేశాన్ని కల్పించారు. తిరిగి కౌన్సిల్ సమావేశానికి బీఆర్‌ఎస్ కౌన్సి లర్ లకు అర్థగంట సమయాన్ని కేటాయించారు. ఐనప్పటికీ కోరం పూర్తికాకపోవడంతో సమూవేశాన్ని వాయిదా వేశారు.

# బిజెపి ఫ్లోర్ లీడర్ ఎవరు?

## బిసిలకు ఇస్తే పాయిల్ శంకర్, రాజాసింగ్,

## సీనియారిటీకి ప్రాధాన్యత ఇస్తే మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో ఫ్లోర్‌లీడర్ ఎంపికపై బిజెపి ఇంకా కసరత్తు చేస్తూనే ఉంది. రెండు నెలలుగా నెలలుగా కొలిక్క రాకపోవడం, ఇప్పటి వరకు ప్రకటించకపోవడంపై నేతలు మండిపడుతు న్నారు. ఫ్లోర్ లీడర్ ఎంపిక విషయంలో గత అసెంబ్లీ సమావేశాల సమయంలో అదిగో ఇదిగో అంటూ సమావేశాలు నిర్వహించారు. కానీ ఫలితం మాత్రం రాలేదు. కొత్తగా సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి దాదాపు రెండు నెలలు కావోస్తుంది. ఇప్పటి వరకు ఫ్లోర్ లీడర్‌ను ఎందుకు ప్రకటించడం లేదో అర్థంకాని పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఎనిమిది స్థానాలు గెలుపొందింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నలుగురు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ముగ్గురు, హైదరాబాద్ గోషామహల్ నుంచి రాజాసింగ్ గెలుపొందారు. నిర్మల్ నుంచి గెలిచిన మహేశ్వర్‌రెడ్డితో పాటు గోషామహల్ నుంచి గెలుపొందిన రాజాసింగ్ ఇద్దరుగతంలో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన అనుభవం ఉంది. అంతేకాకుండా నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి బిజెపికి తరువున ఎక్కువ సమయం మాట్లాడారు.

గత అసెంబ్లీ సమావేశాల సమయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డితో పాటు రాష్ట్ర ఇంచార్జులు తరుణ్‌చుగ్, సునిల్ బన్సాల్‌లు సమావేశం అయ్యారు. ఫ్లోర్ లీడర్ అంశంపై అభిప్రాయాలు సేకరించారు. బిసి సిఎం హామి నేపథ్యంలో కనీసం బిసి ఫ్లోర్ లీడర్‌ను నియమించాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో బిసికి ఫ్లోర్ లీడర్ ఇస్తే ఎమ్మెల్యే పాయల్ శంకర్, రాజాసింగ్‌కు అవకాశం ఉంది. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనకు అవకాశం ఇవ్వాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి కోరగా, కెసిఆర్, రేవంత్‌రెడ్డిలను ఓడించిన తనకు అవకాశం ఇవ్వాలని మరో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కోరారు. మరోవైపు ఎమ్మెలేనరాజాసింగ్ మాత్రం ఫ్లోర్ లీడర్ నిర్ణయాన్ని అధిష్టానికి వదిలేసినట్లు తెలిపారు. కాగా అసెంబ్లీలో మొత్తం ఎనిమిది ఎమ్మెల్యేలకు గానూ మూడు సార్లు గెలిచింది ఒక్క రాజాసింగ్ మాత్రమే. ఈ క్రమంలో అభిప్రాయాలను సేకరించారు. కానీ ఇప్పటి వరకు ఫ్లోర్ లీడర్‌ను మాత్రం ప్రకటించలేదు. బిసిలకు ఇస్తారా? లేదంటే సీనియారీటికి ప్రాధాన్యత ఇస్తారా అన్న అంశంపై పార్టీ నేతల్లో చర్చనీయాంశంగా మారింది. ఫ్లోర్ నియామకానికి మరో రెండు రోజుల గడువు మాత్రమే ఉంది.

# మాజీ సిఐ దుర్గారావు అరెస్ట్

## ర్యాష్ డ్రైవింగ్ కేసులో ముందడుగు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు ర్యాష్ డ్రైవింగ్ కేసులో హైదరాబాద్ పంజాగుట్ట పూర్వ సిఐ దుర్గారావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ సిఐని ఏపీలోని అనంతపురం జిల్లా గుంతకల్లు వద్ద పట్టుకున్నారు. రోడ్డు ప్రమాదంలో తప్పించిన విధానంపై పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో విచారణ చేసిన అనంతరం దుర్గారావును అరెస్ట్ చేశారు. సిఐ దుర్గారావు ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. వారం నుంచి పరారీలో ఉండగా, తాజాగా గుంతకల్లు వద్ద పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. దుర్గారావుతో మొత్తం ఎనిమిది మంది అరెస్ట్ చేశారు. 2023 డిసెంబర్ 23న తెల్లవారుజామున 3 గంటల సమయంలో ప్రజా భవన్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. ప్రజాభవన్ దగ్గర ఉన్న బారికేడ్లపైకి దూసుకెళ్లింది. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు వెంటనే కారు దగ్గరికి చేరుకుని వాహనంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో చిక్కాయి. అనంతరం పంజాగుట్ల పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడి నుంచి నిందితుడు తప్పించుకుని ఇంటికి వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన సాహిల్ స్థానంలో తన కారు డ్రైవర్‌ను పంపించాడు. అనంతరం ఇన్‌స్పెక్టర్ దుర్గారావు సాయంతో షకీల్ అనుచరులు సాహిల్‌ను దుబాయ్ వెళ్లేందుకు సహకరించారు. అయితే రోడ్డు ప్రమాదం జరిగిన రోజు బోధన్ సిఐ ప్రేమ్‌కుమార్ పంజాగుట్ట సిఐ ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో పాటు దుబాయ్ పారిపోయేందుకు అబ్దుల్ వాసే సహకరించినట్లు రక్షకభటులు తెలుసుకున్నారు. అనంతరం సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా అధికారులు విచారణ చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు సాహిల్,సిఐల ఇద్దరి కాల్ రికార్డులను పోలీసులు స్వాధీనం చేసుకుని వాటి ఆధారంగా సిఐ ప్రేమ్ కుమార్‌ను విచారణ చేసిన అనంతరం అరెస్ట్ చేశారు. కాగా ఇప్పటి వరకు ఈ కేసులో 7 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. పంజాగుట్ట సిఐ దుర్గారావును గతంలో సస్పెండ్ చేయగా, ప్రస్తుతం అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం అరెస్ట్ చేశారు.

## ప్రజావాణి విన్నపాలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి

### జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని జిహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వ్యక్తిగత, సామాజిక, విన్నపాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం సంబంధింత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 188 దరఖాస్తులు స్వయంగా అందగా, ఫోన్ ఇన్ ద్వారా 18 కాల్స్ స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతుందో ఆర్జీదారునికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలని, అదే సమస్యపై తిరిగి సమర్పించిన పక్షంలో సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని కమిషనర్ హెచ్చరించారు. సర్కిల్, జోనల్ స్థాయిలో ప్రజావాణి జరుగుతున్నందున వ్యవ ప్రయాసలకు గురై ప్రధాన కార్యాలయానికి రావద్దని ప్రజలను కోరారు. సర్కిల్, జోనల్ స్థాయిలో సమస్య పరిష్కారం జరగని వారు మాత్రమే ఇక్కడికి రావాలని కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి మెసేజ్ అర్జీదారునితో పాటు సంబంధించి హెచ్‌ఓడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ తెలిపారు.

# ప్రాజెక్టుల పేరిట రాజకీయం చేస్తున్న కాంగ్రెస్, బిఆర్‌ఎస్

## బిజెపి సీనియర్ నేత బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ రాజకీయాలు చేస్తున్నాయంటూ బిజెపి సీనియర్ నేత బూర నర్సయ్యగౌడ్ మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి లంకె బిందెలు ఖాళీ అయి పెంక కుండలు ఉన్నాయని అంటున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదన్నారు.

రూ.13వేల కోట్ల బడ్జెట్‌తో మోడి విశ్వకర్మ యోజన ప్రవేశపెట్టారని, ఎన్నికల కారణంగా అమలు కాస్తన ఆలస్యమైందన్నారు. అయినా ఇప్పటి వరకు 1.20లక్షల మందిని విశ్వకర్మ యోజనలో చేర్పించామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఎంపిక చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వెరిఫికేషన్ చేయాలని ఇప్పటి వరకు



**సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో బిజెపి సీనియర్ నేత బూర నర్సయ్యగౌడ్**

ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కనీసం నాలుగు వేల మందికి సంబంధించిన వివరాలు కూడా వెరిఫై చేయాలేదన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులను ఆదేశించి వెరిఫికేషన్ చేయించాల్సి ఉండగా చేయలేదన్నారు. ఇప్పటికే గ్రాంట్ కూడా బ్యాంకుల్లో డిపాజిట్ అయిందన్నారు.

వెరిఫికేషన్ పూర్తి చేస్తే లబ్దిదారులకు నిధులు అందుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తే ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందన్నారు. నల్గొండలో ఎస్ఎల్‌పిసి ప్రాజెక్టుకు రూ.500 నుంచి రూ.600కోట్లు ఇవ్వడానికి కెసిఆర్‌కు చేతులు రాలేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లు రాజకీయం చేస్తున్నాయన్నారు పోటీపడి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన సమయంలో కాంగ్రెస్ ఎన్నో లింకులు పెట్టిందన్నారు. కానీ కృష్ణా జల వివాదంపై బిజెపి ట్రిబ్యునల్ ఏర్పటు చేసిందని, బిఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే శూన్యమన్నారు. ఆ పార్టీ గల్లీలో లేదు, ఢిల్లీలో లేదన్నారు. బిజెపి హాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం లంకె బిందుల ఇవ్వడానికి సిద్దంగా ఉందన్నారు.

### నేటి నుంచి ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల

# గుర్తింపునకు దరఖాస్తులు

## 18 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

## కాలేజీల యాజమాన్యాలకు లేఖలు రాసిన జెఎన్‌టియు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు 2024-25 విద్యా సంవత్సరంలో అనుబంధ గుర్తింపు ఇవ్వడం కోసం జేఎన్‌టీయూ హైదరాబాద్ దరఖాస్తులను ఆహ్వానించనుంది. దరఖాస్తులను నేటి(మంగళవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు జేఎన్‌టీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ లేఖలు రాశారు. 2024-25 విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నేటి నుంచి ఈ నెల 18 వరకు దరఖాస్తులను స్వీకరించ నున్నారు. యూనివర్సిటీ ఇచ్చే అనుబంధ గుర్తింపు కోసం అవసరమైన అన్ని పత్రాలను కూడా దరఖాస్తుతోపాటు జత చేయాలని లేఖలో రిజిస్ట్రార్ స్పష్టం చేశారు.

ఇందుకు సంబంధించిన దరఖాస్తు ఫారమ్‌ను యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు పేర్కొన్నారు. గత ఏడాది సుమారు 340 కాలేజీల వరకు దరఖాస్తు చేసుకోగా వాటికి అనుమతులు ఇచ్చారు. ఈ ఏడాది కూడా సుమారు 320కిపైగా కాలేజీలు అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

2024-25 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ అడ్మిషన్లను చేపట్టడం కోసం ప్రతి ఏడాది జేఎన్‌టీయూ అనుబంధ గుర్తింపును ఇస్తున్న విషయం తెలిసిందే. అదేవిధంగా ఈ ఏడాది కూడా యూనివర్సిటీ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవడానికి నేటి నుంచి ఈ నెల 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం ఆయా కాలేజీలు సమర్పించిన అనుమతి పత్రాలను పరిశీలించిన అనంతరం యూనివర్సిటీ 2024-25 విద్యా సంవత్సరంకు సంబంధించిన అనుబంధ గుర్తింపును మంజూరు చేయనుంది.

# ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్టే!

## సంప్రదాయం మేరకు పథకాలు, కేటాయింపులు

## రెండు గ్యారంటీలపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఈ నెల 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు వీలుగా ప్రతిపాదనలను రెడీ చేసింది. ఆదివారం జరిగిన క్యాబినెట్ భేటీలో తాత్కాలిక బడ్జెట్‌కు ఆమోదముద్ర వేసింది. ఈ నేపథ్యంలో శనివారం ఉభయ సభల్లో తథ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి పార్లమెంట్ ఎన్నికల అనంతరం కేంద్రం ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్‌ను పరిశీలించాకే వార్షిక బడ్జెట్‌ను సమర్పించాలని నిర్ణయించింది. దీంతో ఎటువంటి దాపరికానికి ఆస్కారంలేని, ప్రజలే లక్ష్యంగా తెలంగాణ ప్రజా బడ్జెట్ రూపకల్పన దిశగా ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. తొలుత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రతిపాదనలకు పిలుపునిచ్చిన ప్రభుత్వం కేంద్ర ఓటాన్ బడ్జెట్ నేపథ్యంలో అనివార్యంగా మధ్యంతర బడ్జెట్ తప్పలేదు. పూర్తిస్థాయి కేటాయింపులులేని, తాత్కాలిక కేటాయింపులతో పెద్దగా కొత్త పథకాలు లేని తాత్కాలిక బడ్జెట్‌కే సర్కార్ సై అన్నది. కాంగ్రెస్ ప్రభుత్వ తొలి బడ్జెట్ ఓటాన్ బడ్జెట్‌గా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే కేంద్ర పన్నుల్లో వాటా, గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లతోపటు, కేంద్ర ప్రాయోజిత పథకాలు(సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్) వంటి వాటిలో కేంద్ర బడ్జెట్ ఎటువంటి స్పష్టతనివ్వలేదు. ఈ నిధులను అంచనా వేసుకుంటూ ఏడాదికి సరిపడా బడ్జెట్ అంచనాల తయారీలో ఇవే కీలకం. కేంద్ర ఓటాన్ అకౌంట్ మధ్యంతర బడ్జెట్‌లో ప్రజలపై విధించే ప్రత్యక్ష, పరోక్ష పన్నుల్లో మార్పులేదనే విధాన ప్రకటన తప్పా రాష్ట్రాలకు ఏమిస్తున్నారనే అంశం లేకపోవడం గమనార్హం. దీంతో కేంద్ర ఓటాన్‌ను పరిశీలించిన రాష్ట్ర ఆర్థిక శాఖ ఎటువంటి అంచనాలకు రాలేకపోయింది. దీంతో రాష్ట్రంలోనూ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి కొన్ని నెలల అనంతరం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రతిపాదించాలని నిర్ణయించింది. 2019 20 ఆర్థిక ఏడాదిలో కూడా ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అప్పట్లో తెలంగాణలోనూ ఆరు నెలల కాలానికి అనువుగా ఓటాన్ ప్రవేశపెట్టి సెప్టెంబర్‌లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

**8నుంచి సమావేశాలు.. 10న బడ్జెట్: గవర్నర్ నోటిఫికేషన్ జారీ**

ఈ నెల 8నుంచి శాసనసభా బడ్జెట్ సమావేశాలకు నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ మూడో అసెంబ్లీ రెండో సమావేశాలకు వీలుగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 8న ఉదయం 11.30గంటలకు సమావేశాలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. 8నుంచి శాసనసభా బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 9న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చ తర్వాత ఆమోదం తెలుపనున్నారు. 10న బడ్జెట్ ప్రవేశపెట్టి 9న బడ్జెట్‌పై సభ్యుల పరిశీలన నిమిత్తం సెలవు ఇవ్వనున్నారు.

**ఆడంబరాలకు ఆస్కారం లేని రీతిలో..**

ఎన్నికల హామీ అమలులకు ప్రాధాన్యతనిచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్, ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు. పార్లమెంట్ ఎనిన్నలకు ముందే మరో రెండు గ్యారెంటీల అమలుకు రెడీ అయ్యారు. వాస్తవానికి ఓటాన్ అంటే కొత్త పథకాలు, స్కీములకు అవకాశం ఉండదు. నిర్దేశిత పరిమిత కాలానికి పాలనకు, ప్రభుత్వ ఖర్చులకు ఇబ్బందులు లేకుండా ఖర్చులకు ఆమోదం తెలిపే లక్ష్యంతో ప్రవేశపెడ్తారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సాయాలు లేకుండా మొత్తం అంచనాలకు ఇబ్బందులు ఎదురవుతాయని, వాస్తవికతతో బడ్జెట్ పద్దులు ఉండాలని మొదటినుంచీ చెబుతోంది. దీంతో గొప్పలు, ఆడంబరాలు కాకుండా వాస్తవిక రాబడులు, హామీల మేరకే ఖర్చులను పొందుపర్చేలా బడ్జెట్ రూపకల్పనకు ప్రాధాన్యతనిచ్చింది. అందుకే ఓటాన్ దిశగా మొగ్గ చూపింది. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను వంద శాతం సద్వినియోగం చేసుకోవడం, గొప్పలు, ఆర్భాటాలు లేని బడ్జెట్‌కు సీఎం రేవంత్ ఆదేశాలిచ్చారు.

ప్రజల కోణంలో బడ్జెట్ ఉండాలనే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం పూర్తిస్థాయి బడ్జెట్‌తోనే సాకారమవనుంది. తప్పనసరి ఖచ్చులనే కొనసాగిస్తూ వృధా కట్టడి, ఆడంబరాలకు ఈ బడ్జెట్‌లో ఎటువంటి స్థానం లేకుండా చేధాలని ప్రభుత్వం సంకల్పించింది. కాగా రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ పద్దులు, డిమాండ్లపై సవివర చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత పదేళ్ల వివరాలనూ ప్రలజకు వివరించాలనే లక్ష్యంతోఉన్న ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వీల్లేకుండా పోతోంది.

# రూ. 10వేల కోట్లతో బిసి సబ్‌ప్లాన్!

## బిసి కుల గణనకు అసెంబ్లీ సమావేశాల్లోనే మార్గదర్శకాలు.. కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 10వ తేదిన ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు ప్రత్యేకంగా బీసీ సబ్‌ప్లాన్ పేరుతో బడ్జెట్‌ను కేటాయించే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి రూ. 10వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే బీసీ సంక్షేమ శాఖను రాష్ట్ర ప్రభుత్వం బీసీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాల్సి వస్తే ఎంత మేరకు నిధులను కేటాయించాల్సి ఉంటుందని ప్రతిపాదనలను కోరినట్టు తెలిసింది. అందుకు బీసీ సంక్షేమ శాఖ సుమారు రూ. 25వేల కోట్లకు పైగా అవసరం ఉంటుందని పేర్కొన్నట్టు తెలుస్తోంది.

అయితే బీసీ సంక్షేమ శాఖ పేర్కొన్న వాటిలో ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలు కూడా కలిపి కోరినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మొదటి ఏడాదిగా ఈ సంవత్సరం ప్రవేశ పెట్టనున్న బడ్జెట్‌లోనే రూ. 10వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ పేరుతో బడ్జెట్‌ను ప్రవేశ పెడితే ఎలా ఉంటుందనే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. బీసీ సబ్‌ప్లాన్‌లో రాష్ట్రంలోని బీసీ విద్యార్థులకు ఇస్తున్న ఫీజురీయింబర్స్ మెంట్, విదేశీ విద్యానిధి, బీసీలకు ఇచ్చే కళ్యాణలక్ష్మీ తదితర పథకాలను బీసీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి ఇచ్చేలా చూడాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. గత 10 సంవత్సరాలుగా రాష్ట్రంలోని బీసీ సంఘాలు బీసీలకు ప్రత్యేకంగా బీసీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని కనీసం రూ. 20వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో సమగ్ర సర్వే పేరుతో ఇంటింటి సర్వేను నిర్వహించింది. అందులో రాష్ట్రంలో సుమారు 54 శాతం మంది బీసీలు ఉన్నట్టు తేలింది. అయితే అందుకు సంబంధించిన వివరాలను మాత్రం అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం బహిర్గతం చేయలేదు.

**అసెంబ్లీ సమావేశాల్లో బిసి కులగణన మార్గదర్శకాలు**

ఈ నెల 8 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ బడ్జెట్ సమావేశాల్లో బీసీ కుల గణనకు సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గుణన చేపడతామని ప్రకటించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని ప్రకటించారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కులగణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఈ నెల 8 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలతోపాటు.. నిర్వహణ తేదిలను.. ఎప్పటిలోగా పూర్తిచేయాలనే అంశాలను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# మేడారం జాతరకు టిఎస్ఆర్టీసి సమాయత్తం

## రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6 వేల ప్రత్యేక బస్సులు

## ఆర్టీసి ఉన్నతాధికారులతో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు పొన్నం, సీతక్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం టీఎస్‌ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లను చేస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులను తరలిచేందుకు 6 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనుంది. మేడారం జాతర ఈనెల 21 నుంచి ప్రారంభం కానుండగా భక్తుల రద్దీ దృష్ట్యా ఈనెల 18 నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు టీఎస్‌ఆర్టీసీ పేర్కొంది. ఈమేరకు సోమవారం మేడారం జాతర సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను టీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క పరిశీలించారు. తాడ్వాయిలోని టికెట్ జారీ కేంనరదాలు, కామారంలో బస్సుల పార్కింగ్ పాయింట్లు, మేడారంలో 55 ఎకరాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ బేస్ క్యాంప్‌ను పరిశీలించారు. అనంతరం మేడారంలోని హరిత హోటల్‌లో టీఎస్‌ఆర్టీసీ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు సమ్మక్క సారమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం, సీతక్క మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులను ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని వినియోగించుకుంటారనీ, వారిని



క్షేమంగా గమ్యస్థానాలకు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు దాదాపు 14.50 కోట్ల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం పట్ల టీఎస్‌ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ మాట్లాడుతూ మేడారం జాతరను ఆర్టీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందనీ, ఈ జాతరకు 30 లక్షల మంది భక్తులు వస్తారని ఆర్టీసీ అంచనా వేస్తున్నదని పేర్కొన్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసినట్లు చెప్పారు. సాధారణంగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందనీ, ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో 51 ట్రాఫిక్ జనేరేటింగ్ పాయింట్లను ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

# నగరంలో 17 మంది సిఐలు బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** నగర కమిషనరేట్ పరిధిలో 17 మంది సిఐలు బదిలీ అయ్యారు. వారిని బదిలీ చేస్తూ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రజాస్వామ్యం అపహాస్యం చేసేలా

# బిఆర్ఎస్ మాటలు

## ఢిల్లీ ప్రతినిధి మల్లు రవి

**హైదరాబాద్ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్న మాటలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీ ప్రతినిధి మల్లురవి అన్నారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ ఎంపిగా ఎమ్మెల్యేగా పనిచేసిన సీనియర్ ప్రజాప్రతినిధి బాల్కసుమన్ దిగజారి మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ నాయకుల పట్ల ప్రజలు ఏహ్యాభావంతో ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్‌పై ప్రజలు తొందరలోనే తిరగబడుతారని ఆయన జోస్యం చెప్పారు. కెటిఆర్, హరీష్‌రావు, బాల్కసుమన్ మాట్లాడే తీరు సంస్కార హీనంగా ఉందని అన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని దూషించిన కేసులో

# బాల్క సుమన్‌పై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసు నమోదు అయింది. ముఖ్యమంత్రిని చెప్పుతో కొడతా నంటూ ఆయన ఆగ్రహంతో ఊగిపోయిన వీడి యో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో వైరల్ కావడంతో కాంగ్రెస్ నేతలు మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. దీంతో బాల్క సుమన్‌పై 294జీ, 504, 506 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కెసిఆర్‌పై రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై సోమవారం బాల్కసుమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల బిఆర్ఎసన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆ పార్టీ నేత... రేవంత్‌రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ ఓ సమయంలో తన కాలికి ఉన్న చెప్పును తీసి చూపించారు. రేవంత్‌రెడ్డిని పరుష పదజాలంలో దూషించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. ఈ మాటలకు గాను బాల్కసుమన్‌కు బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# తెలంగాణకే రండి

>> అత్యధిక స్థానాలు సాధించేందుకు వీలుగా ప్రయత్నిస్తున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని రకాలుగా సన్నాహాలు పూర్తి చేసినట్లు సోనియాగాంధీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే ప్రతి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, వాటిపై పూర్తి స్థాయిలో కసరత్తు చేసి బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఆయన వివరించారు.

**భారత్ న్యాయ్ యాత్రలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ న్యాయ్ యాత్రలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. జార్కండ్ రాజధాని రాంచీలో కొనసాగుతున్న న్యాయ్ యాత్రలో రాహుల్‌గాంధీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.15లక్షలకు పెంచి అమలు చేస్తున్న తీరును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియాగాంధీ పోటీ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న తీరును రాహుల్‌గాంధీకి ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

**గ్రాంట్ రూ.1800 కోట్లు విడుదయ్యేలా సహకరించండి సుమన్ భేరిని కలిసిన సిఎం**

కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావాల్సిన గ్రాంటు రూ.1800 కోట్లు వెంటనే విడుదలయ్యేలా సహకరించాలని నీతి అయోగ్ వైస్ చైర్మన్ సుమన్ భేరికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని నీతి అయోగ్ వైస్ చైర్మన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం కలిశారు. హైదరాబాద్ మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇప్పించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇందుకు అవసరమైన ప్రపంచ బ్యాంక్ ఎయిడ్ విడుదలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాగు నీటి సరఫరాకు అవసరమైన నిధులతో పాటు రాష్ట్రంలో తమ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల్లో తీసుకురామన్న సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని నీతి అయోగ్ వైస్ చైర్మన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## హెచ్‌సిఎ సమావేశానికి వెళ్లేందుకు

# అనుమతించండి

## సుప్రీంకోర్టులో అజారుద్దీన్ పిటిషన్

## విచారణ ఏప్రిల్‌కు వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఈ నెల 18 న జరగనున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేందుకు భారత మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్‌కు సుప్రీంకోర్టు అనుమతి నిరాకరించింది. ప్రతివాదుల వాదనలు విన్న తర్వాత ఈ విషయమై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్‌కు వాయిదా వేసింది. హెచ్‌సిఎ సమావేశానికి హాజరయ్యేందుకు అనుమతించాలని అజారుద్దీన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం సుప్రింకోర్టులో విచారణ జరిగింది. న్యాయమూర్తులు జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. అజారుద్దీన్ అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. కౌంటర్ దాఖలు చేయాలని హెచ్‌సిఎను ఆదేశించింది. ఈ వ్యవహారంపై దాఖలైన ఇతర పిటిషన్లను కలిపి ఏప్రిల్‌లో విచారిస్తామని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. అసోసియేషన్ నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలపై ఎన్నికల్లో పాల్గొనకుండా సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ అజారుద్దీన్‌పై వేటు వేసిన విషయం తెలిసిందే.



సూరినామ్ స్పీకర్ మేరినస్‌బీ నాయకత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం న్యూఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాతో భేటీ దృశ్యం

# ఒళ్లు దగ్గర పెట్టుకొని బిఆర్ఎస్ నేతలు మాట్లాడాలి

## అద్దంకి దయాకర్ హెచ్చరికలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ హెచ్చరించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ చెప్పులతోని కొట్టినా బిఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన రెండు నెలలకే గులాబి నేతలు తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఫ్రస్టేషన్‌లో ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వానికి విమర్శించే నేతలను తన్ని తరిమేసే పరిస్థితి తెచ్చుకోవద్దని వార్నింగ్ ఇచ్చారు. చిల్లరగాళ్ళ బిఆర్ఎస్ తెలంగాణను పాలించిందిన మీరు ఇలా రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం తగదు అన్నారు. మాజీ మంత్రి కెటిఆర్ అండ్ టీమ్ ఒళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని సూచించారు. రెచ్చగొట్టేల మాటల ద్వారా అబాసుకావొద్దని అన్నారు. గులాబినేతలు విద్వేషం విషం చిమ్మే పనులు చేస్తున్నారని వారిపై తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. కెటిఆర్ బలుపు తోనే బిఆర్ఎస్ ను ఎన్నికలలో ఓడించారని ఇప్పటికైనా కెటిఆర్ ఒళ్ళుదగ్గర పెట్టుకొని మాట్లాడాలని అద్దకంఇ దయాకర్ హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలే పిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు. బిఆర్ఎస్ నాయకులను పండవెట్టి ప్రజలు తొక్కుతారు అని అన్నారు.

## తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా నిర్మల

## సెక్రటరీ జనరల్‌గా యాకుబ్ పాషా

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణ ఎంపాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్‌గా జి నిర్మల ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ప్రధాన కార్యలయంలో జరిగిన ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో వీటి విరాలను వెల్లడించారు. రాష్ట్ర కమిటీ ప్రెసిడెంట్‌గా జి నిర్మల (హైదరాబాద్), సెక్రటరీ జనరల్‌గా యాకుబ్ పాషా (మంచిర్యాల), కోశాధికారిగా జి ఆనందం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ జిఒ 317 బాధితుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

# ఆడిట్ డిఆర్‌గా అన్నీ తెలిసిన అధికారి

## ఫోన్‌చేసి రిజిస్ట్రేషన్ చేయమని చెప్పినట్లు స్టేట్‌మెంట్

## ఒకట్రెండు రోజుల్లో చర్యలు

## ప్రభుత్వానికి చేరిన ప్రాథమిక నివేదిక

## తొలుత సబ్‌రిజిస్ట్రార్‌పై వేటు

## డిఆర్ పాత్రపై ఆధారాలతో విచారణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో జరిగిన నకిలీ పేర్లతో రిజిస్ట్రేషన్ వ్యవహారం కొత్త మలుపు తిరుగుతోంది. ఒకట్రెండు రోజుల్లో ఇందులో హైదరాబాద్ సౌత్ జిల్లా రిజిస్ట్రార్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నది. ఈ దొంగ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో డీఆర్ పాత్ర ఉందని సస్పెండైన శంకర్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ బండి శ్రీనివాస్ ఉన్నతాధికారులకు స్టేట్‌మెంట్ ఇవ్వడంతో వివాదం అంతా జిల్లా రిజిస్ట్రార్ డివిబి ప్రసాద్ మెడకు చుట్టుకోనుందని సమాచారం. ఆయన సుదీర్ఘకాలం మేడ్చల్ ఆడిట్ డీఆర్‌గా విధులు నిర్వహించడంతో సహజంగానే సబ్ రిజిస్ట్రార్లు కొంత భయపడటం సహజం. ఇక ఆయన నేరుగా హైదరాబాద్ సౌత్ డీఆర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ భయం మరింత పెరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. శంకర్‌పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 334, 335లో ఉన్న 5.12 ఎకరాల భూమి వాస్తవానికి ముళ్లపూడి వీర వెంకట సత్యనారాయణదికాగా, విక్రయదారులనుంచి ఆయన మరో ముగ్గురితో కలిసి సంస్థ పేరుతో 2008లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆయన స్థానికంగా లేకపోవడంతో ఆయన పేరును పోలినవారితో నకిలీ రిజిస్ట్రేషన్ చేయించడం రిజిస్ట్రేషన్ల శాఖను కుదిపేసింది. గత కొంత కాలంగా ఎటువంటి ఆరోపణలు లేకుండా సజావుగా సాగుతున్న రిజిస్ట్రేషన్ల శాఖలో ఈ ఘటన తీవ్ర చర్చకు దారితీసింది. ఇది చిలికిచిలికి గాలివానగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ వివాదంలో అక్రమాలను అరికట్టాల్సిన జిల్లా రిజిస్ట్రారే చిక్కుకోవడంతో రిజిస్ట్రేషన్ల శాఖను కుదిపేసింది.

కొనుగోలు దారుల్లో హైదరాబాద్ జిల్లా రిజిస్ట్రార్ భార్య హరి రజని ఉండటంతో సబ్ రిజిస్ట్రార్‌పై ఒత్తిడి ఉందని గుర్తించారు. ఈ క్రమంలో మొత్తం డాక్యుమెంట్లను పరిశీలించి పూరినత ఆధారాలను సేకరించారు. మొత్తంమీద తప్పుజరిగనట్లుగా నిర్ధారించారు. 2023 జూన్ 22న జరిగిన లావాదేవీలకు చెందిన డాక్యుమెంట్‌ను అధికారులు పరిశీలించి ఇంపర్స్యానేషన్(ఒకరికి బదులు మరొకరు) దొంగ రిజిస్ట్రేషన్ జరిగినట్లు నిర్ధారించారు.

ఇందులో డెత్ సర్టిఫికెట్, ఇంటిపేరు, ఆధార్ కేవైసీలను సబ్ రిజిస్ట్రార్ పెద్దగా పట్టించుకోలేదు. దీని వెనుక జిల్లా రిజిస్ట్రార్ ఉండటంతో సులువుగా పనులు పూర్తయ్యాయని అధికారులు గురినతంచినట్లు తెలిసింది.

ప్రాథమిక విచారణలో భాగంగా ఫిర్యాదును అందుకున్న అధికారులు రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ స్థితప్రజ్ఞనుంచి వివరాలను తీసుకున్నారు. శంకర్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రంగారెడ్డి జిల్లా పరిధిలోనిది కావడంతో పూర్తి వివరాలపై రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ విచారించి ఐజీకి నివేదించారు. ఈ క్రమంలో ప్రాథమిక విచారణలో భాగంగా తొలుత సబ్ రిజిస్ట్రార్ బండి శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. తాజాగా మొత్తం వ్యవహారాన్ని విచారించిన అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఇక ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా తానుకాని, తమ కుటుంబ సభ్యుల పేర్లపై కానీ ఆస్తులు కొంటే ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే తాజా ఘటనలో డీఆర్ సతీమణ పేరుతో భూమిని కొనుగోలు చేసినట్లు ఉండటం, అదీ నకిలీ రిజిస్ట్రేషన్ కావడంతో రిజిస్ట్రేషన్ల శాఖ సీరియస్‌గా తీసుకుంటోంది. కాగా ఈ భూమిని నలుగురు జాయింట్‌గా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. డాక్యు మెంట్‌లో భూమి షేర్ వాటాలను వెల్లడించలేదు.

# 'తండేల్' కీలక షెడ్యూల్ కంప్లీట్

యువసామ్రాట్ నాగచైతన్య,చందూ మొండేటి , ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్నచిత్రం తండేల్.. అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్‌తో నిర్మాత బన్నీవాసు నిర్మించిన ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా యూనిట్ కీలక లెంగ్తీ షెడ్యూల్ స్టార్ట్ చేశారు. నాగచైతన్య, సాయి పల్లవి చాలా సహజంగా కన్పించారు. ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్‌న అందించటం కోసం సుందరమైన, సహజమైన లొకేషన్స్‌లో చిత్రాన్ని షూట్ చేస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన తండేల్ ప్రమోషనల్ కంటెంట్ సంచలనం సృష్టించింది.. ఈచిత్రంలో రాజు అనే జాలరి పాత్రలో నాగచైతన్య నటిస్తున్నారు. అతని మనసుని గెలుచుకున్న అమ్మాయిగా సాయిపల్లవి నటిస్తోంది. అద్భుతమైన మ్యూజికల్ లవ్‌స్టోరీ అనానవరు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈచిత్రాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. నాగచైతన్య ఇందులో తన పాత్ర కోసం కంప్లీట్ మేకోవర్ అయ్యారు.



# 'కింగ్' నూరవ చిత్రం రెడీనా?

టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో కింగ్ నాగార్జున ఈ సంక్రాంతికి నా సామిరంగా మూవీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. విజయక్ష బిన్నీ దర్శకత్వం వహించారు. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద మంచి కలెక్షన్లు అందుకుని హిట్‌గా నిలిచింది.. ఇదే జోష్‌తో ఆయన వరుస సినిమాలతో బిజీ కానున్నారు.. నా సామిరంగతో సంక్రాంతి సెంటిమెంట్ మరోసారి కలిసి రావటంతో వచ్చే ఏడాది సంక్రాంతికి బంగార్రాజు పార్ట్3 ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. కాగా



నాగార్జున 100వ చిత్రం ఎంతో ప్రత్యేకంగా ఉండబోతున్నట్టు తెలిసింది.. ఈచిత్రానికి తమిళ యువ దర్శకుడు తెరకెక్కించబోతున్నారని సమాచారం.. తమిళంలో మూడర్ కూడం అనే సినిమాతో దర్శకుడిగా ఆకట్టుకున్న నవీన్ అనే యంగ్ డైరెక్టర్ నాగ్ 100వ చిత్రాన్ని డైరెక్టు చేయబోతున్నారని తెలుస్తోంది.. నాగార్జున కోసం నవీన్ ఓ పవర్‌ఫుల్ స్క్రిప్టు రెడీ చేశారని, ఇటీవలే కథా చర్చలు కూడ సాగాయనే టాక్ విన్పిస్తోంది.. నాగార్జునకు ఈ కథ నచ్చటంతో ఓకే చెప్పారని అంటున్నారు. సుమారు 100 కోట్ల బడ్జెట్‌తో పాన్‌ఇండియా స్థాయిలో ఈచిత్రం రూపొందనున్నట్టు తెలిసింది. అగ్ర నిర్మాణసంస్థల్లో ఒకటైన గ్రీన్ బ్యానర్‌పై జ్ఞానవేల్ రాజా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణ మంత్రి కోమటిరెడ్డిచే 'రాజా ది గ్రేట్' మూవీ లాంచ్


రుత్విక్ కొండకింది, విశాఖ దిమాన్ హీరోహీరోయిన్లుగా వృందావన్ క్రియేషన్స్ తమ తొలి సినిమాగా రాజా ది గ్రేట్ సినిమాను నిర్మిస్తోంది.. ఈసినిమాకు మణికాంత్ గెల్లి దర్శకత్వం వహిస్తునానవరు. చాణక్య అద్దంకి, నిహారికరెడ్డి నిరానమతలు. రాజాది గ్రేట్ సినిమా సోమవారం హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంబమైంది.. తెలంగాణి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డి, దర్శకుడురవి బాబు, ఎస్వీకృష్ణారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొనానవరు దర్శకఉడు మణికాంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెల్లవారితే గురువారం సినిమా తర్వాత నేను డైరెక్షన్ చేస్తున్న మూవీ అన్నారు. ఒక మంచి లవ్‌స్టోరీని, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలిపి తెరకెక్కిస్తున్నామన్నారు. నేచర్‌తో రిలేట్ అయిన ఉన్న ఒక పాయింట్ కథలో ఉంటుందనానవరు. పూర్తి కమర్షియల్ మూవీ కాకపోయినా కమర్షియల్‌గా వర్కవుట్ అయ్యేలా రూపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రొడ్యూసర్ చాణక్య అద్దంకి, హీరో రుత్విక్ కొండకింది, హీరోయిన్ విశాక దిమాన్ తదితరులు మాట్లాడారు.

# 'ఇన్‌స్టాగ్రామ్‌లో 21 మిలియన్ ఫాలోవర్స్'

హీరో విజయ్ దేవరకొండ ఇన్‌స్టాగ్రామ్‌లో మరో ల్యాండ్ మార్క్‌కు చేరుకున్నారు. ఈ సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్‌లో ఆయన 21 మిలియన్ ఫాలోవర్స్‌కు రీచ్ అయ్యారు.. అల్లు అర్జున్ తర్వాత అత్యధిక ఫాలోవర్స్ కలిగిన స్టార్ హీరోగా విజయ్ దేవరకొండ నిలిచారు.. విజయ్ ఇన్‌స్టాగ్రామ్‌ను ఇంతమంది ఫాలోవర్స్ అనుసరించటం స్టార్‌గా ఆయన క్రేజ్‌ను చూపిస్తోంది..



సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే విజయ్ దేవరకొండ తన కెరీర్ గురించి కొత్త సినిమాల అప్‌డేట్స్ గురించి ఎప్పటికపుడు ఫ్యాన్స్‌కు, ప్రేక్షకులకు ఎప్పటికపుడు తెలియజేస్తుం టారు.. అలా విజయ్ సోషల్‌మీడియాలో ఒక క్రేజ్ తెచ్చుకున్నారు. తన గురించి వచ్చే రూమర్లుకు ఈ వేదికల మీద నుంచి క్లారిటీ ఇస్తుంటారు. అలాగే సోషల్ ఇస్యూస్ మీద తన స్పందన తెలియజేస్తారు. ఇవన్నీ జెన్యూన్‌గా ఉండటంతో విజయ్ దేవరకొండను తెలుగు నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఫాలో అవుతుంటారు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటిస్తున్నారు. పరశురామ్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 5న ఈచిత్రం థియేటర్ల లోకి రానుంది




# వాస్తవాన్ని అద్దంపట్టే 'రాజధాని ఫైల్స్'

శ్రీమతి హేమబిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో కంఠంనేని రవిశంకర్ నిర్మించిన చిత్రం రాజధాని ఫైల్స్.. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన



ఈచిత్రంతో అఖిలన్, వీణ నటులుగా పరిచయంఅవుతున్నారు. ప్రముఖ నటుడు వినోద్‌కుమార్, వాణివిశ్వనాథ్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పోస్టర్స్ ద్వారా ఆసక్తిని పెంచిన ఈ చిత్రంట్రైలర్‌ను విడుదల చేశారు. వాస్తవ పరిస్థితులకు అద్ధం పడుతూ, రాజధాని కోసం తమ భూముల్ని త్యాగం చేసిన వేలాది రైతుల ఆవేదనను ఎంత సహజంగా, అందర్నీ ఆలోచింజేసేలా ప్రజెంట్ చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది..

# 'ఈగల్' అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది : రవితేజ

రవితేజ తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈచిత్రం ఫిబ్రవరి 9న విడుదల కానుంది. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. రవితేజ మాట్లాడుతూ, ఈచిత్రంలోని దాదాపు నటీనటులతో పనిచే



యటం ఇదే తొలిసారి అన్నారు. నవదీప్‌కు బలమైన క్యారెక్టర్ దక్కాలని ఎప్పటి నుంచో అనకుంటున్నానని అన్నారు. ఈసినిమాతో తనకి మంచిపేరు వస్తుందని నమ్ముతున్నాననితెలిపారు. ఎవరూ ఊహించని విధంగా డైలాగులు చెప్పాడని అన్నారు. ఇద్దరం కలిసి ఓ కామెడీ సినిమాలో చేయాలని ఉందన్నారు. తనలో చాలా మంచి హ్యూమర్ ఉందని, శ్రీనివాస్‌రెడ్డి, వినయ్ రాయ్, శ్రీనివాస్ అవసరాల , అజయ్‌ఘోష్ అందరూ అద్భుతంగా నటించారని అన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. ప్రేక్షకుల రియాక్షన్ కోసం వెయిట్ చేస్తున్నామని తెలిపారు.. నిర్మాత విశ్వప్రసాద్‌గారికి ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని,నిర్మాత టీజీ విశ్వప్రసాద్, హీరోయ్ అనుపరమ పరమేశ్వర్, హీరోయిన్ కావ్యాథాపర్, నవదీప్, నటుడు శ్రీనివాస్ అవసరాల, దర్శకుడు వంశీ కృష్ణ, దర్శకుడు అనుదీప్, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య తదితరులు మాట్లాడారు.

# సిద్ధార్థ్ రాయ్ రిలీజ్ డేట్

బాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు , యంగ్ హీరోర దీపక్ సరోజ్ సిద్ధార్థ్ రాయ్‌తో హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి దర్శకుల వద్ద పనిచేసిన వి.యశస్వి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ సిద్ధార్థ్‌రాయ్ రిలీజ్



డేట్‌ను ప్రకటించారు. ఫిబ్రవరి 22న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. యూనిక్ కాన్సెప్ట్ కంటెంట్‌తో రూపొందిన ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే వైరల్ అయ్యాయి.. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహాన్ స్టూడియోస్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# మ్యూజిక్ షాప్ మూర్తి ఫస్ట్‌లుక్

కొత్తకథలు, డిఫెరెంట్ మూవీస్ ఇపుడు ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటున్నాయి.. కంటెంట్ ఉన్న చిత్రాలు బాక్సాఫీసువద్ద విజయం సాదిస్తున్నాయి.. తాజాగా అలాంటిదే ఓ డిఫరెంట్ మూవీ రాబోతోంది.. ప్రముఖ నటుడు అజయ్ ఘోష్ విలన్‌గా అయినా , కమెడియన్‌గా అయినా ప్రేక్షకుల్ని ఇట్టే ఆకట్టుకుంటారు.. ప్రస్తుతం ఆయన ఓ డిఫరెంట్ కంటెంట్‌తో ఆడియెన్స్‌ను మెప్పించేలా రెడీ అయ్యారు. చాందినీ చౌదరి, అజయ్ ఘోష్ ప్రధాన పాత్రల్లో మ్యూజిక్ షాప్ మూర్తి ..అనే చిత్రం రాబోతోంది.. ఫ్లైహై సినిమాస్ బ్యానర్‌పై హర్ష గారపాటి ఈచిత్రాన్ని నిర్మించారు. శివ పాలడుగు ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్‌పనుల్లో ఉంది. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన టైటిల్,ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. అజయ్ ఘోష్ డిఫరెంట్ లుక్స్‌లో కన్పించారు. ఈ పోస్టర్‌ను గమనిస్తే ఆయన పాత్ర ఇందులో పూర్తి వినోదాత్మకంగా ఉంటుందనితెలుస్తోంది.

# చర్మం, జుట్టు మృదువుగా..



కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో.. కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్‌ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. కాఫీ పొడి/గింజల వల్లఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు.

**స్క్రబ్‌గా...** కాఫీపొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం స్నానం చేసే సమయంలో కాఫీఫొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రబింగ్ కోసంకాఫీ గింజలను సైతం వాడచ్చు.

**ముడతలు పడకుండా....**
చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఈక్రమంలో కాఫీ మంచి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగాకలిపి, బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.

**కళ్ల విషయంలో...** నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉంటాయి. వాటి కోసం సహజమైన ఉత్పత్తులతో పాటు మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం. ఈ క్రమంలో ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చంటున్నారు నిపుణులు. కాఫీలో ఉన్న ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితిని తీసుకొస్తాయి. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉపయోగించే క్రీంలో మెత్తగా ఉండే కాఫీపొడి కొద్ది మొత్తంలో కలిపి రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా...**
జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తుంటాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి



అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్‌గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. దీని కోసం కాఫీపొడిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత దీనిని ఒక గిన్నెలోకి వడపోయాలి. ఈ నీటిని జుట్టుకు అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. కాఫీపొడి జుట్టుకు కలరింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. ◻

# 'రికార్డు'ల మహిళా మంత్రి ..



ఆదాయ, వ్యయాల్ని లెక్కకడుతూ ఇంటికి ఒక ఆర్థిక ప్రణాళిక ఎలా రూపొందించుకుంటామో.. దేశ ఆర్థిక ప్రగతిలో బడ్జెట్ పాత్ర అంతే కీలకం! కోట్లాది మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశించే ఈ కేంద్ర పద్దును ఆరోసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనతను అందు కున్నారు. ఇదనే కాదు.. గత ఐదేళ్లగా బడ్జెట్ ప్రవేశపెడుతూ వస్తోన్న నిర్మలమ్మ.. పద్దు విషయంలో పలు కొత్త సంప్రదాయాలకు తెరతీశారు. మరికొన్ని రికార్డులూ తన పేరిట లిఖించుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. తాజాగా నిర్మలమ్మ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆమె సాధించిన పలు రికార్డుల్ని నెమరు వేసుకుందాం..

**డిజిటల్ బడ్జెట్,..** బ్రిటిష్ కాలం నుంచి ప్రవేశపెడుతూ వస్తోన్న కేంద్ర బడ్జెట్ ప్రతుల్ని.. 2018 దాకా లెదర్ సూట్‌కేస్‌లోనే పార్లమెంట్‌కు తీసుకొచ్చేవారు. కానీ 2019 నుంచి నిర్మలమ్మ ఈ సంప్రదాయానికి చెక్ పెట్టారు. ఆర్థిక మంత్రిగా ఆ ఏడాది తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె.. వాటి తాలూకు ప్రతుల్ని బాహీ ఖాతా'గా పిలిచే ఎరుపు రంగు క్లాత్ బ్యాగ్‌లో తీసుకొచ్చారు. దీనిపై జాతీయ చిహ్నం కూడా అమర్చారు. తద్వారా భారతీయ సంప్రదాయానికి తెరతీద్దాం. ఫైగా బాహీ ఖాతా ద్వారా బడ్జెట్ ప్రతుల్ని మోసుకురావడం కూడా చాలా సులువు.' అంటూ రెండేళ్ల పాటు ఇదే సంప్రదాయాన్ని కొనసాగించిన నిర్మలమ్మ.. 2021లో డిజిటల్ బడ్జెట్ అనే కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. అటు కరోనాను, ఇటు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఈ మార్పు చేశారామె. ఇందులో భాగంగానే ఓ యాప్‌ను కూడా లాంచ్ చేశారు. బడ్జెట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్నీ సరళంగా, అందరికీ అర్థమయ్యేలా దీన్ని రూపొందించారు. ఆ ఏడాది నిర్వహించిన 'హల్వా వేడిక' (ఏటా బడ్జెట్‌కు ముందు రోజు నిర్వహించే వేడుక ఇది. ఇందులో భాగంగా ఆర్థిక మంత్రి చేతుల మీదుగా బడ్జెట్. ఇందులో భాగంగా ఆర్థిక మంత్రి చేతుల మీదుగా బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న వారందరికీ హల్వాను పంచిపెడతారు)లో భాగంగా ఈ యాప్‌ను విడుదల చేశారు. ఇక ఈసారి 'దహీ-చీనీ (పెరుగు-చక్కెర) మిశ్రమంతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నిర్మలమ్మ నోరు తీపి చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**అరుదుగా ఆరోసారి ..** 2019లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిర్మలమ్మ.. పూర్తిస్థాయి ఆర్థిక మంత్రిగా పనిచేసిన తొలి మహిళలగా చరిత్రకెక్కారు. ఇక అదే ఏడాది కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె. ఈ ఘనత సాధించిన రెండో మహిళగా నిలిచారు. 1970-71లో ఇందిరాగాంధీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళగా కీర్తి గడించారు. అయితే ఆ సమయంలో ఆమె తాత్కాలిక ఆర్థిక, మంత్రిగా ఉన్నారు. కానీ పూర్తిస్థాయి ఆర్థిక మంత్రిగా పనిచేసి, బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మహిళగా ఘనత నిర్మలమ్మకే దక్కింది. ఇక ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ.. మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. దీంతో వరుసగా ఆరుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మహిళా ఆర్థిక మంత్రిగా అరుదైన కీర్తిని సొంతం చేసుకున్నారామె. గతంలో 1959-64 మధ్య కాలంలో ప్రధానిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ తర్వాత వరుసగా అత్యధిక బడ్జెట్లు ప్రవేశపెట్టిన మంత్రిగా రికార్డులకెక్కారు నిర్మలమ్మ.



**సుదీర్ఘ ప్రసంగం....** ఎక్కువసార్లు పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిడమే కాదు.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. ఈ క్రమంలోనే 2020-21లో 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. ఇక 2019-20 బడ్జెట్‌లో భాగంగా 137 నిమిషాల పాటు బడ్జెట్‌ను చదివి వినించారు. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జస్వంత్ సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. ఇలా ఎక్కువ సమయం బడ్జెట్ ప్రసంగం చేయడమే కాదు. ఈ సారి కనిష్టంగా 57 నిమిషాల్లోనే బడ్జెట్ ప్రసంగాన్ని ముగించారు నిర్మలమ్మ. ఈ ఆరేళ్లలో ఆమె చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో ఇదే చిన్నది. ఇక గతేడాది 86 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేశారామె.

**మినీ బడ్జెట్ ఘనతా ఆమెదే ...**
సాధారణంగా బడ్జెట్‌ను ఏడాదికి ఒకసారే ప్రవేశపెడతారు. అయితే కరోనా కారణంగా 2021లో ఒకేసారి పెద్ద బడ్జెట్ కాకుండా. నాలుగైదు చిన్న బడ్జెట్‌లను విడతల వారీగా ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. ఆ సమయంలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఆర్థిక ప్యాకేజీల రూపంలో మినీ బడ్జెట్‌లను రూపొందించారు. ఇలా మినీ బడ్జెట్‌లను తొలిసారి ప్రవేశపెట్టిన ఘనత కూడా నిర్మలమ్మ ఖాతాలోనే చేరడం విశేషం. ◻

# ఇవి తింటే ఆరోగ్యమే..



**ఇంటాబయటా ఎడతెగని పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు విశ్రాంతే కాదు, అవసరమైన పోషకాహారం కూడా కావాలి. ఐరన్, కాల్షియం, జింక్ మొదలైనవి శరీరానికి చాల అవసరం. మరి అవన్నీ లభించే ఆహారం ఏమిటో చూసేద్దామా?**

**అయోడిన్**: దానిమ్మ, పెరుగు, స్ట్రాబెర్రీ, బంగాళదుంప వంటి వాటిలో అధికంగా ఉంటుంది. మాంసాహారం ద్వారా కూడా అయోడిన్ పొందొచ్చు. అలానే నీళ్ల ఎక్కువగా తీసుకోవాలి.

**బి విటమిన్లు** : వయసు పైబడేకొద్దీ మనలో రోగనిరోధక శక్తి తగ్గుతూ ఉంటుంది. నీరసం, నిస్సత్తువకు లోనవుతాం. బి విటమిన్లు అధికంగా ఉండే ఆకుకూరలు, కూరగాయలు, పాలు, చేపలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

**కాల్షియం**: వృద్ధాప్యంలో ఎముకలు బలహీన పడడం సాధారణమే. ఆ ఇబ్బందుల నుంచి తప్పించుకోవాలంటే పాలు, గుడ్లు పుష్కలంగా తీసుకోవాలి. సీ ఫుడ్, పప్పులు, తృణధాన్యాలు, రాగులు, గోధుమ, జొన్నల్లో విటమిన్ డి ఉంటుంది. ఎముకలకు బలాన్నినిచ్చే వీటికీ ప్రాధాన్యమివ్వాలి.



**ఐరన్** : నెలసరి సమయంలో మనలో చాలామంది ఐరన్ లోపంతో బాధపడుతుంటారు. బలహీనంగానూ కనిపిస్తుంటారు. ఐరన్ పుష్కలంగా ఉండే బచ్చలికూర, గుమ్మడి గింజలు, దానిమ్మ, మాంసం తింటే ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ◻

**చెలి చిట్కా**
మిక్సీలో మినపప్పు గ్రైండ్ చేసేటప్పుడు ఫ్రిజ్‌లోని నీరు కొద్దిగా పోయండి పిండి బాగా పొంగుతుంది. ◻

# దారికి తెచ్చుకోవాలంటే..

ఇలా ఉండొద్దు.. ఫలానాది చేయొద్దు అని పిల్లలకి ఎన్ని చెబుతాం. వాళ్లేమో మనం చెప్పింది తప్ప అన్నీ చేస్తుంటారు. కొన్నిసార్లు వద్దన్నవి చేసి కోపం కూడా తెప్పిస్తుంటారు. ఇలాంటప్పుడు వారినెలా దారికి తెచ్చుకోవాలంటే...

రోజూ వాళ్లతో కనీసం అరగంటైనా ఆడండి. ఆ సమయంలో టివి, ఫోన్, పనులు అన్నీ పక్కన పెట్టేయాలి. ఎంత తెలివిగలవారైనా.. వయసు పెరగుతోన్నా మనతోడు, సమయమే పిల్లలు కోరుకునేది. ఆ అసంతృప్తిని మాటల్లోనే చెప్పలేక తెలియకుండానే ఒక్కోసారి పెంకి పనులు చేస్తుంటారు. ఈ అభద్రతను తగ్గించడానికి ఆటలెంతో మేలుచేస్తాయి.

చిన్న పొరపాటు చేసినా మనకేమో కోపం ముంచుకొచ్చేస్తుంది. ఒకటి చేయమంటే ఇంకోటి చేసినా విసుక్కుంటాం. మన అసంతృప్తిని బయట పెడుతున్నాం అనుకుంటాంకానీ..ఆ చిన్న మనసుల్ని గాయం చేస్తున్నామని మర్చిపోతాం. వీటన్నింటినీ అదుపు చేసుకుని ప్రవర్తించండి. స్వరం పెంచడం లాంటివీ చేయొద్దు




షర్ట్ వేసుకోమంటాం.. కాలర్ సరిచేసుకో.. గుండీలు సరిగా పెట్టు అని ఒకదాని తర్వాత ఒకటి చెబుతూనే ఉంటాం. వాళ్లేదైనా చెప్పినా మధ్యలో తుంచేసి మాట్లాడే సందర్భాలూ ఎక్కువ కదూ ! ఇది వద్దు.. అది వద్దూ అని పదే పదే చెబితే వాళ్లకీ విసుగే. మరీ అవసరమైతే తప్ప ఆ తీరును పక్కన పెట్టేయండి కొన్ని నిర్ణయాలను వాళ్లకే వదిలేయండి. ఏదైనా చెబుతున్నా పూర్తిగా వినడం అలవాటు చేసుకోండి.

**నీకేం రాదు..** ఏదీ సరిగా చేయవు.. వాళ్లని చూసినేర్చుకో.. అనే మాటలతో కోప్పడుతున్నాం అనుకుంటాం కానీ ఇవి వారిపై నెగెటివ్ ప్రభావం చూపుతాయి. వీలైనంత వరకూ వీటికి మీ సంభాషణల్లో చోటివ్వొద్దు. బదులుగా వాళ్లలోని సానుకూల అంశాలను నొక్కి చెప్పండి. పిల్లలండీ..మనం అరిచామనో, పదే పదే చెప్పామనో చేయరు. చూసి నేర్చుకుంటారు. ఈ నియమాలనుగుర్తుంచుకుని పాటించండి. మనలో మార్పు, వారిలోనూ సానుకూలత సాధ్యమవుతుంది. ◻

# సోషల్ మీడియాతో సంపాదన..

**సోషల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే కాదు.. సంపాదన మార్గం కూడా! అందుకే చాలామంది అమ్మాయిలు ఇన్‌ఫ్లుయెన్సర్లుగా మారుతున్నారు.**



వ్యాపకంగా ప్రయత్నిసేనపర్లేదు కానీ.. ఆరోగ్యాన్నే పణంగా పెట్టట్లేదు కదా?

**మెలకువ రావడం ఆలస్యం..** చేయి ఫోన్ వైపు వెళ్తోందా? సమయం చూడటానికో, అలారం ఆపేయడానికో అయితే పర్లేదు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుకు ఎన్ని లైకులొచ్చాయి. ఎంతమంది చూశారంటూ కంగారుగా వెతికేస్తున్నారా? స్నేహితులదో, బంధువులదో ఒక ఫొటో లేదా వీడియో కళ్ల ముందు ప్రత్యక్షమవుతుంది. వాళ్ల ఆనందం మరింత బాధ పెంచేస్తున్నా.. నాకన్నా వాళ్లకే ఎందుకు గుర్తింపు వస్తోందంటూ అసహనం పెరిగిపోతోన్నా.. ఫోన్, ఇంటర్‌నెట్‌లు మీపై పెత్తనం చెలాయిస్తున్నాయనే అర్థం.

**ఎంత సమయం ? ...** సోషల్ మీడియా ఒక తరహా వినోదమే. అది అంతవరకే పరిమితమవ్వాలి. ఇంతకీ రోజులో దానికి ఎంతసేపు కేటాయిస్తున్నారు? గంట, రెండు గంటలు? అంతకు మించుతున్నా.. దానిలో వచ్చే కామెంట్లూ, లైకులూ మీ భావోద్వేగాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నా.. మీరు సమస్యల్లో ఉన్నట్లే. ఎంటర్‌టైన్‌మెంట్ పరిధి దాటి జీవితంలో ఎక్కువ భాగం ఆక్రమిస్తోందంటే ఫోన్‌కి విరామం ప్రకటించాలనే అర్థం. ◻

# నెబ్యులైజర్ వాడడం ..

సాధారణంగా చిన్న వయసులో పిల్లలు ఆడుకోవడానికి వివిధ రకాల ఆట వస్తువులను తాకుతుంటారు. వీటి నుంచి సోకే క్రిముల కారణంగా జలుబు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే వాతావరణంలో వచ్చే మార్పులు, కొత్తగా ఏదైనా ఆహార పదార్థాన్ని అలవాటు చేసినప్పుడు కూడా జలుబు చేయడం సహజం. జలుబు ఉన్నా కానీ సాధారణంగా ఆడుకుంటారు. ఎదుగుదలలో ఎలాంటి సమస్యా లేదు అంటే అది అలర్జీ వల్ల వచ్చిన జలుబుగా భావించాలి. ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల జలుబు వచ్చినప్పుడు జ్వరం రావడం, సరిగా నిద్రపోకపోవడం.. వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. మొదటి రకం జలుబుకి అలర్జీకి సంబంధించిన మందులు వాడితే సరిపోతుంది. ఏదైనా ఇన్ఫెక్షన్ వల్ల జలుబు వచ్చినప్పుడు ఊపిరితిత్తుల్లో తెమడ చేరుతుంది. ఇలాంటప్పుడు శ్వాస తీసుకోవడానికి



పిల్లలు ఇబ్బంది పడుతుంటారు. దానివల్ల వాంతులు చేసుకోవడం, నిద్రపట్టకపోవడం, ఆయాసపడడం.. వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే ఎక్కువసేపు ఏడుస్తుంటారు కూడా .ఇలాంటప్పుడు ఈ రకం నెబ్యులైజర్ వాడాల్సి ఉంటుంది. కానీ కొంతమంది ముక్కు దిబ్బడ తగ్గుతుందని జలుబు నుంచి వేగంగా ఉపశమనం పొందచ్చని సొంతంగానే నెబ్యులైజర్ వాడుతుంటారు. కానీ అది సరికాదు. డాక్టర్ సలహా మేరకు మాత్రమే నెబ్యులైజర్‌ని ఉపయోగించాలి. ఒకవేళ బాబుకి తరచుగా అలర్జీ సమస్య ఉంటే అత్యవసర సమయంలో నెబ్యులైజర్ వాడచ్చు. అయితే ప్రతిసారీ జలుబుకి నెబ్యులైజర్ ప్రత్యామ్నాయ చికిత్స కాదన్న విషయం మాత్రం గుర్తుపెట్టుకోండి. ◻

# ఇష్టసిద్ధి కలగాలంటే..

ఆధ్యాత్మికం



ఇష్టసిద్ధి కలగాలంటే... భీష్మపితామహుడు అంపశయ్య మీద చివరి క్షణాల కోసం నిరీక్షిస్తున్నాడు. కృష్ణపరమాత్ముడు.. పాండు పుత్రులను పిలిచి సర్వమానవ శ్రేయస్సుకు మేలుచేసే స్తోత్రాన్ని భీష్ముడి నుంచి తెలుసుకోమన్నాడు. శ్రీకృష్ణుడు తన గురించి తాను చెప్పడం భావ్యంకాదని ఆయన ద్వారా ఉపదేశం పొందేలా చేశాడు. అలా ధర్మరాజు అడగ్గా.. భీష్ముడు సర్వజగానికీ మూలమైన శ్రీమన్నారాయణుడే కృష్ణపరమాత్మగా వెలిశాడు. ఆ పాద్మాలను సేవించడమే ముక్తిదాయకం. విష్ణుసహస్ర నామ స్తోత్రంలో విష్ణు వర్ణన, సహస్రనామాలు, ఫలశృతి-అంటూ మూడు భాగాలున్నాయి. దీన్ని భక్తితో, నమ్మకంతో పఠించినవారికి అభీష్టసిద్ధి కలుగుతుంది. భయం, రోగాలు, ఆపదల నుంచి బయటపడతారు' అంటూ వివరించాడు.

విశ్వాసో ఫలదాయకం-అంటే నమ్మివారికి నమ్మినంత ఫలితం. పార్వతీ పరమేశ్వర సంవాదంలో విష్ణుసహస్రనామస్తోత్ర లఘు పారాయణ గురించి పార్వతి అడగ్గా-సర్వజనులూ సులభంగా పలికే **'శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే. సహస్ర నామ తత్తుల్యం రామ నామ వరాననే'** శ్లోకం చదువుకోమన్నాడు పరమశివుడు. రామ నామాన్ని మూడుసార్లు పలికితే సహస్రనామాలకు సమానమైన ఫలితాన్ని పొందవచ్చునన్నాడు. విష్ణు సహస్రనామంలో 108 శ్లోకాలున్నాయి. 27 నక్షత్రాలతో 108 పాదాలు ఏర్పడతాయి. తమ నక్షత్రం, పాదాన్ని అనుసరించి ఆ శ్లోకాన్ని పఠిస్తే గ్రహపీడలు తొలగి సర్వ శుభాలూ కలుగుతాయి. ఇది శాంతి సౌఖ్యాలను ఇస్తుందనడానికి ఎన్నో నిదర్శనాలున్నాయి. కంచి పరమాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ తన వద్దకు ఆర్తితో వచ్చిన భక్తులకు శ్రీ విష్ణుసహస్రనామం పారాయణ చేయమనేవారు. గేయం గీతా నామ సహస్రం అన్నది భజగోవిందంలో ఆదిశంకరుల ఉపదేశం. అంటే నిత్య భగవద్గీత, విష్ణుసహస్రనామ పారాయణ చేయమని హితోపదేశం. ◻

# ఆ రోజుల్లో ఏకాగ్రత కుదరదు..

**కొందరిలో నెలసరి రోజులు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా హాయిగా గడిచిపోతాయి!**



మరికొందరిలో ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటాయి. రోజంతా దిగులుగా అనిపిస్తుంది. ఏదో కోల్పోయినట్టుంటారు. ఏ పనిచేద్దామన్నా ఏకాగ్రత కుదరదు. కళ్లు తిరుగుతాయి. వికారంగా అనిపిస్తుంది. సరిగా ఊపిరి అందని భావన నీరసం.. నిస్సత్తువ.. ఇలాంటి వాళ్ల జాబితాలో ఉన్నారా? అయితే.. మీరు రెండు విషయాలు గమనించుకోవాలి. ఒకటి నెలసరి సమయంలో రక్తస్రావం అధికంగా అవుతుందా? రెండు.. మీ ఆహారంలో మామూలుగా కంటే ఎక్కువ రక్తస్రావం అవుతుంది. అది గమనించుకోకపోతే అనీమియాకి దారి తీయొచ్చు. ఫలితంగా పైన చెప్పిన సమస్యలన్నీ దాడిచేస్తాయి. ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే.. పీచు, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఎంత మంచి ఆహారం చికిత్స తీసుకుంటున్నా కొందరు నెలసరి సమయంలో తీవ్రమైన భావోద్వేగానికి గురవుతుంటారు. ఇందుక్కారణం.. వాతావరణ పరిస్థితులు కూడా అంటూన్నాయి. యూసిఎల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లినికల్ ట్రయల్స్ అండ్ మెథడాలజీ ఆధ్వర్యంలో జరిగిన అధ్యయనాలు, ముఖ్యంగా చలికాలంలో ఈ సమస్యలు తీవ్రంగా ఉంటాయట. అందుకే ఈ సమస్యని 'వింటర్ పీరియడ్ ఫటీగ్ సింద్రోమ్' అనీ అంటారు. అయితే ఏ కాలంలోనైనా మంచినిద్ర. సరైన పోషకాహారంతో ఈ సమస్యల్ని అధిగమించొచ్చు అంటున్నారు నిపుణులు. ◻

ఆట



# రెండోటెస్టులో టీమిండియా విక్టరీ

## 106 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**విశాఖపట్టణం:** తొలిటెస్టులో ఆతిథ్య భారత్‌ను 28 పరుగుల తేడాతో ఓడించిన ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌లోభారత్‌ముందు తలొగ్గింది. 399 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగి 292 పరుగులకే ఆలౌట్ అయింది దీనితో భారత్ 106 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫలితంగాసిరీస్‌లో తొలివిజయం నమోదుచేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు ముగిసేసరికి 1-1తో సమంగా నిలిచింది. ఈమ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియాను 255 పరుగులకే ఆలౌట్‌చేసిన ఇంగ్లండ్ 400 లోపు లక్ష్యం ఛేదించాల్సి వచినచంది. మూడో రోజు ఆటముగిసే సమయానికి 67/1తో నిలిచింది. చివరి రెండురోజుల్లో ఇంగ్లండ్ విజయానికి 332 పరుగులు అవసరం అవుతాయి. ఇప్పటి వరకూ భారత గడ్డపై ఏజట్టుకూడా టెస్టుల్లో 387 పరుగులకు మించి లక్ష్యం ఛేదించలేదు. అయితే బజ్‌బాల్ టీమ్‌గా ఉన్న ఇంగ్లీష్‌జట్టు తనదైన రోజున అనూహ్య ఫలితాన్ని రాబట్టారు. దీనితో 399 రుగుల లక్ష్యం నిలతిపినా భారత్ కచ్చితంగా గెలుస్తుందని చెప్పలేనిపరిస్థితి. ఇంగ్లండ్ కాకుండా వేరేజట్టు ఏదైనా మనదే విజయమని ధీమాగా చెప్పేవాళ్లు కానీ అక్కడ ఇంగ్లండ్ కావడంతో చెప్పలేనిపరిస్థితి ఉంది. ఇంగ్లండ్ కూడా పెద్దగా పోరాడకుండానే మ్యాచ్‌ను వదిలేసింది. కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయి విజయానికి దూరమయింది. నైట్ వాచ్‌మెన్ రెహాన్ అహ్మద్ 23 ఔట్ కావడంతో నాలుగోరోజు భారత్‌కు తొలి వికెట్ దకినకంది. ఆ తర్వాత ఓలీపోప్ 23, జోరూట్ 16లు సైతం త్వరగానే ఔట్ అయానయరు. జానీ బెయిర్‌స్టో 26 కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. కానీ బెన్‌స్టోక్స్ ఉండటంతో ఆజట్టువిజయంపైఆశలు పెంచుకుంది. శ్రేయస్ అయ్యర్ విసిరిన అద్భుతమైన త్రోకుబెన్‌స్టోక్స్ రనౌట్ అయ్యాడు. దీనితో భారత విజయం ఖాయమైంది. చివరిలో బెన్‌ఫోక్స్ 36, టామ్ హర్ట్లీ36 నిలబడి టీమిండియా విజయం కొంతమేర జాప్యంచేసారు. చివరకు ఇంగ్లండ్ 292 పరుగులకు ఆలౌట్ అయింది. 106 పరుగుల తేడాతో గెలిచిన భారత్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్‌బుమ్రా మూడు,రవిచంద్రన్ అశ్విన్ మూడు వికెట్లు తీస్తే ముకేష్‌కుమార్ కుల్దీప్‌యాదవ్,అక్షర్‌పటేల్‌లు తలా ఒక వికెట్ తీసారు.జట్లుస్కోర్లపరంగాచూస్తే టీమిండియా తొలి ఇన్నింగ్స్ 396 ఆలౌట్, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 253 ఆలౌట్ కాగా టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 255 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 292 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో టెస్టు ఈనెల 15నుంచి రాజ్‌కోట్ వేదికగా జరుగుతుంది. 3,4,5 టెస్టులకోసం టీమిండియా తన జట్టునుప్రకటించాల్సి ఉంది.

## బుమ్రా మాకు ఛాంపియన్ ప్లేయర్: రోహిత్‌శర్మ

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ విజయం సాధించిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ బుమ్రా మంచి ప్రదర్శన చేసాడని, ఆతడు మాకు ఛాంపియన్ ప్లేయర్ అని అన్నాడు. ఇలాంటి



మ్యాచ్‌ల్లో గెలిచినపుడు జట్టుమొత్తం ప్రదర్శననూ చూడాలి. మేంబ్యాటింగ్‌లో రాణించామని, మ్యాచ్‌గెలవడం అంత సులువేమీ కాదని, మా బౌలర్లు మెరుగుపడాలని కోరుకున్నట్లు తెలిపారు. వారు ఉత్తమంగా రాణించారని, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని, చాలామందికి మంచి స్టార్ట్ లభించినా పెద్దస్కోర్లుగా మలచలేకపోయారు. వారంతా కుర్రాళ్లు నేర్చుకుంటారని భావిస్తున్నట్లు తెలిపాడు. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ముఖ్యమన్నాడు. ఇలాంటి యువ ఆటగాళ్లతోకూడిన జట్టునుచూస్తే గర్వంగా ఉందని, వారుస్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడిలేకుండా ఆడాలని అన్నాడు. రెండేళ్లుగా ఇంగ్లండ్ మంచి క్రికెట్‌తో ఉందని, సులువైన సిరీస్‌కాదనికూడా తనకు తెలుసునని,మరో మూడు టెస్టులున్నందున వాటిపై ఫోకస్‌పెట్టామని రోహిత్ చెప్పాడు. ఈ మొత్తం మ్యాచ్‌లో మా జట్టులో ఆండర్సన్, భారత్‌జట్టులో బుమ్రాలు అద్భుతమైన బౌలర్లు అని ఇంగ్లండ్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ అన్నాడు. కాగా భారత్‌కు విశాఖ మైదానం అచ్చొచ్చింది. ఇప్పటివరకూ మూడు టెస్టులు జరిగితే అన్నింటా విజయాలునమోదుచేసింది. 2019లో దక్షిణాఫ్రికాపై 203 పరుగులతోను, 2016లో ఇదే ఇంగ్లండ్‌పై 246 పరుగులతేడాతో విజయాలు సాధించింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభ మైన సూచీలు, చివరికి అమ్మ కాల ఒత్తిడితో ఆరంభ లాభాల ను కోల్పోయాయి. రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను వెనక్కి లాగాయి. సెన్సెక్స్ 350కిపైగా పాయింట్లు కోల్పోగా, నిఫ్టీ 21,800 పాయింట్ల స్థాయిని



కోల్పో యింది. ఉదయం 72, 269.12 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సె క్స్, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 71,602. 14-72, 385.93 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 354.21 పాయింట్ల నష్టంతో 71,731. 42 వద్ద ముగిసింది. నిఫ్టీ 82.10 పాయింట్లు పెరిగి 21,771.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.06గా ఉంది. సెన్సెక్స్ బజాజ్ ఫైనాన్స్, భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లోముగిసాయి. ఆసియా మార్కెట్లు చాలా వరకు నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడా యిల్ బ్యారెల్ ధర 77.09డాలర్ల వద్ద ట్రేడవుతుం డగా, ఔన్సు బంగారం ధర 2039 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి కొత్త మైలురాయికి చేరింది. పబ్లిక్ ఇష్యూ తర్వాత కంపెనీ షేర్లు తొలిసారి రూ.1000 మార్క్‌కు చేరింది. ఓ దశలో 8.8 శాతం లాభంతో రూ.1028 కొత్త గరిష్టానికి చేరింది. చివరికి ఎన్ఎస్ఇ లో 5.32శాతం లాభంతో రూ.995.75 వద్ద ముగిసింది.లిస్టింగ్‌కు వచ్చిన తర్వాత తొలిసారి ఎల్ఐసి, జనవరి 23న ఐపిఓ ధరనుదాటింది. మరోవైపు పేటిఎంషేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది.

## 'జీ' విలీనంపై అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు సోనీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** తమతో విలీన ఒప్పందం రద్దు విషయంలో ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించకుండా జీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను నిలువరించేందుకు సింగపూర్ మధ్యవర్తిత్వ కేంద్రం నిరాకరించడం తమను నిరాశ పరిచిందని సోనీ గ్రూప్ తెలిపింది. దీన్ని అంత ర్జాతీయ ట్రిబ్యునల్‌లో సవాల్ చేస్తామని పేర్కొంది. ఈ విషయంలో తామే గెలుస్తా మని విశ్వా సం వ్యక్తం చేసింది. ఒప్పం దాన్ని రద్దుచేసుకునే హక్కు తమకు ఉందని, జీ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి కూడా పరిహారం కోరతామని సోనీ చెప్పింది. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ తో తమ భారత అనుబంధ సంస్థ కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ కుదుర్చుకున్న 10 బిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.83వేల కోట్ల విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు జపాన్‌కు చెందిన సోనీ గ్రూప్ ప్రకటించిన విషయం విదితమే. ఈ ఒప్పందం రద్దుపై జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది. సోనీతో కుదిరిన ఒప్పందాన్ని పునరుద్ధరించేలా ఆదేశిం చాలని కోరింది. మరోవైపు విలీన ఒప్పందాన్ని సకాలంలో అమలు చేయడంలో జీగ్రూప్ విఫల మైందని సోనీ ఆరోపించింది. ఈ విషయంలో నిబంధ నల ప్రకారం, పరిహారం కింద దాదాపు రూ.748.5 కోట్లు ఇప్పించాలని సింగపూర్ మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఆశ్రయించింది. ఎన్‌సిఎల్‌టికి వెళ్లకుండా జీ గ్రూప్‌ను నిలువరించాలని కోరింది. దీనిపై తీర్పు వెలువరించి న ఎస్ఐఎసి, ఈ అంశం తమ పరిధిలోకి రాదని తెలిపింది. ఆ సమయంలో ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయిం చిన జీ ఒప్పందాన్ని అమలుచేయడంతోపాటు సోనీ కోరిన పరిహారాన్ని సవాల్ చేసింది. 'జీ'పిటిషన్‌ను స్వీకరించిన ఎన్‌సిఎల్‌టి సోనీకి నోటీసులు జారీ చేసింది. తిరిగిమార్చిలో దీనిపై విచారణ జరుపుతామని తెలిపింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.